ప్రజాశక్తి

Vol. 1, no. 259

(Aug. 25, 1946)

బెజవాడ, 1946

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 259

(Aug. 25, 1946)

Bejavāḍa, 1946

Record no. 683

Regd. No 4486

16 పేజీలు 3 అణాలు

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 1] బెజవాడ 25—8—46 ఆదివారం [సంచిక 259

కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది

పదవీస్వీకరణ సెప్టెంబరు 2

న్యూఢిల్లీ, ఆగస్టు 24

ఈరోజు కాంగ్రెస్ తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణం జరిగింది. ప్రభుత్వసభ్యుల జాబితాను అధికారయుతంగా ప్రకటించారు.

ప్రభుత్వ సభ్యులు

1. పండిత జవహర్లాల్ నెహ్రూ 2. సర్దార్ వల్లభభాయిపటేల్ 3. డాక్టర్. రాజేంద్రప్రసాద్ 4. అసఫాలీ 5. సి. రాజగోపాలాచారి 6. శరత్‌చంద్రబోసు 7. డాక్టర్ జాన్‌మత్తై (క్రైస్తవ) 8. సర్దార్ బలదేవసింగ్ (సిక్కు) 9. సర్ షాఫత్ అహ్మద్‌ఖాన్ 10. సయ్యద్ ఆలీ జహీర్ 11. జగజీవన్‌రామ్ (హరిజన్) 12. సి. హెచ్. భాభా (పార్సీ)

మరి యిద్దరు ముస్లిం సభ్యులను తరువాత నియమిస్తారు.

ఈ తాత్కాలిక ప్రభుత్వం సెప్టెంబర్ 2 తేదీ పదవీస్వీకారం చేస్తుంది.

తొలివార్తలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2[illegible]

[illegible] మధ్యాహ్నం తాత్కాలిక ప్రభుత్వ [illegible] ప్రకటించడతారు. రేపురాత్రి [illegible] కు వైస్రాయి. రేడియోలో [illegible] ప్రభుత్వంపై ఒక ప్ర[illegible]

[illegible] సాయంత్రం [illegible] [illegible] అనుకూలం [illegible] నిర్ణయించుకున్నా [illegible] నెహ్రూ చేస్తున్నట్లు [illegible] కాంగ్రెస్ [illegible] [illegible] చెయవస్తారు.

వర్కింగుకమిటీ సమావేశం తర్వాతనే తాత్కాలిక ప్రభుత్వసభ్యులు పదవీస్వీకారం చేస్తారు. వర్కింగ్ కమిటీలో కాంగ్రెస్ [illegible] సంబంధించిన విషయాలన్నీ చర్చి[illegible]. నెహ్రూస్థానంలో, కొత్త కాంగ్రెస్ [illegible] విషయంగూడ ఆలో[illegible]

ప్రస్తుతం సింధులో వున్న పరిస్థితులవల్ల తాను తాత్కాలిక ప్రభుత్వంలో చేరలేక పోయానని మౌలానా బక్షి తెలియ జేశారు.

సిక్కులతో సంప్రతింపులకు

సిద్ధంగా ఉన్నామని [illegible] ప్రకటన

[illegible], ఆగస్టు 23

[illegible] ఇలా ఒక ప్రకటనచేశారు.

"తారాసింగు ప్రకటన చదివాను. సహేతుకంగా న్యాయంగా సిక్కుల కోర్కెలను అంగీకరించేందుకు నేనూ ముస్లింలీగూ సిద్ధంగా ఉన్నాను. నిష్కపటంగా సంప్రదించుకొందాం రమ్మని వారిని నేను ఆహ్వానిస్తున్నాను. వ్యక్తిగతంగా తారాసింగుపై నాకు గౌరవమున్నది.

లీగు మారలేదు

"మేము మారలేదు, బ్రిటిష్ ప్రణాళికను, [illegible] ప్రభుత్వ [illegible] కాంగ్రెసు [illegible] చేసింది. కాంగ్రెసు, బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించిందనడం పట్టిబూటకం. ఇట్టి పరిస్థితుల్లో లీగు బ్రిటిష్ ప్రణాళికను అంగీకరించి మొదటి తీర్మానాన్ని లాంఛన ప్రాయంగా ఉపసంహరించుకోవలసి వచ్చింది. దీనిని మార్పుఅనడం న్యాయంకాదు.

[illegible] ప్రతింపులకు ఇంకా అవకాశం

[illegible], ఆగస్టు 23

మౌలానా ఆజాదుతో సంప్రతించి వచ్చిన [illegible] మౌలానా బక్షిగారిలా అన్నారు. "[illegible] సంప్రతింపులకు కాంగ్రెస్ అవకాశం [illegible] ఇంచేతున్నది. ముస్లింలీగు నాయకులు ప్రస్తుత దృక్పథాన్ని మార్చుకొని [illegible] గ్రెస్‌తో రాజీపడాలి.

ముస్లిం రాష్ట్రాలు కేంద్రాన్ని ధిక్కరిస్తాయి?

యూసఫ్ హరూన్ ప్రకటన

కరాచీ, ఆగస్టు 23

యూసఫ్ హరూన్ యిలా అన్నాడు:

"ముస్లింలందరూ లీగును బలపరిస్తే మనం కేంద్ర ప్రభుత్వాన్ని ధిక్కరించి ముస్లిం రాష్ట్రాలను స్వతంత్రంగా చేసుకోవచ్చును. జాతీయ ముస్లిములు మొదలైన అన్ని వర్గాల ముస్లిములూ ఈ సమయంలో శత్రువుల చేతిలో పడకుండని విజ్ఞప్తి చేస్తున్నాను. మనమీనాడు కాంగ్రెస్, బ్రిటిష్ సంఘటనను ఎదుర్కోవలసి ఉన్నది.

లీగు మంత్రివర్గాలు అసమర్థమైనవని నెహ్రూ అనడాన్ని హరూన్ ఖండించాడు.

ఎస్.ఐ. రైల్వే సమ్మె

శనివారం అర్ధరాత్రికి ప్రారంభం

మదరాసు, ఆగస్టు 24

నేటిరాత్రి 12 గంటలకు సౌత్ఇండియన్ రైల్వేసమ్మె ప్రారంభమవుతుంది. రైళ్ళన్నీ ఆగిపోతాయి.

20,000 సభ్యత్వంగల యస్. ఐ. రైల్వే యూనియన్. 1500 సభ్యత్వంగల స్టేషన్‌మాస్టర్లయూనియన్ సమ్మెలో పాల్గొంటున్నాయి.

అలహాబాదు మతకలహాలు

4 మరణాలు, 43 గ్గురికి గాయాలు

అలహాబాదు, ఆగస్టు 23

అలహాబాదులో నేడు మతకలహాలు బయలుదేరాయి. నేటిరాత్రి 10 గం॥ లకు వచ్చినవార్తలనుబట్టి నలుగురు చనిపోయారు. 43 గ్గురికి గాయాలు తగిలాయి. గాయపడిన వారిలో 18 మందికి కత్తిపోట్లు, 13 మందికి రాళ్ళదెబ్బలు. 6 గురికి [illegible] దెబ్బలు, 6 గురికి [illegible] పోట్లు తగిలాయి.

ఎప్పుడూ ఎవరూ బయట [illegible] 24 గంటల కర్ఫ్యూ ఉత్తర్వును జిల్లా మాజిస్ట్రేటు అమలుపరిచాడు. లూటీలుగాని ఇళ్ళకు నిప్పంటించడంగాని చేస్తున్నవారు కనబడితే కాల్చివేస్తామని మిలిటరీ ప్రకటనచేశారు.

కలహకారణం

జుమ్మా మసీదులో శుక్రవారం ప్రార్థనలు ముగించుకొని, ముస్లిములు బయటకు వస్తుండగా, ఎవరో రాయివేశారని, అందుపై అల్లరి ప్రారంభమైందని తెలుస్తున్నది. పోలీసులు లాఠీఛార్జి చేశారు.

పరిస్థితి విషమించింది

కొన్ని గంటలలో పరిస్థితి విషమించింది. పట్టణంలోని వివిధ భాగాలలో లూటీలు [illegible] యిళ్ళు తగులబెట్టడం ప్రారంభమయ్యాయి.

పోలీసులు నాలుగుతూర్లు కాల్చారు. రాత్రి మిలటరీ గస్తీ తిరుగుతున్నది.

పట్టణంలో నిన్నటినుండే ఎన్నో వదంతులు బయలుదేరాయి. అవి కాక [illegible] ప్రార్థనలకు, జాతీయ ముస్లిమైన [illegible] మహ్మద్ మియా నాయకత్వం వహించ[illegible] కొందరు ముస్లిములు ఆక్షేపించ[illegible]. ఇందుపై వాదోపవాదాలు [illegible] తరం చేశాయి.

చాలమందిని పోలీసులు అరెస్టుచేశా[illegible]. 12 చోట్ల లూటీలు జరిగాయి. [illegible] లో పోలీసులపై ఒకరను కాల్చా[illegible]. దానిపై పోలీసులు కాల్చారు. చాలమందికి గాయాలు తగిలాయి. [illegible] లో [illegible] చోట్ల ఇళ్ళకు నిప్పంటించారు. [illegible] దోచారు.

పోలీసు కాల్పులలో ముగ్గురు చనిపోయారని తెలుస్తున్నది. ప్రఫుల్ల చంద్రఘోష్ ([illegible] చెందిన) ను ఎవరో పొడి[illegible]. ఆయన ఇంటిలోని [illegible] ఇల్లంతా దోచుకున్నారు.

రాణీగంజ్‌లో

అసన్సోల్, ఆగస్టు 22

రాణీగంజ్‌లో మతకలహాలు జరుగుతున్నాయి. ఈదినం తిరిగి, అయిదుమందిని పొడిచారు.

మద్రాసులో 50 వేలమంది కార్మికులసమ్మె

పోలీసుల అంతులేని రాక్షస చర్యలు

మంత్రుల కళ్లయెదుట పోలీసు పశుత్వం

మద్రాసు ఆగష్టు 21

రాష్ట్ర ట్రేడుయూనియన్ కౌన్సిల్ ఆదేశం ప్రకారం, కార్పొరేషన్ కార్మికుల సమ్మెకు సానుభూతిగా మద్రాసులో 22 వ తేదీన 50 వేల మంది కార్మికులు సమ్మెచేశారు. పోలీసులు చేసిన ఘాతుక చర్యలకు నిరసనగా, పట్టణజీవితమంతా స్తంభించిపోయింది. ట్రాంవే, లోకో షెడ్, ఆటోమొబైల్, ఇంజనీరింగు, ఫ్యాక్టరీ, బిన్నీ కంపెనీ, ..., టానరీ, ప్రెస్, బస్ కార్మికులందరూ పనులు మానారు.

పౌరసత్వహక్కులపై నిర్బంధం

సమ్మె ప్రకటించ బడగానే, ఊరేగింపులనూ సభలనూ పోలీస్ కమీషనర్ నిషేధించాడు. ... ఎక్కువమంది సమావేశం కాకూడదన్నాడు. రాత్రి పట్టణమంతటా — ముఖ్యంగా కార్మిక పేటలలో— పోలీసు గస్తీలు నియమింపబడ్డాయి.

తెల్లవారంగానే రాష్ట్ర ట్రేడుయూనియన్ కౌన్సిలు కార్యదర్శి పి. బాల...న్, యితర కార్మిక నాయకులు ..., కుప్పుస్వామి గార్లకు సభలలోనూ ఊరేగింపులలోనూ పాల్గొనకూడదని నిషేధాజ్ఞలు జారీచేయబడ్డాయి. పోలీసు రాక్షసత్వానికి బలియైన 70 ఏళ్ళ కార్మిక స్త్రీ. శవాన్ని యివ్వవలసిందని కోరడానికివెళ్ళిన ఏ.వి.ఐ.రావు (ప్రముఖ బారిస్టరు) కృష్ణమూర్తి (కాంగ్రెసువాది) చంద్రశేఖరన్ (విద్యార్థి) గార్లపై కూడా యీనిషేధాజ్ఞలు వుపయోగింపబడ్డాయి.

ఈకార్మిక స్త్రీశవాన్ని పోలీసులు కార్మికులనుండి బలవంతంగా లాక్కున్నారు. శవపరీక్ష అని తతంగంచేసి, సహజకారణాలవల్లచనిపోయిందనితీర్పు చెప్పించారు

బహిరంగసభ జరుగుతుందని ప్రకటింపబడ్డ పీపుల్స్ పార్కు వేపు వెళ్ళే కార్మికులను, సాయుధ మలబారు పోలీసులు రోజంతా తరిమితరిమి కొట్టారు.

మంత్రిగారి బెదిరింపు

సమ్మెనాయకులను పిలిచి స్థానిక పరిపాలనా శాఖమంత్రి డేనియల్ థామస్ గారు. ఏ షరతులు లేకుండాసమ్మెను అపివెయ్యవలసిందని. లేకపోతే తీవ్రంగా చర్య తీసుకుంటామనీ బెదరించారు.

నిషేధాజ్ఞ ఉల్లంఘింపబడింది

కొంచమైనా వ్యవధి లేకుండా నిషేధాజ్ఞ పెట్టడంవల్ల కార్మికులకు తెలియలేదు. పుదుపేటనుండీ ఎగ్మోరునుండీ కార్మికులు ఊరేగింపుతో వస్తుంటే, పోలీసులు వారిపైపడి క్రూరంగా లాఠీ చార్జిచేశారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు నిషేధాజ్ఞను ఉల్లంఘించడానికి నిశ్చయించుకున్నారు.

కమ్యూనిస్టు నాయకుని స్పృహతప్పేటట్టు కొట్టారు

జిల్లాకమ్యూనిస్టు కమిటీ సభ్యుడు కామ్రేడ్ ... కార్మికులను సమావేశపర్చి, ప్రధానివద్దకు వెళ్ళి పోలీసుల రాక్షసకృత్యాలను తెలియజెయ్యమనీ, నిషేధాజ్ఞ ఉపసంహరించవలసిందనీ, కార్మికులను కోరుతున్నారు. తరవాత ఊరేగింపులో వెళ్తున్న కార్మికులపై పోలీసులు అమానుషంగా లాఠీచార్జీ చేశారు. ఊరేగింపు నాయకత్వం వహించి నడుపుతున్న కామ్రేడ్ ... పైని లాఠీలతో తలంటూ తీవ్రంగా కొట్టారు. ఆయన స్పృహతప్పిపడిపోయాడు. ఇదే విధంగా చాలమంది కార్మికులను ఘోరంగా కొట్టారు.

మంత్రుల కళ్ళెదుటే లాఠీ చార్జి

తరవాత కార్మికులు విద్యార్థులు మళ్ళీ సమావేశమై ప్రధానిని కలుసుకోవడానికి ప్రధానివద్దకు వెళ్ళారు. ప్రకాశంగారు వారిని కలుసుకోలేదు. ... వారందర్నీ బలవంతంగాగెంటి వెయ్యవలసిందని పోలీసులకు ఆజ్ఞయిచ్చారు. అసెంబ్లీ భవనం ముందు కార్మికులపైనీ విద్యార్థులపైనీ అమానుషమైన లాఠీచార్జిజరిగింది. ప్రెసిడెన్సీ కాలేజీ విద్యార్థి సుబ్రహ్మణ్యం అనే ... తీవ్రమైన గాయాలతో స్పృహతప్పి పడిపోయాడు. తమ జీవనహక్కుకోసం పోరాటం సాగిస్తున్న ... నాన్‌గెజిటెడ్ ఆఫీసర్లు, ... యీ భయంకర దృశ్యాన్ని కళ్ళారా చూశారు. ప్రధాని, మంత్రులూ, శాసన సభ్యులూ చూశారు.

పోలీసుల పశుత్వానికి ప్రజల ప్రతిఘటన

సాయంత్రం 5 వేలమంది కార్మికులూ విద్యార్థులూ బ్రహ్మాండమైన ఊరేగింపుతో తిలక్‌ఘాట్‌వేపు ... వైర్లెస్ సెట్లతోబాటు సాయుధపోలీసులు ఊరేగింపుతో వచ్చారు.

తిలక్ ఘాటులో 8 వేలమంది ...కులు. వెయ్యమంది ... మయ్యారు. కార్మిక నేత ... చంద్రమీనన్, ఎ. ... ప్రజానీకంలో ... సంయుక్త పోరాటానికి దారితీయ...దు. తద్వారా కాంగ్రెసు-లీగు ఐక్య... ఆవరింపజేస్తున్న ఏదానాల్ని ... ఉపన్యసించారు

టియర్‌గ్యాస్ వుపయోగం

సభకువెలుపల వేచియున్న ... లారీలనుండి సాయుధ ... పోలీసులు దిగి, ప్రేక్షకులను చుట్టుముట్టారు. పిల్లలూ స్త్రీలూ ... లపై టియర్ గ్యాసువదిలిపెట్టారు. అరగంటసేపు విచ్చలవిడిగా లాఠీ చేశారు. ఆత్మరక్షణకోసం సభలోని కొందరు ఎదురుకొట్టక తప్పిందికాదు.

హాస్టల్లోదూరివిద్యార్థుల్నికొట్టారు

పోలీసులు అమానుషంగా పయక్రాఫ్ట్సు రోడ్డు వేపు ... తరువాత విక్టోరియా స్టూడెంట్సు హాస్టలు ... దూరారు. అక్కడి ... విద్యార్థుల్ని దారుణంగా కొట్టారు.

పోలీసుల పలాయనం

బస్ హౌస్ కొద్దుపైనుండి పో... ప్రజలను ఇంకాకొందరు పోలీసులు కొట్టారు. దీనిని సహించలేక పోలీసులకు బుద్ధి చెప్పడానికి ...తున్నారు. పోలీసులు కాళ్ళకు బుద్ధి ... పోలీసుస్టేషన్‌లో తలదాచుకున్నారు.

మంత్రివర్గంపై ప్ర...భావ

ఈలయుంకర

మద్రాసు ప్రజలు కిళ్లా... మాడిందికోసరం సమ్మె... వేలమంది కార్పొరేషన్ కార్మి... వారికి సానుభూతిచూపిన ... దికార్మికులను విద్యార్థులను, యిత... పీకాన్ని పశువులవలె పైబడిన పో... చర్యలను అసహ్యించు... అమానుష రాక్షసకృత్యాల ... పోలీసులను ఉపయోగించుకొని...

(మిగతా 16 వ పేజీలో)

ఆహారశాఖ ఖర్చుతగ్గించాలి

పత్రికలకు పేపరుకోటా హెచ్చించాలి

అసెంబ్లీలో కామ్రేడ్ పిల్లలమర్రి

మదరాసు, ఆగస్టు 22

మదరాసు శాసనసభలో, కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఇలా ఉపన్యసించారు:

"రాష్ట్రంలో నేడు ఆహార పరిస్థితి దుర్భరంగా పరిణమిస్తున్నది. ఈస్థితిని బాగుపరచాలంటే, ప్రభుత్వం దొంగ మార్కెటువారిపై తీవ్రచర్యలకుపూనుకోవాలి. ఆహారశాఖలో ఆఫీసర్ల జీతాలు విపరీతంగా పెంచుతున్నారు. రు 2500 జీతాలు తీసుకొనే ఆఫీసర్లు మొదట 250-0 జీతం తీసుకునేవారి వరకు శాఖలో ఉన్నారు. 16 గురు ఆఫీసర్లకు దాదాపు రు 318000 ఖర్చు పెడుతున్నారు. ఈ శాఖకు మొత్తం మీద 1 కోటి 14 లక్షలు ఖర్చుపెడుతున్నారు. ఇప్పుడు ఆహారమంత్రి ప్రత్యేకంగా ఉన్నారు గనుక కొందరు ఆఫీసర్లను తొలగించవచ్చును. ఆహార కమిటీలు సరిగా పనిచేస్తే, ఆహారశాఖలోని క్రింది ఉద్యోగులను కూడ చాలమందిని తగ్గించవచ్చును.

కాని ఆహారకమిటీలు సరిగాలేవు. వీని ఎన్నికలలో కేవలం పార్టీ పక్షపాతాలు ఎక్కువగా పనిచేశాయి. కమ్యూనిస్టులను ఈ కమిటీలలో ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోలేదు. తీసుకున్నచోట చాలతక్కువ ప్రాతినిధ్యమిచ్చారు. కార్మికులకు ప్రాతినిధ్యమివ్వలేదు. ప్రధానమంత్రి అన్నిపార్టీలకు కమిటీలలో ప్రాతినిధ్యముంటుందన్న వాగ్దానం చేశాడు. కాని అది నెరవేరలేదు. ఈ ఆహారకమిటీలను పునర్నిర్మించమని సూచిస్తున్నాను.

ప్రజాశక్తి పేపర్ కోటా పెంచాలి

పరిశ్రమశాఖనుగురించివెంకటేశ్వర్లు గారిలా అన్నారు. "దేశభాషలలో నడుస్తున్న పత్రికలకు ఎక్కువ పేపరు కోటా యిచ్చేటట్టు చూడాలి. ఈ విషయములో 'ప్రజాశక్తి' పత్రికకు కోటా మరీ తక్కువ యిచ్చారు. ఎన్నిసార్లు కోరినా ప్రయోజనం కనిపించడం లేదు.

"ప్రభుత్వ వ్యాపారశాఖగ్రామ, జిల్లా కమిటీల పర్యవేక్షణక్రింద పనిచెయ్యాలి. పరిశ్రమలు విపరీతంగా పెరిగిపోతున్న ఈ రోజుల్లో, ఖాదీస్కీముల లాంటి వానితో ప్రభుత్వం పరిశోధనలు జరుపుతూ కూర్చోకుండా, వ్యవసాయాన్నీ పరిశ్రమలను, ప్రభుత్వ పరం చేసి గ్రామ పునర్నిర్మాణాన్ని కొనసాగించాలి.

కార్మిక సౌకర్య చట్టం చేయాలి

"కార్మికులవిషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధవహించాలి. వారిజీతాలు, పనిగంటలు మొదలైనవాటివిషయంలో సమగ్రమయిన ఒక శాసనంచెయ్యాలి. కార్మికులకు తగిన గృహవసతిని కల్పించాలి.

కార్మికులకు బొత్తిగా విద్యాసౌకర్యాలు లేవు అందుకుతగిన వసతి ప్రభుత్వం కల్పించాలి. (మిగతా చర్చని విన్నటి పత్రికలో ప్రచురించాము)

కలకత్తా ఘాతుకాలు చేస్తున్న హెచ్చరిక

లీగ్ ఆర్భాటమంత బ్రిటిష్ ప్రణాళికను అక్షరాలా అమలు జరిపించాలనే!

జి. అధికారి

ఇంతకుముందెన్నడూ వినీవిని యెరుగని ... పరస్పర యుద్ధం; ఏడు వేల ... దారుణహత్యలు; వేలకొలది ఇళ్ళను ... చెయ్యడం. వీనిలో ఆగస్టు ... వ తేదీనుండి కలకత్తా పట్టణ జీవితమంతా స్తంభించిపోయింది. ఈ ... ఘనకు తీవ్రమయిన హెచ్చరికనిస్తోంది.

బొంబాయిలో జూలై 29 న ముస్లింలీగు నాయకత్వం, కాంగ్రెసుకు వ్యతిరేకంగా పోరాటం తేవాలన్న ఆత్మహత్యాకారకమైన విధానాన్ని అవలంబించింది. ఆ విధానానికి వెంటనే కలిగిన ఫలితమిది.

చట్టబద్ధ పద్ధతులకు స్వస్తి చెప్పామని, స్వతంత్ర భారతదేశంలో స్వతంత్ర పాకిస్థాను స్థాపనకై సామ్రాజ్య వ్యతిరేక పోరాటం తెస్తామని లీగునాయకత్వం బాహాటంగా ప్రకటించారు అందుకు లీగు ననుసరిస్తున్న సామాన్య ముస్లిం ప్రజానీకమెంతో సంతోషించింది; అయితే తమ బ్రిటిష్‌వారితో పోరాటంచేయు వారు ఆనందించారు. స్వతంత్రి హిందువులు-ముస్లింలు యుక్త పోరాటానికి దారి ...

అక్షరాల అంగీకరించిందని, కాంగ్రెస్ ప్రణాళికను అంగీకరించక లేదని నొక్కిచెబుతున్నారు. బ్రిటిష్ ప్రణాళికను భగ్నంచేసేందుకే కాంగ్రెస్‌రాజ్యాంగ ... సభలో ప్రవేశిస్తున్నదని జిన్నా ...ను. కాంగ్రెసు ఒత్తిడికి లొంగిపోయి, బ్రిటిష్‌ప్రభుత్వం స్కీమును మారుస్తుందేమోనని జిన్నా అనుమానించాడు. కాంగ్రెసు వత్తిడివల్ల తాత్కాలిక ప్రభుత్వ ప్రకటన (జూన్ 16) ను బ్రిటిష్ ప్రభుత్వం వదిలి వేసుకుందిగదా; కాంగ్రెసు ఒత్తిడికి బ్రిటిష్ ప్రభుత్వంలొంగి ప్రణాళికను మార్చకుండా చేసేందుకు జిన్నా తానుకూడా ఒత్తిడి తేవాలనుకున్నాడు.

ప్రమాదకరమైన పొరపాటు అంచనా

... లో ప్రమాదకరమైన ... ఆయన ...

వ్యతిరేకంగా కాంగ్రెసును బ్రిటన్ బలపరచదు అని భావించాడు.

లీగు బెదిరింపులకు బ్రిటిష్ ప్రభుత్వం నిలవగల్లదనుకున్నాడు. లీగు లేకుండా కాంగ్రెస్‌తో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచి అంతర్యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు బ్రిటిష్ ప్రభుత్వం సాహసించదని తలంచాడు. అందువల్లనే సహకారం చెయ్యమన్న కాంగ్రెసు కోరికను నిరాకరించాడు. ఆగస్టు 16, 17 తేదీలలో జరిగిన విషాద ఘటనల తర్వాత కూడ ఆదేవిధంగా ... ఆగస్టు 18 న చేసిన ప్రకటనలో జిన్నా యిలా అన్నాడు.

"ఇప్పుడు ఈ మెజారిటీ పార్టీకి వారి షరతులపై ఒప్పుకొని, ముసల్మానులపైన ఇతర మైనారిటీలపైన బ్రిటిష్‌రక్తంతో, ధనసాయంతో పరిపాలించేందుకు అధికారం బ్రిటిష్ ప్రభుత్వం అప్పగిస్తుందా అనేది నేటి సమస్య ... ఊహాతీతమైన

అంతర్యుద్ధమనే బెదరింపుతో కాంగ్రెసూ, సామ్రాజ్యవాదులూ లొంగివస్తారని జిన్నా చూచాడు

ముస్లిం ... వారి సామ్రాజ్యవాద ప్రణాళికపైగాని, పోరాటం సాగించలేదని కమ్యూనిస్టువారు ...ందే హెచ్చరించారు. అంతేగాక, సామ్రాజ్యవాదుల ప్రణాళికను ... అందుకు తాము పోరాడుతున్నామని లీగు నాయకులు స్పష్టంగా చెప్పారు. ముస్లిం అధిక సంఖ్యగల రాష్ట్రాలువిడిగా గ్రూపులుగా ఏర్పడాలని బ్రిటిష్ ప్రణాళికలో ఉందిగనుక, పాకిస్తాను సారాంశం అందులో ఉందన్నారు. దానిని కాంగ్రెసువారు 'పశుబలంతో' తల్లక్రిందులు చేయనున్నారని లీగునాయకులు బాహాటంగా ప్రకటించారు.

కాంగ్రెసు కోరలనుండి బ్రిటిష్ ప్రణాళికను తప్పించాలని తాను ప్రయత్నిస్తున్నానని జిన్నా చెప్పాడు. లీగునాయకత్వం కాంగ్రెసుతో పోరాటంసాగిస్తున్నారనేదిస్పష్టమయింది. కాంగ్రెసునాయకులు తమకు అనుకూలంగా లేకుండా చేస్తారేమోనని భయపడి, బ్రిటిష్ ప్రణాళిక ప్రాతిపదికపై సామ్రాజ్యవాదులతో రాజీపడాలని లీగునాయకులు ...స్తున్నారు.

సంస్థాన ప్రజలకు ప్రాతినిధ్యం లేదా వారికి ప్రజాస్వామ్యపాలన లేదనిగాని, సంస్థానాధీశ్వరుల నిరంకుశపాలన శాశ్వతంగా స్థిరపడ్డం గూర్చిగాని లీగునాయకులు మాత్రం అసంతృప్తిని తెలుపలేదు. బ్రిటిష్ సేనలను ఉపసంహరించుకోవాలని పల్లెత్తు మాట అనలేదు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడితే వైస్రాయి వీటో అధికారాన్ని ఉపయోగించ కూడదనికూడ, లీగు నాయకులు పట్టుబట్టలేదు. బ్రిటిష్ ప్రణాళికలోని ... ప్రతి ఒక్క అంశం ... అంగీకారం చూపారు; ... ప్రకారం ప్రజలఓటు తీసుకోకుండా, అందులోని ఇతర జాతులకు స్వయంనిర్ణయ హక్కు ఇవ్వకుండా నిరంకుశంగా ఏర్పడిన, ముస్లిం అధిక సంఖ్యాక రాష్ట్రాల గ్రూపులలో అధికారం పంచుకునేందుకు సామ్రాజ్యవాదులతో రాజీపడాలని ఉబలాట పడ్డారు.

జూలై 29 నుండి జిన్నా చేసిన ప్రతి ప్రకటనలోను, లీగే బ్రిటిష్ ప్రణాళికను ...

విధ్వంసం చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం సులభంగా ఒప్పుకోదు. ఇంతేగాక ఈ ప్రణాళికను కన్సర్వేటివ్‌లనుంచే లేబర్ప్రభుత్వం గ్రహించింది. ఆప్రణాళికకు కాంగ్రెసు వారు చేస్తున్న అతివాద వ్యాఖ్యానాలపై లేబర్ పత్రాలు, చర్చిల్, కన్సర్వేటివ్ ప్రతినిధులు అప్పుడే కోపం వెల్లడించాయి. సమాధాన పద్ధతిలో బ్రిటిష్ ప్రణాళికను కాంగ్రెసువారు అమలు జరపాలి, లేకుంటే, బ్రిటిష్ ఆయుధ సంపత్తిని ముస్లిం విప్లవానికి వ్యతిరేకంగా కాంగ్రెసును నిలబెట్టేందుకు ఉపయోగించనివ్వము, అని వారప్పుడే హెచ్చరించారుగదా అని జిన్నా అంచనా వేసుకున్నాడు.

అందుకోసం, బ్రిటిష్ ప్రణాళికనుత్రోసి పుచ్చుతూ, పోరాటం తేవాలని ముస్లింలీగు కౌన్సిల్ తీర్మానించాలని జిన్నా పట్టుబట్టి అలాచేయించాడు. వాస్తవపరిస్థితి ఏమంటే, కాంగ్రెసుమీదా ప్రభుత్వంమీదా ఒత్తిడి తేవాలని, అలాచేస్తే, బ్రిటిష్ ప్రణాళికను అక్షరాలా అమలు జరుపుతామని బ్రిటిషు ప్రభుత్వమూ, కాంగ్రెసూ వాగ్దాన మిస్తుందని జిన్నా ఆశించాడు.

ఈలీగు 'పోరాటం', ముఖ్యంగా కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉద్దేశింపబడింది కాబట్టి, లీగు వెనకాల ముస్లిం జనసామాన్యంఉంది కాబట్టి, దేశమంతటావినాశకరమైన హిందూ ముస్లిం సోదరులమధ్య యుద్ధంగావిపరీతంగా ప్రబలి పోగలదని జిన్నాకు తెలియదా? రానున్న తీవ్ర ప్రమాదం ఆయనకు తెలుసు. అందుకనే తెంపుచేసి బెదరించాలని జిన్నా చూచాడు. ఈ బెదిరింపుకు వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం లొంగిపోతుందని జిన్నా పొరపాటు అంచనా వేశాడు. ముస్లిం విప్లవానికి ...

సంగతి — అలాంటి ఏర్పాటేదైనా ముస్లిములమీదా, ఇతరులమీదా రుద్దినట్లయితే దానిమూలంగా ఎన్నడూ కనీవిని ఎరుగని అతి ప్రమాదకరమైన, వినాశకరమైన పరిస్థితులు తప్పక సంభవించగలవు."

ఇందువల్ల తేలేదేమిటి

కాంగ్రెసు తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచడము సాధ్యంకాదని బహుశా జిన్నా అనుకుంటూ ఉండొచ్చు, కాంగ్రెసు ప్రభుత్వ స్థాపనకు "బ్రిటిష్ రక్తం ధనం" (ఈమాట టోరీలది!) తోడ్పడదు అని ఊహించి ఉండొచ్చు. అలా తోడ్పడితే "ఎన్నడూ కనీవిని యెరుగని అతి ప్రమాదకరమైన వినాశకరమైన పరిస్థితులు" ఏర్పడతాయని జిన్నా భయపెడుతున్నాడు. ఈ వాక్యాన్ని కలకత్తాలో జరిగిన ఘోర సోదరయుద్ధం తర్వాత, ఆగష్టు 18 తేదీ జిన్నా ఉపయోగించాడు. కలకత్తా ఘటనలు ఇచ్చినహెచ్చరికను కూడ పాటించకుండా, జిన్నా తన విధానాన్ని కొనసాగించాలనే చూస్తున్నట్టు కనిపిస్తుంది.

సామ్రాజ్యవాదుల పైశాచిక పన్నాగం

ఇది బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు చాల అనుకూలంగావుంటుంది. యుద్ధానంతర విప్లవోద్యమం, మహోన్నత స్వరూపంతో తమ ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నదని వారికి తెలుసు. కలకత్తా ఆజాదుహింద్ ప్రదర్శనం, బొంబాయి నావికుల తిరుగుబాటు జరిగిన నాటినుండి, ఆ విప్లవశక్తులు స్పష్టంగా కనిపిస్తున్నవి. యావద్భారత దేశాన్ని కది...రిస్తున్న పేట సమ్మె వెల్లువలో ఆ ... మరింత స్పష్టంగా కనిస్తున్నవి.

కాంగ్రెసు-లీగుల తీవ్రవిభేదాలు, హిందువులను ముస్లిములను రెండు విరుద్ధ సేనలుగా చీలుస్తున్నప్పటికి, కార్మికులు, సామాన్యప్రజలు ప్రతి సంయుక్త ప్రదర్శనంలోను కలిసివస్తున్నారు. ఆగస్టు 16 తేదీన రక్తపాతానికి 16 రోజుల క్రిందటే, అదే కలకత్తాలో, లక్షలాది ప్రజలు, పోస్టల్ సమ్మెకు సానుభూతి చూపుతూ బ్రహ్మాండమైన ప్రదర్శనం జరిపారు.

ఈ ప్రజా ఉద్యమ విజృంభణ తమ పాలనను నిర్మూలించే యావద్భారతీయ సంయుక్త పోరాటంగా గాకుండా చేయాలంటే, వెంటనే విచ్ఛిన్నం చేయాలని, విధ్వంసం చేయాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు బాగా తెలుసు. ఇందుకు వారి ఎత్తుగడేమిటంటే: కాంగ్రెస్ లీగు నాయకులను, సంస్థానాధిపతులను ప్రజా పోరాటాలను అణచే అభివృద్ధినిరోధక సంఘటనలోనికి త్రోయాలి. తాత్కాలికంగా సామ్రాజ్యవాదులు, కాంగ్రెస్ లీగు సమాధానానికై ఎక్కువ శ్రద్ధ పడుతున్నట్టు కనిపిస్తారు. కాని, యదార్థాన్ని పరీక్షిస్తే, కాంగ్రెస్ లీగులను రెండింటినీ ... గదులతో తమ స్కీముల్లో ... సామ్రా... స్తున్నారని సుస్పష్టమవుతుంది

ఆ ఎత్తులు ఫలించలేదు. ముస్లింలీగు ప్రణాళికను నిరాకరించి పోరాటం తెస్తానంది. ఇందుతో అంతర్యుద్ధభయం పొడసూపింది. కాని, జిన్నా అనుకున్నట్టుగా సామ్రాజ్యవాదులు లీగుముందు మోకరిల్లలేదు. అంతే కాక, ఈఅంతర్యుద్ధప్రమాదాన్ని సామ్రాజ్యవాదులు తమ స్వార్థానికి ఉపయోగించుకోవాలని ఎత్తులు వేస్తున్నారు.

సామ్రాజ్యవాదుల ఎత్తుగడ ఎంత పైశాచికమైనదైనా, దానిస్థూల స్వరూపం చాల చిన్నదే. కాంగ్రెస్‌ను తాత్కాలికప్రభుత్వంలో చేరనిద్దాం, లీగు పోరాటాన్ని వారే ఎదుర్కొంటారు. అందువల్ల అంతర్యుద్ధం చెలరేగి సైనికులను ఉపయోగించవలసివస్తే, ప్రజాపోరాటాలను అణచడానికి ఆపరిస్థితి దివ్యంగా ఉపయోగపడుతుంది. అదీ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల ఎత్తు.

ఇలాచేయడం, భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థాపించేందుకు బ్రిటిష్ రక్తాన్నీ ధనాన్నీ ధారపోయడంకాదు.

కాంగ్రెస్‌కు ఉచ్చు

కాని, ఒకచేతితో చప్పట్లు చరచలేము అని ఒకసామెతవుంది. అంతర్యుద్ధం తెస్తామని లీగునాయకుల ఎత్తులొకటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు అవకాశమివ్వవు. ఈ ఆటలో కాంగ్రెస్‌కూడా మరొకప్రక్కనుండి వచ్చిచేరాలి. అందుకనే, లీగు బ్రిటిష్ ప్రణాళిక నిరాకరించిన వెంటనే వైస్రాయి బ్రిటిష్ ప్రభుత్వంఅనుమతితో "కొత్త ప్రతిపాదనలు" కాంగ్రెస్‌ముందుపెట్టాడు. తాత్కాలిక ప్రభుత్వంలోకి కాంగ్రెస్‌ను ఆకర్షించాలి. ఆ తర్వాత కాంగ్రెస్‌కు రెండే మార్గాలుంటాయి. లీగువిప్లవాన్ని అణచాలి. లేదా లీగుతో రాజీ పడాలి. ఈస్థితికి కాంగ్రెసును తేవాలి.

బ్రిటిష్ ప్రభుత్వంతయారుచేసిన విధంగా లీగు కోరిన ప్రకారంగా రాజ్యాంగ ప్రణాళికలోని షరతులకు అన్నింటికీ తలఒగ్గితేనేగాని కాంగ్రెసుకు లీగుతో రాజీపడడం సాధ్యం కాదని ఇప్పటికే తేలిపోయింది. ఈ మార్గాన్ని కాంగ్రెసుముందే నిరాకరించింది.

(మిగతా 4 వ పేజీలో)

తాము తాత్కాలికప్రభుత్వంలో చేరకూర్చుంటే లీగు అదే దిగివస్తుందని కాంగ్రెసునాయకుల ఆలోచన

ఈ అదనుచూచి ప్రజావిప్లవోద్యమాన్ని అణచివేయాలని సామ్రాజ్యవాదుల ప్లాను

(1వ పేజీ తరువాయి)

ఇక కాంగ్రెస్, తాత్కాలిక ప్రభుత్వంలో ప్రవేశిస్తే వారికున్నది ఒకే మార్గం, లీగు తిరుగుబాటునూ, అంతర్యుద్ధ తీవ్రత్వాలను అణచివేయడానికి కాంగ్రెసు సిద్ధంగావుందాలి ఈసని వేయించడానికి కాంగ్రెసును వలలో వేయాలనే కొత్త ప్రతిపాదనలు వైస్రాయి చేశాడుగాని, స్వతంత్ర ప్రభుత్వంగా తాత్కాలిక ప్రభుత్వం పనిచేసేట్లు చేయా లన్న ఉద్దేశ్యంతోకాదు.

కాని, బ్రిటిష్ ప్రణాళికపై కాంగ్రెస్ నాయకులకు ఇప్పటికీ విశ్వాసముంది. తాత్కాలిక ప్రభుత్వమూ, రాజ్యాంగనిర్మాణ సభలూ స్వతంత్ర సాధనకు సోపానాలని కాంగ్రెస్ భ్రమపడుతున్నది.

తాము తాత్కాలిక ప్రభుత్వంలో చేరితే, బ్రిటిష్ సైన్యం తమ ఆధీనంలో వుంటుంది కాబట్టి, లీగు తెస్తానన్న పోరాట ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు తగిన స్థితిలో వుంటామని తద్వారా లీగును రాజీమార్గంలోకి దించ వచ్చునని కాంగ్రెస్ నాయకులు ఆశిస్తు న్నారు. పోరాటంతో లీగు బెదిరించమొం [illegible] అంటనాయో, ఈ కాంగ్రెస్ వారి [illegible] లీగు పోరాట ప్రణాళికలు [illegible]

దాన్ని ఎదుర్కొంటామన్న నెహ్రూ వు తన్నా ఇలా అవాదిచ్చాడు. "పీల్డుమార్షల్ వేవెల్ అంతా సాయుధ మీద ఆధారపడి నెహ్రూ ఇంత నమ్మకంతో మాట్లాడు తున్నాడు"

దారుణపరిస్థితి రానున్నది

కాని, నేడు మనల నొక దారుణ పరిస్థితి ఎదుర్కొంటున్నది. కలకత్తాలో జరిగిన ఘోరఘటనలు చూచాము. ఇప్పుడు లీగు నాయకులు అంతర్యుద్ధం తెస్తానని భయ పెడుతున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు, వేవెల్ తాత్కాలిక ప్రభుత్వంలో ప్రవేశిస్తు న్నారు. త్వరలోనే బ్రిటిషు ఆయుధాలను లీగుపై ప్రయోగించనున్నారు.

ఇందులో, అంతర్యుద్ధంలో కాంగ్రెస్ ఒకవైపు, లీగు మరొకవైపు మోహరించి [illegible] పరిస్థితి [illegible] బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సంతృప్తినివ్వగలదు. అలాంటి పరిస్థితి నిర్పడితే సోషలిస్టు మధ్య జరిగే యుద్ధానికి లీగు నాయకుల్లాగే, కాంగ్రెసు నాయకులూ బాధ్యులవుతారు.

కాంగ్రెసు - లీగునాయకులిద్దరూ, బ్రిటిష్ ప్రణాళిక ప్రాతిపదికపై సామ్రాజ్యవాదంతో రాజీపడాలనుకుంటున్నారు. ఆ ప్రణాళికను తమకు అనుకూలంగా మార్చుకోవాలని ఇద్దరూ చూస్తున్నారు. ఈ విధానం కాంగ్రెస్ లీగు నాయకులు అనుసరిస్తున్నారు. కాబట్టే ఇట్టి పరిస్థితి ఏర్పడింది.

ఇప్పటికైనా ఈ పరిస్థితిరాకుండా చేయ వీలున్నది. పొంగివస్తున్న ప్రజాప్రజాఉద్యమాలను అణచేందుకు అంతర్యుద్ధం లేవదీయాలని చూస్తున్న సామ్రాజ్యవాదుల ఎత్తులను ఇప్పటికైనా భగ్నంచేయవీలున్నది. కాని యిదెప్పుడు సాధ్యమవుతుందంటే, బ్రిటిష్ నాయకాలు అనవసర [illegible]

కాంగ్రెసు మరలాలి. పోరాటమార్గాన రావాలి. ఆ పోరాటం ఒకేఒక ఐక్యమైన దళంతో నడపాలి.

ఆ విధానమిది: అన్ని అధికారాలు ప్రజాపరిషత్తుకు వుండాలి. ఆ ప్రజాపరి షత్తు వయోజన ఓటింగుతో ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతితో ఎన్నుకోబడాలి. ప్రతిజాతికీ స్వయంనిర్ణయ హక్కు నివ్వాలి.

యీ మార్గమొక్కటే, సామ్రాజ్య వాదులు వుపయోగించ చూస్తున్న అంతర్యుద్ధాన్ని అరికట్టగలదు; ముస్లిం [illegible]

[illegible] తీయగలదు.

కలకత్తా అంతర్యుద్ధంలో బ్రిటిష్ కుట్రలు ఫలిస్తున్నాయి

పి. సి. జోషి ప్రకటన

బొంబాయి, ఆగస్టు 19.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పి. సి. జోషి కలకత్తా ఘటనలపై ఈ దిగువ ప్రక టన చేశారు.

"కలకత్తానుండి వస్తున్న భయంకర వార్తలు స్వాతంత్ర్యాన్ని అభిలషించే ప్రతి హిందువుకీ, ప్రతి ముసల్మానుకీ తీవ్రమైన హెచ్చరికలు అని చెప్పాలి. పోరాటానికి ముందు తీవ్రంగా హృదయ పరీక్ష చేసు కోవలసిన అవసరాన్ని కలిగిస్తున్నాయి.

"లీగ్ 'పోరాటం' బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో జరగదనీ సరిగ్గా హిందూ వ్యతి రేక పోరాటంగా పరిణమిస్తుందని వాదించ పనిలేదు. కలకత్తా వీధులలో అది నిరూపించ బడి పోయింది. బ్రిటిష్‌వారు లీగ్‌ను మోస గించారనీ, బ్రిటిష్-హిందూ కుట్ర సాగుతూం దనీ, లీగ్ నాయకులు సాగిస్తున్న ప్రచారం కేవలం బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో తాము సాగిస్తున్న రాజీ బేరానికి కప్పిపుచ్చు కోడానికి మాత్రమే సాగుతూంది. సామ్రాజ్య వ్యతిరేకులయిన ముస్లిం ప్రజాసామాన్యం యొక్క హృదయంలో హిందువులు ప్రధాన శత్రువులు, వారితో ముందు పోరాడాలనే భావం కలిగిస్తుంది ఈ ధోరణి. ఎవరో కొద్ది మంది అతివాదులయిన లీగర్లు తమ యీ పోరాటం హిందువులపైకాదనీ, సామ్రాజ్య వాదులతో నేననీ ప్రకటించినా, వాటివలన పరిస్థితులలో అంతమార్పు రావటంలేదు. వారి అభిప్రాయాలు ఎంత మంచివే కానీయండి, అవివారిలోని మితవాదులకూ, రాజీవాదులకూ

కలహాన్ని రేపెట్టేవారికి మాత్రమే బాగా ఉపయోగిస్తున్నాయి. హిందూ-ముస్లిములు కలిసి సమిష్టిగా జరిపిన పోరాటమే నిజంగా సామ్రాజ్యవాదుల ఎత్తుల్ని ఎదిరించగలుగు తుంది. ఈ లీగ్ 'పోరాటం'తో కమ్యూనిస్టు పార్టీకేమీ నిమిత్తంలేదు.

"లీగ్ వైపునుంచి దెబ్బగొట్టడం అధిక మైనకొద్దీ కాంగ్రెసునాయకులు అంతకంతకూ బహిరంగంగా బ్రిటిష్ సైనికుల, పోలీసుల సాయంతో "శాంతి - భద్రత"ల కాపాడ డానికి ప్రయత్నాలు సాగిస్తారు. లీగు అంతర్యుద్ధంమాట పదే పదే చెప్పినకొద్దీ కాంగ్రెసు నాయకులకు వైస్రాయి కార్య వర్గంలో ప్రవేశించడానికి సాకు దొరుకు తుంది. లీగ్ బెదిరింపేమిటో చూద్దామన డానికి వారికి సాకు దొరుకుతుంది.

"ఈవిధంగా బ్రిటిష్‌వారి ఎత్తులు మాత్రమే ఫలిస్తాయి. కాంగ్రెస్ - లీగులు కొట్లాడు కున్నకొద్దీ వారు భారతదేశంలో మరికొంత కాలం నిలబడ గలుగుతారు. మిస్టర్ జిన్నా కాంగ్రెసును నమ్మడానికి బదులు బ్రిటిష్ మంత్రులను వారి ప్రకటన మీద వద్ద ని ప్రాధేయ పడటంకంటేనూ లీగ్ బెదిరింపులు వదల్చడానికి కాంగ్రెసు సిద్ధంగా వుందంటూ నెహ్రూ వైస్రాయితో సంభాషణలు ప్రారం భించడంకంటేనూ అవమానం మరొకటిలేదు. మంత్రివర్గ రాయబారుల నిర్ణయాలను అమలు జరిపించేటందుకై బ్రిటిష్ వాడు పన్నిన కుట్రలు పూర్తిగా ఫలించాయి.

"ఈ అంతర్యుద్ధ జ్వాలలను ఆర్పడానికి కమ్యూనిస్టుపార్టీ చొరవతీసుకొని పనిచేసింది. అన్నిపార్టీల నాయకుల్ని కలుసుకుంది. శాంతిస్థాపక దళాల్ని బయలుదేర దీసింది. అన్నింటికన్నా ముఖ్యంగా శ్రామికవర్గం కలహాలలో ఇరుక్కోకుండా శ్రద్ధతీసుకుంది.

"తమ నాయకులు అనుసరిస్తున్న పంథా ఆత్మ వినాశకరమూ, బ్రిటిష్ అనుకూలమూ అనేవిషయం సామాన్య కాంగ్రెసు వాదికీ, సామాన్య ముస్లింలీగరుకూ కమ్యూనిస్టుపార్టీ నచ్చచెబుతుంది. సర్వసాధారణ సమస్యల మీద సమిష్టిగా పోరాటం జరపడంకోసం ఇద్దరూ ఏకం కావాలనీ. అదే బ్రిటిష్ సామ్రాజ్య వాదుల ఎత్తులకి వ్యతిరేకంగా అంతిమ పోరాటం సాగించడానికై బాట సరిచేయగలదనీ వారికి నచ్చచెబుతుంది.

"ఈనాడు తీవ్రమైన మతకలహం చెల రేగుతున్న ఈ కలకత్తాలోనే 15 రోజుల క్రితం పోస్టలు సమ్మెయెడ సానుభూతి చూపుతూ 16 లక్షలపైగా హిందువులూ ముసల్మానులూ సమిష్టిగా హర్తాళ్ చేసివున్న సంగతి మరచిపోవద్దు.

"మనలను ఈ అవమానకరమైన దశకు తెచ్చిన దుష్టశక్తుల్ని అంతమొందించ చేయడానికీ, ఐక్యశ్రామికోద్యమ పోరాటాన్ని సాధించ డంలో తోడ్పడిన శక్తుల్ని బలపరచడానికీ కమ్యూనిస్టుపార్టీ కలకత్తాపౌరుల తోడ్పాటు తీసుకొని పనిచేస్తుంది.

నేరస్థులను దాచరాదు
కలకత్తా ఘటనలపై లీగు నాయకుని ఖండన

కాన్పూర్, ఆగస్టు 22

కాన్పూరుజిల్లా ముస్లింలీగు అధ్యక్షుడిలా ప్రకటించారు. "కలకత్తాఘటనలు ప్రజల దిగ్భ్రాంతులను చేశాయి. అందులో [illegible] పోరాట దినోత్సవంనాడు, లీగు ప్రద ర్శనలో, ఈఘటనలు జరగడం [illegible] ఆలోచనకు అవకాశమిస్తున్నవి.

"కలకత్తాలో జరిగిన ప్రాణబలివి, దానిని తీవ్రంగా ఖండించాలి. నేర స్థులను దాచడానికి ఏపార్టీకూడ ప్రయత్నించరాదు."

కలకత్తానుండి 90 వేలమంది పారిపోయారు

కలకత్తా, ఆగస్టు [illegible]

కలకత్తాలో మతకలహాలు బయలు దేరుతాయి, ఒక్క హౌరాస్టేషన్ మార్గమే ఇతరఊళ్ళకు వెళ్ళినవారి 90 వేలు అని అధికార ప్రకటన వెల్లడించింది.

బొంబాయి మంత్రుల రక్షణోపాయాలు

పూనా, ఆగస్టు 2[illegible]

మతకలహాలు బయలుదేరితే, బొంబాయి ప్రభుత్వం తానుతీసుకోదలచిన రక్షణో పాయాలను తెలుపుతూ ఒక ప్రకటన చేసింది "నష్టానికి బాధ్యులు ఎవరయితే, ఆ మతం వారినుండి అది అందులోవుంది. వసూలు చేయడం మా ప్రభుత్వవిధానం."

వదంతులు వ్యాపింప చేయరాదు. [illegible] పడి రేల్వేస్టేషన్‌కు పరుగెత్తరాదని ప్రజలను కోరారు. ప్రజలు శాంతంతో వుండటం, మత కలహాలు రేగిన సమయంలో అవసరమని ప్రభుత్వప్రకటన తెలుపుతోంది.

జాతీయోద్యమ చరిత్రలో మహత్తరఘట్టం

పోస్టల్ కార్మికుల కోర్కెలను బలపరుస్తూ కలకత్తాలో 40 లక్షలమంది హర్తాళ్

అది జులై ఇరవై తొమ్మిదవ తేదీ. ఆ రోజు భారతదేశ కార్మికోద్యమ చరిత్రలో నూతనాధ్యాయాన్ని ఆరంభించిందని ట్రేడ్ యూనియన్ కార్యదర్శి అన్నాడు. ఇలాంటి సంఘటన పూర్వమెన్నడూ ఈ కలకత్తా పట్టణం కవిచిని యుండలేదని ఒక పత్రిక వ్రాసింది.

మనం పుస్తకాల్లో చదివామేగాని, ప్రత్య క్షంగా ఇలాంటి రోజు నెన్నడూ చూడలేదు.

పదహారు లక్షల ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, మధ్యతరగతివారు, హౌరానుండి డైమండ్ హార్బరువరకు ఒకే ప్రవాహంలా కనిపించారు. ఈ సమ్మెలో కార్మికసంఘ ఆజ్ఞానుసారం రైల్వే, వాటర్ వర్క్సు, విద్యుచ్ఛక్తి శాఖల కార్మికులు చేరలేదు. మొత్తంమీద సమ్మెలో షాపుయజమానులు కలిసి — [illegible] కార్మికులు కలకత్తా జీవితం యావత్తూ స్తంభించి పోయింది.

పోస్టల్‌తంతి సమ్మెలోని వీరకార్మికులకు సానుభూతి సూచిస్తూ ఒక రోజు సమ్మెచేయ మని బెంగాల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కోరింది అప్పుడింతమంది ప్రజలందుకు సిద్ధ మవుతారని ఎవ్వరూ తలంచలేదు. మూలో చాలమంది మామూలు హర్తాళ్‌లా వుంటుం దనుకున్నాము. పెద్దవాడు, వేల్సు యువరాజు బహిష్కరణ దినంనాటి సంగతులు జ్ఞాపకం చేశారు. అప్పుడు యూరోపియన్ల క్రింద పని చేసేవారుకూడ పనిలోకి వెళ్ళలేదని కథలు చెప్పారు.

మరికొందరు అల్లరులు జరగవచ్చని, లూటీలు, కాల్పులు, లాఠీ కాల్పులు జరుగు తాయేమోనని అనుమానించారు. బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుడు 'పరిశుద్ధ అహింస' అవలంబించమని ముందునాటి రాత్రి విజ్ఞప్తి చేశారు. 'శాంతి భద్రతల' రక్షణకు పోలీ సులు తమ ఏర్పాట్లు తాము చేసుకున్నారు. సాయుధ శకటాలు మరతుపాకులతో సన్ని ద్ధమై తయారుగా నిలబడి వున్నవి.

కష్టజీవుల తోడ్పాటు

ఇక కార్మికుడు! అతడు జనపనారమిల్లులో పని చేయనివ్వండి, ట్రాంకంపెనీలో కానివ్వండి, కాపలాదారుడే కానివ్వండి, గుమాస్తా కానివ్వండి — ఎక్కడున్నానరే. ఆ కార్మి కుడికి అహింసతోను నీతిబోధలతోను పని లేదు. అతను పోలీసుల మర తుపాకులకూ భయపడేవాడుకాడు. తన జీవితమంతా గడి యారంలా పనిచేసిన కార్మికుడు, ఈరోజు మైదానంలో తన శక్తిని, క్రమశిక్షను ప్రద ర్శించి పట్టణాన్నంతా దిగ్భ్రమంచెందించాడు.

తెల్లవారేసరికి మెటియాబర్జు అనే కార్మిక ప్రాంతానికి వెళ్ళి చూచాం. వీధులన్నీ కార్మి కులతో నిండిపొయ్యాయి. ఈరోజొక్క దొంగకూలీకూడరాలేదు. బిర్లాగారి కేశవరాం బట్టలమిల్లులు, క్లైవు జనపనార మిల్లులు లివర్ బ్రదర్సు సోప్ ఫ్యాక్టరీ కార్మికులు రానందున మూతపడినవి. గార్డన్‌రీచ్ వర్క్సు ఫ్యాక్టరీ రెండు తూర్లు కూత వేసింది దాని మాట ఈరోజు ఎవరూ వినరని కార్మికులు చలోక్తులాడారు.

కిదర్‌పూర్ కు వెడుతూ కింగ్‌జార్జిడాక్ వైపు చూశాం. అంతా నిర్మానుష్యంగావుంది. బి. యన్. ఆర్. కార్యాలయాలు పోర్టు కమి షనర్ డాక్ అన్నీ ఖాళీగా వున్నవి.

అన్నిపార్టీల ఐక్యతనుచూచి సామ్రాజ్యవాదులు గడగడలాడిపోయారు

కిదర్‌పూరులో మేం ప్రవేశిస్తుండగనే, వేల మంది భారత నావికుల (సీమెన్) పెద్దఊరే గింపు ఎదురుపడింది. ఇరువైపుల అంగళ్ళన్నీ మూయబడ్డాయి.

కలకత్తాలోకెల్లా కేంద్రం ఎప్పుడూ జన సమ్మర్దంతో కిటకిటలాడే డల్హౌసీచౌకుస్క్వేయరు వీధుల్లో నేడు గుమాస్తాలుకాని, స్టెనోగ్రాఫర్లు కాని, ప్యూనులుకాని ఒక్కనరమానవుడు లేడు. తెల్లదొరలెప్పుడూ తమజీవితంలో ఇలాంటి సంఘటనను చూచివుండరు. తామె ప్పుడూ దయతలచి చేరదీసే 'బాబు' (మధ్య తరగతివారు)లుకూడ ఈరోజురాలేదు:

బాబులేకాదు చప్రాసీలు కూడరాలేదు. పూర్వం మాదిరిగా తెల్లదొర మొగం ఎర్రబడి [illegible] కోపంతో నిప్పులు కక్కలేదు.

ఉద్యోగులకు దారిలేదు

ప్రభుత్వ కార్యాలయముందు జనం గుమిగూడటం చూచాము. ప్రధానద్వారం ముందు, హిందూముస్లిం విద్యార్థులు పడుకొని ఐ. సి. యస్. ఆఫీసర్లు ప్రవేశించకుండా అడ్డగిస్తున్నారు. అయిదు నెలల్రితం, రషీద్ ఏర్పడినాడు ఈ ఉద్యోగులు డల్హౌసీ చౌకుకు రాకుండా ప్రజలు నిషేధించారు. ఈ రోజిది తల్లక్రిందు అయింది.

పోలీసులు చాలసార్లు లాఠీఛార్జి చేశారు. కాని విద్యార్థులు ఏమాత్రం చలించలేదు

వెంటనే, చీఫ్‌సెక్రటరీ వాకర్ వచ్చాడు. తనకుముందున్న చీఫ్ సెక్రటరీల లాగే — హిందూముస్లింల శరీరాలపై నడిచివెళ్ళాడు. కాని, పాపం లోపల అతనిసహచరులెవ్వరూ కనిపించలేదు

అలాంటిదిరుం భారతీయుల్లోనూఉన్నారు. కలకత్తా పోర్టు కమిషనర్ ఆఫీసువద్ద, దేశ ప్రియసేనుగుప్త నెల్లీసేనుగుప్తల పుత్ర రత్నం అనిలసేన్‌గుప్త అలా అయిదుమంది పికెటర్లపై నడిచి వెళ్ళారు.

రేడియోస్టేషన్ వద్ద
స్త్రీల పికెటింగు

కాని ప్రజలను ఆవేశ పరవశులనుచేసిన సంఘటన ఆలిండియా రేడియోస్టేషను వద్ద జరిగింది. అక్కడ ఉదయంనుంచి స్త్రీలు పికెటింగు చేస్తున్నారు. ఆ స్టేషను డైరెక్టర్ ప్రభాత ముఖర్జీని పని మానివేయ మని పికెటర్లుకోరారు. సిగ్గు లేకుండా ఆయనగారిచ్చిన జవాబిది:

"దేశమాత ఆహ్వానాన్ని అనుసరించడం మీ కెంత గొప్ప ఆదర్శమో సర్కారువారి ఆజ్ఞకు విధేయులుగా వుండడం మా కంత గొప్ప ఆదర్శం. ఆ ఆదర్శాన్ని అతిక్రమించ డానికి మా అంతరాత్మ అనుమతించదు."

కూనిరాగాలుతీస్తూ మహిళలగూర్చి వచ్చి [illegible] జూతులు మాట్లాడుతూ తనలాంటి మూకను వెంటవేసుకొని ఆముఖర్జీ తన అంతరాత్మను సంతృప్తి పరచుకొన్నాడు.

అంతలోనే స్టేషన్ డైరెక్టర్ చీఫ్‌వచ్చి స్త్రీలను గెంటివేశాడు. పోలీసులనుకూడ పిలిపించుకున్నాడు.

సార్జెంట్ల దౌర్జన్యం

ఆ బాలికలు దారికడ్డంగా పడుకున్నారు. ఒక సార్జెంటు పార్వతి చేతిని నలగ ద్రొక్కాడు.

అప్పుడు ప్రజానాట్య మండలికి చెందిన శక్తిసన్యాల్ సార్జెంటును ఆపాడు. అందుకే సార్జెంటు సన్యాల్‌ను బాదసాగాడు. వెంటనే గీతామిత్ర, సుప్రభారాయ్, గీతా ముఖర్జీలు [illegible] కడుపుపై కొట్టగానే ఆమె [illegible] కొట్టాలని సార్జెంటు [illegible] అనసుమేయ ధైర్యంతో సార్జెంట్ కాలరును చించి పారవేసింది.

భారత సైనికులు ఊరకే చూస్తూ నిల్చు న్నారు. ఆ బాలికలలా తగాదా పడుతుండగా ఇంతలో ఒక జీప్‌కారు వారిని లోపుకొని లోపలికి వెళ్ళింది. దీ స్త్రీ దే మొదలైనవారు గాయపడ్డారు. ఇదంతా చీఫ్, ముఖర్జీల కళ్ళయెదుటనే జరిగింది.

అంతలోనే ప్రజలు చేరారు. ఆ బాలికలు వాలంటీర్లు అటంకపరచకనే ఉంటే, చీఫ్‌నూ, ప్రభాత ముఖర్జీని, సార్జెంటును ఆ ప్రజలు ముక్కలు ముక్కలుగా చీల్చివేసి వుండరు. ఆవేశ పడకండని నిరంజన్ సేన్ విజ్ఞప్తి చేసిన వెంటనే ప్రజలు విన్నారు. అపరిమిత క్రమశిక్షణతో, పొంగివస్తున్న క్రోధాన్ని ఆపుకున్నారు.

మేము వెళుతుంటే, ప్రజలందరూ పికె టింగుచేసిన బాలికల ధైర్య సాహసాలను ప్రశంసిస్తున్నారు.

మూడు గంటలసేపు రేడియోస్టేషను పని చేయలేదు. ఆరోజల్లా ఒక్కగాయకుడుకూడ స్టేషనుకురాలేదు. రోజుకార్యక్రమంతా గ్రామ ఫోనురికార్డులతో సరిపెట్టవలసి వచ్చింది.

మేమలాగే హైకోర్టువైపు వెళ్ళాము. ఇక్కడా మిగతా కోర్టులలాగే పని ఆపుచేయవలసి వచ్చింది. ఆ ప్రాంతములోని ఆఫీసులన్నీ మూతలుపడ్డాయి.

పక్కనేవున్న అసెంబ్లీ హాలుతలుపులు బిగించారు. జనరల్ సమ్మెమూలంగా సభ సమావేశం కారాదని ముందురోజే నిర్ణీత మయింది.

సినిమాల్లేవు

ఆపరేటర్లురాలేదుగనుక, చౌరంగీఅంతటా సినిమాలు మూతబడినవి. సాయుధపోలీసులు కాపలా ఉన్నారుగాని గ్రాండ్‌హోటల్ మూత పడింది.

ఆ పోలీసులు అనవసరంగా ప్రజలను [illegible] కొట్టడం ఆరంభించారు. కొట్టుకొంటూ లాఠీ తిరిమివేయసాగారు. [illegible] అంతస్తులనుండి వీధిలో రాళ్ళుపడ్డాయి.

కొత్త మార్కెట్టు బంద్ అయింది, పళ్ళు, చేపలుఅమ్ముకొనేవారుకూడ ఆరోజు రాలేదు.

ముస్లిం ప్రాంతాలు వెల్లెస్లీపార్కు సర్కస్‌లలో అన్నిఅంగళ్ళు మూసివేశారు, బీడీ దుకాణాలుకూడ కనిపించలేదు.

కాలేజి వీధిలో ఒక్క నరమానవుడు లేడు. స్కూళ్ళు, కళాశాలలు పనిచేయడం లేదు. విద్యాసాగర్ వార్షికోత్సవమనే పేరుతో విశ్వవిద్యాలయం సెలవురోజుగా ప్రకటించింది.

అలాగే, ఇంకా ఉత్తరంవైపు పోయినా కలకత్తా పట్టణం సెలవుతీసుకున్నట్లు కని పించింది. వీధుల్లో ఒక్క రిక్షాకూడ అగ పడు కనిపించలేదు.

జనపనార మిల్లుల ప్రాంతంలో మిల్లులు పనిచేయడంలేదు. హౌరాలోని కొన్ని [illegible] మూతపడినాయి. [illegible] టర్ గ్లాస్ కంపెనీకూడ ఆపనేచేసింది.

పత్రికలు రాలేదు

జనరల్ సమ్మెమూలంగా కలకత్తా పత్రి కల కార్యాలయాలన్నీ మూసివేశారు. స్టేట్సు మన్ పత్రికకు సమ్మె సంవత్సరంలో పత్రిక ఆపడం ఇష్టంలేక, ఎన్నో వారాల క్రితం జరిగిపోయిన రాజుగారి పుట్టిన రోజుని సెలవు ప్రకటించింది. ముస్లిం దినపత్రిక మార్నింగ్ న్యూస్ సెలవు ప్రకటించలేదు గాని, పనివారెవ్వరూ రాలేదు.

అట్లని కేవలం పని మానివేసి కూర్చోవడం కాదు. కలకత్తాలో నూతన జీవితం పొంగుదు వారింది. తమ పనిముట్లను, పాలాలను క్రింద పారవేసిన లక్షలమంది ప్రజ ఆ ప్రభుత్వంపై క్రోధాన్ని ప్రదర్శించేందుకు బయలుదేరారు. కేవలం పోస్టు తంతి పనివారల న్యాయ సమ్మతమైన కోర్కెలను ఒప్పుకోవడమే కాదు, ఆ ప్రభుత్వం మనలనందరిని దాస్య పాశాలతో బంధించి వేసింది. ఆ దాస్యా న్నింకా సహించడం జరగదు.

నిఖిల్ చక్రవర్తి

హిందువులు, ముస్లిములు, సిక్కులు అంతా ఒక్కటై నిలిచారు

పంజాబు రైతు పోరాటంలో అకాలీమంత్రి, యూనియనిస్టు జమీందార్ల ఎత్తులు భగ్నమయాయి

అమృతసర జిల్లా రైతులు ఇర్రిగేషను శాఖపై ప్రారంభించిన పోరాటం అప్పుడే అయిదు వారాలు సాగింది. ఇంత మించు అయిదు వందలమంది అరస్టయ్యారు.

రైతుల భూముల్ని ఎండగట్టి, జమీందారీ భూములకి ఎక్కువ నీరు సప్లయి అయ్యే టట్లు "రీమోడల్" చేయబడిన తూముల మొగలను వెడల్పు చేసేటందుకై, ఈ రైతు దండ్లు బయలుదేర తీయబడినాయి.

హిందూ, ముస్లిం, సిక్కు రైతులంతా తమ పార్టీ విభేదాలు మరచి పోరాటానికి దిగారు. పంజాబు రైతాంగం, అన్ని రాజకీయ పక్షాలూ వారిని బలపరుస్తూన్నారు.

పంజాబు ప్రభుత్వానికి ఈ రైతుదండ్లు సాగనివ్వడం ఇష్టంలేదు. ఇది తమ జమీలనన్నింటినీ చుట్టబెట్టుతుందేమో ననే భయం యూనియనిస్టు పార్టీలోని భూస్వాము లందరికీ పట్టుకుంది.

రైతు ఉద్యమాన్ని అణచివేయాలని వారి పట్టుదల. కాని, నిర్బంధ పువిధానం పనిచెయ్య దనీ ఎరుగుదురు. అందుకే హక్కులినాశీదు… వున్న పల్లెల్ని నేలమట్టం చేసెయ్యడానికి పోలీసుల్నీ, సైనికుల్నీ, తీసుకురాలేకుండా వున్నారు.

కాని, సత్యాగ్రహుల్ని జైళ్ళలో పట్టుకు నానాహింసలూ పెడుతున్నారు. పొడుతించి పెట్టీ, వేడికి వుడికిపోతున్న గదుల్లోంచి బయటకు రానియ్యకా, అవమానపరచీ వారి ధైర్యాల్ని సళ్ళించాలని ప్రయత్నం. సత్యాగ్రహుల ఉపవాస వ్రతంతో ఈ దురంతాల నెదుర్కోవాలని ప్రయత్నించుతున్నారు.

విచ్ఛిన్నతకు ప్రయత్నాలు

ప్రభుత్వోద్యోగులూ, యూనియనిస్టు భూస్వాములూ నిర్బంధ విధానముకంటె విచ్ఛిన్న విధానంమీద ఎక్కువ విశ్వాసం వుంచి సర్వప్రయత్నాలు చేస్తున్నారు. వీరికి ప్రయత్నాలలో అకాలీ మంత్రి బలదేవసింగ్ సహాయం చేస్తున్నాడు.

రైతుల ఇబ్బందుల్ని విచారించడానికై జూలై 24న ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమిస్తామంటూ ఒక ప్రకటన చేసింది.

ఈ ప్రకటనతో … సత్యాగ్రహాన్ని, రైతు దళాలూ ఆపివేయబడతాయని అకాలీ నాయకులు బహిరంగంగా చెప్పసాగారు.

జూలై 26న సత్యాగ్రహ కమిటీ అవసర సమావేశం జరిపి, ప్రభుత్వ ప్రకటనలోని సూచనల నిరాకరించింది. నీరు రాకపోవడం వలన రైతుల భూమి 8 వేల ఎకరాల వరకూ బీడుపోయి యిప్పటికి 8 లక్షల రూపాయలు నష్టం వచ్చింది. కాలవ మొగలు పూర్వం మాదిరిగా చేస్తామనే హామీలేనిదే దండ్లను ఆపం అని ప్రకటించారు.

సమావేశంలో నిర్ణయాలు

ఆ రోజు మధ్యాహ్నమే సెన్‌స్రా గ్రామంలో 7 వేలవరకూ ప్రజలు సమావేశం అయ్యారు. అకాలీనాయకుడు సర్దార్ ఇషార్‌సింగు మజాయిల్ ప్రభుత్వం తరపున వకాలతు పుచ్చుకున్నట్లు మాట్లాడాడు.

తన వాదన పూర్తిచేసి రైతుదండ్లను నిలపాలని ఆయన సూచన తెచ్చాడు. కాలవ మొగలు వెనుకటిలాగ మార్చబడతాయని హామీ ఇవ్వలేడట. ప్రభుత్వం నియమించిన కమిటీ ఎందుకో, దానికిగలహక్కులేమిటో ఆయన ఎరగడట. అయినా "రైతుదండ్లు నిలపండి అన్నీ సర్దుకుంటాయి." అంటాడు.

రైతులు నిరాకరించారు. రైతు దండ్లు సాగించడానికే నిర్ణయించారు.

ఈమారు మజాయిల్ బెదిరింపు లారంభించాడు. "ప్రభుత్వం ఎందుకని చూస్తుంది, జాగ్రత్త, ఇటువంటి దండ్ల విషయంలో ముందు నాయకుల్ని అరెస్టుచేస్తారు."

అయినా రైతులు వినలేదు. కాలవ మొగలు సర్దుబాటయ్యేదాకా "రైతు దండ్లు నడవాలసిందే" నన్నారు.

ఇంక మజాయిల్ తన విచ్ఛిన్న కార్యక్రమాన్ని ప్రారంభించాడు. "మిగిలిన వారంతా రైతుదండుని బలపరచకుండావుదుకున్నారు. ఒక్క కమ్యూనిస్టులే మిశ్రమ మంత్రివర్గాన్ని అభాసపాలుచేయడానికై ఈ అల్లరి చేస్తున్నారు." అంటూ ఒక ప్రకటన చేశాడు.

మంత్రివర్యుడి వచ్చీ అబద్ధాలు

తర్వాత అకాలీమంత్రి సర్దార్ బలదేవసింగ్ పత్రికా ప్రతినిధుల సమావేశంలో తన అక్కసు వెళ్ళబోశాడు.

● పోయిన పలుకుబడిని తిరిగి సంపాదించుకొనేందుకు కమ్యూనిస్టులు ఈ ఆందోళన సాగిస్తున్నారు.

● ప్రభుత్వ ప్రకటనతో సత్యాగ్రహ కమిటీ సంతృప్తిపడింది. దాని అధ్యక్షుడూ, కార్యదర్శీ ఇంక దళాలు పంపమని నాతో చెప్పారు.

● ఇప్పుడు దండ్లు నడుపుతూన్నది సత్యాగ్రహ కమిటీకాదు. …

… ఘటనలను … ఈ మంత్రి మాటలన్నీ అబద్ధాలేనని తేలిపోయింది.

ఇది జరిగిన కొద్ది రోజులకే సత్యాగ్రహకమిటీ అంతా అరెస్టు చేయబడింది. ఆ కమిటీ అధ్యక్షుడు బూర్‌సింగ్ ఒక దండును నడుపుతూ అరస్టయ్యాడు. కార్యదర్శి హర్బాన్‌సింగ్ చిన్నాను ఆయన ఇంటిలోనే అరెస్టుచేశారు.

ఈవలలో అమృతసర్ జిల్లా ముస్లింలీగ్ ఈ పోరాటాన్ని బలపరుస్తూ, లీగు ఈపోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనడం విషయం ఒకవారంలో తెలుపుతానంది.

కమ్యూనిస్టుల్ని తిట్టడంలో పేరుగాంచిన 'ప్రతాప్' సంపాదకీయం యిలా వ్రాసింది.

"సర్దార్ ఇషార్‌సింగ్ మజాయిల్ మాటలూ, ప్రకటనలూ వుత్సాహకరంగా లేవు. రైతుల కోరికలు న్యాయమైనవైనా కావాలి. లేదా ప్రభుత్వాన్ని అభాసపాలుచేయడానికై ఈ ఉద్యమం లేవదీయబడేనా ఉండాలి. మజాయిల్‌కి ఈ రైతు పోరాటంలో కమ్యూనిస్టు కనిపించిందట. అందుకోసం వందలకొద్దీ రైతులు జైళ్ళకెళుతూంటే ఈయన వెనక్కి జారిపోతూన్నాడు.

"రైతులకై జైళ్ళకి పోవడం నాకిష్టం లేదని స్పష్టంగా చెప్పరాదూ? నీచేతగానితనాన్ని దాచుకొనేందుకు కమ్యూనిస్టుల పేరుఎత్తుతా వెందుకు?"

● ఆదేరోజుల్లో అకాలీలపత్రిక 'అజీత్' ఒకవార్త ప్రకటించింది. సత్యాగ్రహకమిటీ అధ్యక్షుడు బూర్‌సింగ్ ఉద్యమంతో సంబంధం వొదులు కున్నాడట. బూర్‌సింగును అరెస్టు చేశాక ఈ అబద్ధపువార్త ప్రకటించారు. ఈవార్తని కమిటీ కార్యదర్శి ఖండించాడు.

"ఒకదండుకి ఆయన నాయకత్వం వహించడమే ఈవార్త అబద్ధమని చెప్తూంది!"

సత్యాగ్రహ కమిటీతో రాయబారం నడపండి

అగస్టు 18వ విచారణకమిటీ అమృతసర్‌లో సమావేశమై తనపని ప్రారంభించింది. దానిపై పంజాబ్ రైతుసంఘ కార్యదర్శి హరిసింగ్ ఒక ప్రకటన చేశాడు.

"ప్రభుత్వంతో రాజీలు నడపడానికి ముందు పూర్వస్థితి ఏర్పడాలి. తూము మొగలు మొదటి స్థితికి మార్చి, అప్పుడు మిశ్రమ ప్రభుత్వంవారు సత్యాగ్రహ కమిటీతో చర్చలు జరుపవలెను."

ఒక్క అడుగు వెనక్కి వెయ్యవద్దు

ప్రభుత్వం ఎన్ని యుక్తులు వుపయోగించినా, గి…

… 'ఖాళీ అయినాంత్ర' తేల్చేపోరాటం. దీనికన్న పార్టీలవారు తప్ప తీరవలసిందే" అనే పట్టుదలతో వున్నారు.

భాల్‌పిండి గ్రామంనుంచి ధర్మన్‌సింగ్ అనే తన ఒక్క కొడుకునీ తల్లిదండ్రులు దండులోకి పంపారు. అతనితాత జైతో దండులో వీరమరణం పొందాడు. (గురుద్వారాలను స్వాధీనం చేసుకొనేందుకు సిక్కులు నడిపిన పోరాటంలో ఒక ప్రదేశం) ధర్మన్‌సింగ్ మెడలో తల్లి ఒకదండ వేస్తూ "తాతగారికి అపకీర్తి తేవద్దు" అని హెచ్చరించింది.

"ఒక్క అడుగు కూడా వెనక్కి వెయ్యవద్దు. దారుణమైన బాధల్ని ఎదుర్కొనేందుకు కూడా సిద్ధంగావుండు. సింహంలాగోరాడు."

జూలై 23న అకాలీ రైతుదళం ఒకటి సర్దార్ గురుదయాల్‌సింగ్ అనే అడ్వొకేట్ నాయకత్వాన కాలవ మొగలకు నడిచి అరస్టయింది.

స్త్రీలు కూడా పాల్గొంటూన్నారు

జూలై 23న రైతు స్త్రీదళం 51 మందితో ఏర్పడి కాలవమొగకు సాగింది. బీబీ రఘువీరకౌర్ (కమ్యూనిస్టు మాజీ ఎం. ఎల్. ఏ) నాయకత్వం వహించింది. ఇంటి తాళాలు మగనికి వప్పచెప్పి బాబాసోహన్‌సింగ్ జోష్ భార్యదండులో చేరింది.

51 మందినీ పోలీసులు అర్ధరాత్రివేళ విడిచిపెట్టేశారు.

మిశ్రమ మంత్రివర్గంయొక్క చేతగాని ప్రభుత్వపద్ధతిమీద, లంచగొండి ఉద్యోగుల మీద వీధిమొగం ఎరుగని పంజాబ్ స్త్రీలు కూడా ధ్వజం ఎత్తారు.

అన్ని పార్టీల రైతులూ తమ బ్రతుకు ఆదరువుకోసం సాగిస్తూన్న ఈ పోరాటం జయంపొంది తీరుతుంది.

చిత్తపూరు ముఖాసాదారు అఘాయిత్యాలు

గ్రామస్థుల ఐక్యత జూచి పలాయనం చిత్తగించాడు

తిరువూరు తాలూకా చిత్తపూరు ముఖాసాదారు శెట్టిపల్లి కుమారస్వామి ఎన్నాళ్ళనుంచో ప్రజలపై అనేక అఘాయిత్యాలు చేయిస్తున్నాడు.

మచ్చుకు కొన్ని ఉదాహరణలు :

— శెట్టిపల్లి కుమారస్వామి (చిత్తపూరు) ముఖాసాదారు శెట్టిపల్లి కృష్ణారావుగారి తాలూకా మూడుపుట్లయ్యేవరికుప్పనుకొట్టించి గడ్డితోసహా దొంగిలించాడు.

— కొడపాక లక్ష్మయ్య, సుబ్బయ్యగార్ల రెండు యకరాల్లోని వరిపైరును పంటమీద కంకికోయించుకు వెళ్ళాడు.

— కొడపాక రామబ్రహ్మం, సుబ్బయ్యగార్ల స్థలమాక్రమించి యిల్లువేయించాడు.

— మహదేవి వెంకటాచార్యులుగారిని ఎండలో నిలవబెట్టి 35 రూపాయలు వసూలు చేయించాడు.

— దామెర వెంకట నరసింహ్వనారాయణంగారి 35 మామిడిచెట్లు, విస్సావఝల వెంకట్రామయ్యగారి 10 మామిడి, 16 జీడిమామిడి, 1 వుసిరి, 1 నేరేడు చెట్లనూ, బసవరాజు పురుషోత్తంగారి జాయింటు మామిడితోటలో 28 మామిడి, 21 జీడిమామిడిచెట్లను నరికించాడు.

— దోసపాటి సత్యనారాయణగారి యింటితాళం పగులకొట్టి, యింట్లో కాపురం పెట్టాడు.

— కొరపాక రామలింగంయింటిముందు అశుద్ధపు కుండలు పగులకొట్టించాడు.

— తన దుర్మార్గాలకు వంగిరాలేదని రైతులకు చాకలి, మంగలి వగైరాలు రాకుండా బహిష్కారము చేయించాడు.

ఇలాగే ఎన్నో దౌర్జన్యాలు అమానుష చర్యలు చేయించాడు. గ్రామ జాతర్లకనీ, కొలుపులకనీ సొమ్ము వసూలుచేసికాజేశాడు.

ఇట్టి దౌర్జన్య చర్యలతో గ్రామస్థులు విసిగి వేసారిపోయారు. ఏమైనాసరే దౌర్జన్యాల నెదుర్కోవాలని దీక్షబూనారు. రైతుసంఘం, కమ్యూనిస్టుపార్టీల కృషితో ఐక్యమయ్యారు. అన్నికులాల ప్రతినిధులతో ఒక ఐక్య సంఘాన్ని ఎన్నుకున్నారు.

ఈ ప్రయత్నమూ, గ్రామస్థుల దీక్ష చూచి ముఖాసాదారు పలాయనమంత్రం చిత్తగించాడు. గ్రామస్థులు తన ఇంటిమీదికి వచ్చి పడ్డట్టు భార్యతో పోలీసు రిపోర్టు యిప్పించాడు. కాంగ్రెసుకు ఓటిచ్చినందుకు గాను కమ్యూనిస్టులు తనపై దౌర్జన్యం చేయించుతున్నారని పోలీసు అధికారులకు తెలియపర్చాడు. పోలీసు విచారణ జరిగింది. విచారణలో అతని దుర్మార్గాలూ దౌర్జన్యాలూ రుజువయ్యాయి.

ఎలాగైనాసరే ఇంకా గ్రామస్థులపై కక్ష సాధించాలని అనేక మాయోపాయాలు పన్నుతున్నాడు. చుట్టుప్రక్కల వున్న ముఖాసాదార్లనూ, జమీందార్లనూ ఆశ్రయిస్తున్నాడు.

గ్రామస్థుల ఐక్య కృషివల్ల ముఖాసాదారుకు గంగవెఱ్ఱులెత్తుతున్నాయి.

— సుంకర వీరభద్రరావు
కార్యదర్శి, తిరువూరు తాలూకా రైతుసంఘం

ఐక్య కేరళరాష్ట్రం పేరుతో కొచ్చిన్ మహారాజు కుట్ర

రాజ్యాంగ సంస్కరణలనే ముసుగుతో బ్రిటిష్ ప్లాను సాగించడానికి ఎత్తు

ఇ. యం. ఎస్. నంబూద్రిపాద్

ఇటీవలం స్టేట్ లెజిస్లేటివ్ కౌన్సిలు బడ్జెట్ సమావేశానికి ఇచ్చిన సందేశంలో కొచ్చిన్ మహారాజా రెండు ముఖ్యమైన ప్రకటనలు చేశారు.

(1) "కొచ్చిన్ సంస్థానాన్ని మలబారు, తిరువాన్కూరులతో కలిపి ఒక ప్రత్యేక కేరళ రాష్ట్రాన్ని నిర్మించాలని మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నాను. నా కొచ్చిన్ సంస్థానాన్ని కేరళ రాష్ట్రంలో కలిపివేయడానికి నాకు పూర్తిగా సమ్మతమే. ఈ నా భావాలతో మలబారు ప్రజలు ఎంతవరకు సహకరిస్తారో, అభ్యుదయ భావాలు కలిగిన తిరువాన్కూరు మహారాజుగారు ఎంతవరకు అంగీకరిస్తారో తెలుసుకొని మద్రాసు ప్రభుత్వంతోను, తిరువాన్కూరు సంస్థానంతోను, సంప్రదింపులు జరపవలసిందని నేను మాదివానును తెలియపరిచాను.

(2) "రాజ్యాంగసభకు కొచ్చిన్ సంస్థానం ఎంతమంది ప్రతినిధుల్ని పంపించవలెనో ఇంకా ఇంతవరకు తేల్లేదు. అయినా, ప్రాతినిధ్య పద్ధతుల్ని గురించిన అనుమానాల్ని తొలగించడం కోసం నేనీ విషయం స్పష్టపరుస్తున్నాను. ప్రజలే తమ ప్రతినిధుల్ని ఎన్నుకుంటారు అనే శుభసందేశాన్ని మీ అందరికీ అందజేయ గలిగినందులకు నేనెంతో సంతోషిస్తున్నాను. ఈ పద్ధతి తప్పలేదే చేస్తుంది."

ఇది నిజంగా అధికారాన్ని వదులుకోవడమేనా?

కొచ్చిన్ మహారాజాగారి ఈ ప్రకటన వెలువడిన వెంటనే కొచ్చిన్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యురాలు, కాంగ్రెసు తరఫున అఖిలభారత రాజ్యాంగ సభకు ఎన్నుకోబడిన ప్రతినిధి అయిన శ్రీమతి దాక్షాయణీ వేలాయుధన్ "ఇది ఒక చరిత్రాత్మక సందేశంఅనీ, ఇందువల్ల మహారాజాగారు లక్షలాది ప్రజల ప్రేమను చూరగొన్నారనీ అభినందించింది

మద్రాసులోవున్న కేరళ సమాజంకూడా ఇలాంటి అభిప్రాయాన్నే వెలిబుచ్చింది. కొచ్చిన్ మహారాజాను కొనియాడుతూ ఒక సందేశాన్నికూడా పంపింది.

తిరువాన్కూరు దివాన్ సర్ సి. పి. రామస్వామి అయ్యరుకూడా తన ప్రత్యేక ధోరణిలో ఇలా అన్నాడు. కొచ్చిన్ మహారాజా సూచించిన ఐక్య కేరళరాష్ట్ర నిర్మాణం అంటే తిరువాన్కూరు సంస్థానాధిపతి తన అధికారాన్ని వదులుకోవడమే అవుతుందన్నాడు. అంటే దీనిఅర్థం కేరళ ప్రజలందరి శ్రేయస్సుకోసం కొచ్చిన్ మహారాజా తన మహత్తర అధికారాన్ని త్యాగం చేస్తున్నాడని.

కొచ్చిన్ సంస్థానాధిపతి ప్రకటనను కొంచెం జాగ్రత్తగా పరిశీలిస్తే అందులో వున్న బండారం బైటపడుతుంది.

కొచ్చిన్ మహారాజా ఇలా చెప్పాడు.

"మలబార్, కొచిన్, తిరువాన్కూరులు కలిపి ఒకే కేరళరాష్ట్రంగా ఏర్పడాలి అంటే పూర్వంనుంచి ప్రజలకు, రాజులకు వుండే సంబంధాలకు భంగం కలిగించనటువంటి పరిపాలన పద్ధతిని అవలంబించాలి.

"ఇందువల్ల మారాజ కుటుంబం తన అధికారాన్ని వదులుకుంటుందని అర్థంకాదు. కాని, తప్పకుండా కొన్ని మార్పులుమాత్రం జరగాలి.

"మా రాజ కుటుంబంయొక్క కార్యకలాపాలు మా చేతుల్లో సురక్షితంగా వుంటాయి అనీ, రాజాగారి చట్టబద్ధ సర్వోన్నత పదవికి న్యూనతను ఆపాదించే ఎటువంటిపనిని మీరు చేయరు అనే సంపూర్ణవిశ్వాసంతోనే ఇంతటి మహత్తరబాధ్యతను మీకుఒప్పగిస్తున్నాము."



పై సూచించిన ప్రకటనలోని "రాజకుటుంబంయొక్క కార్యకలాపాలు రాజవంశంయొక్క 'సర్వోన్నత పదవి'" అనే మాటల ప్రయోగంవల్లనే మహారాజాగారి ప్రకటనలోవున్న —జాతకం— బట్టబయలు అవుతుంది.

ఆచరణలో నేడు జరుగుతున్నది ఏమిటి?

— ఈ ప్రకటనకు ఒకనెలరోజులక్రితమే హరిజనులు పబ్లిక్‌రోడ్లను ఉపయోగించే విషయంలో ఇరింజలకుడ వద్ద ఒక ప్రజా పున్యమం ప్రారంభమయింది పబ్లిక్‌రోడ్ల మీద నడిచినందుకుగాను అనేకమంది హరిజనుల్ని కొచ్చిన్ ప్రభుత్వం అరెస్టు చేసింది. క్రూరంగా హింసించింది. కమ్యూనిస్టుపార్టీ, సంస్థాన ప్రజామండలి, వివిధ అస్పృశ్యసంఘాల ఐక్య ఆందోళన ఫలితంగా ప్రభుత్వం నిషేధపు టుత్తర్వును ఉపసంహరించుకోవాలిసివచ్చింది.

— ఈ ఉత్తర్వును ఉపసంహరించుకొన్నప్పటికి రాజకుటుంబీకులే హరిజనుల్ని ఇంకా చాలా నీచంగాచూస్తూఉన్నారు. అంటరానితనం ఇప్పటికీ ఘోరంగా అమలుజరుగుతూనేఉంది హరిజన యమ్. యల్. సి. లు మహారాజాని ఒక ప్రత్యేక సమయంలోనే గాని తదితర సమయాల్లో చూడగూడదు. హరిజనులకు 'దర్శనం' ఇచ్చిన వెంటనే మహారాజా మళ్ళీ 'శుద్ధి' చేసుకుంటాడు.

— కొచ్చిన్ సంస్థానంలోఉన్న భూమిశిస్తు విధానం రైతుల్ని పీల్చిపిప్పిచేస్తూఉంది.

టెనెన్సీయాక్టు ద్వారా సక్రమమైన శిస్తు నిర్ణయంజరగలేదు. టెనెన్సీయాక్టు తయారుచేయబడిన రోజుల్లో ఉన్న శిస్తు విధానమే సక్రమమైనది అని ప్రకటించబడింది (1930 మలబారు టెనెన్సీయాక్టు ప్రకారం ఖర్చులు వగైరాలకుపోను మిగిలిన పంటలోమూడింట రెండువంతులు సక్రమమైన శిస్తు అని నిర్ణయింపబడింది. కాని 1942 లో ప్రవేశపెట్టిన కొచ్చిన్ టెనెన్సీయాక్టు అనేక విషయాల్లో మలబారుయాక్టునే అనుసరించినప్పటికీ శిస్తువిధానంలో మాత్రం దాన్ని త్రోసిపుచ్చింది. ఈనాడున్న అత్యధిక శిస్తులే సక్రమమైనవి అని ప్రభుత్వం ప్రకటించింది)

— ఇక హింసా విధానాన్ని గురించివేరే చెప్పనవసరంలేదు. జన్మిల (పెద్ద పెద్ద భూస్వాములు) నిరంకుశాధికారం విచ్చలవిడిగా కొనసాగుతూఉంది. అరీకోడ్ అనే ప్రదేశంలో ఒకజన్మి రౌడీల్ని ఉపయోగించి రైతుసంఘ నిర్మాణంకోసం పాటుపడుతూండే ప్రజామండలి సభ్యుల్ని, కమ్యూనిస్టుపార్టీ సభ్యుల్ని, ఇతావాతే వారినీ ఈనాటికీ ఘోరాతిఘోరంగాహింసిస్తున్నాడు, సంస్థాన పోలీసులే జన్మిలకు పూర్తిగా మద్దతు ఇస్తున్నారు.

— నూటికి నలభైనంతుల భూమి రాజకుటుంబీకుల స్వంతకమతంక్రింద, ప్రభుత్వ దేవాలయాలక్రిందవుంది. మిగతా భూమిలో కూడాఅధికభాగం రాజకుటుంబంతో సంబంధబాంధవ్యాలు కలిగివున్న జన్మిల చేతుల్లోనే వుంది. అందువల్లనే ప్రభుత్వం ఈనాటి భూమిశిస్తువిధానాన్ని యథావిధిగా కొనసాగించాలని ప్రయత్నిస్తూంది.

కులమత విశ్వాసాల్ని రెచ్చగొట్టి తన పెత్తనాన్ని నిలబెట్టుకోడానికి అహోరాత్రులు పాటుపడే ఇలాంటి మహారాజా ఒకేఒకసారి అమాంతంగా ఐక్యకేరళరాష్ట్ర నిర్మాణానికి, ఎన్నుకోబడిన ... రాజ్యాంగసభకు పంపడానికి. ... అర్థమేమిటి?

ఇందులోవున్న రహస్యాన్ని ... ఆలోచిస్తే తేలికగానే తెలుసుకోవచ్చు. 'క్విట్ కాశ్మీర్' ఉద్యమం ఎంత ప్రచండంగా జరుగుతూ ఉందో కొచ్చిన్ ప్రజలు దాన్ని ఏ విధంగా బలపరుస్తున్నారో మహారాజా తెలుసుకున్నాడు. (నెహ్రూ అరెస్టు అయిన సందర్భంలో కొచ్చిన్ సంస్థానంలో అనేక బ్రహ్మాండమైన ప్రదర్శనాలు జరిగాయి. "సంస్థానాధిపతుల్ని సింహాసనాలనుంచి దింపాలి." అనే గంభీర నినాదాలు సంస్థాన మంతటా ప్రతిధ్వనించాయి) ఈ ప్రజావుద్యమ ప్రవాహాన్ని లాఠీలు, జైళ్ల అరికట్టజాలవని గ్రహించాడు. కాబట్టి 'ప్రజాస్వామికం' అనే పేరుతోనే కొంత తతంగం చేయదలచుకున్నాడు.

పై తరగతులవారికి మాత్రమే ప్రజాస్వామిక సూత్రాన్ని అన్వయించే పక్షంలో రైతు కూలీలమీద ఎప్పటిలాగే తన నిరంకుశాధికారం చలాయించవచ్చు. ఇందువల్ల 'రాజకుటుంబ గౌరవానికి' 'రాజవంశ ఔన్నత్యానికి' ఏ మాత్రం ముప్పు వాటిల్లదు.

తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానాధీశ్వరులు తమ తొత్తులైన పెట్టుబడిదార్లు, పెద్ద భూస్వాముల ద్వారా మొత్తం కేరళ ప్రజలందరిమీద పెత్తనం సాగించడానికే కొచ్చిన్ మహారాజు సూచించిన ఐక్యకేరళ రాష్ట్ర నిర్మాణం ఉపయోగిస్తుంది. ఈ ప్లాను మహారాజాగారి ఒక్క బుర్రలోనుంచే ఊడిపడిందికాదు. తెరవెనక జరుగుతూఉన్న నాటకాన్నికూడా తెలుసుకోవాలి.

కౌన్సిల్లో మహారాజాగారి ప్రకటనను చదివింది దివాన్ సర్ జార్జి బోగ్ (ఆంగ్లేయుడు) అనే విషయం ముఖ్యంగా గుర్తించుకోవాలి,

బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్ర

నాలుగు సంవత్సరాలకుపూర్వం ఆనాటి మహారాజా ఒక కొచ్చిన్ పౌరుణ్ని దివానుగా ఉంచుకోవాలి అనుకున్నాడు. కాని పొలిటికల్ డిపార్టుమెంటు అందుకు అంగీకరించలేదు. డిక్సన్ అనే ఒక ఆంగ్లేయుణ్ని దివానుగా నియమించింది. తర్వాత డిక్సనుకు బ్రిటిష్ ఇండియాకు తప్పించినప్పుడు అతనిస్థానంలో ఇప్పుడున్న బోగ్‌ని పంపింది.

ఈనాడు ఆ యూరోపియన్ దివానే ఐక్యకేరళ రాష్ట్రనిర్మాణం మహారాజాగారి ఉద్దేశం అని ప్రకటిస్తున్నాడు. తన యిష్టం వచ్చిన దివాన్‌ని కూడా నియమించుకోడానికి అధికారంలేని మహారాజాకు స్వంత ఉద్దేశం అనేది వుందా?

ఓ సర్ జార్జిబోగ్ దొరా! మహారాజు పేరుమీద పొలిటికల్ డిపార్టుమెంటు ఉద్దేశాన్ని నీవు చాటుతున్నావు కేరళరాష్ట్రం విడివిడి భాగాలుగా ఉండడంవల్ల నీ యూరోపియన్ యజమానుల దోపిడికి కొంత ఆటంకంగా ఉంది. (కేరళలో మూడోవంతు (మలబారు) నేడు కాంగ్రెసు ప్రభుత్వం చేతుల్లోఉంది) అందువల్లనే ఐక్యకేరళ రాష్ట్ర నిర్మాణంఅనే కొత్తప్లానును తీసుకొచ్చావు. ఈవిధంగా కొచ్చిన్ హార్బరుని, టీ, రబ్బరు టెక్స్‌టైల్, పీచు, పెంకు, పరిశ్రమల్ని సురక్షితంగా బ్రిటిష్ పెట్టుబడిదారుల చేతుల్లో అట్టిపెట్టాలని చూస్తున్నావు.

నీ సహచరుడైన సర్ సి.పి. రామస్వామి అయ్యరు ఈ ప్లానును వ్యతిరేకిస్తున్నాడంటే ఇంకా అతను విల్లింగ్డన్ రోజుల్లోనే ఉన్నాడు.

క్రిప్సు - వేవెల్ యుగంలో ప్రవేశించలేదు. లేకపోతే ఎప్పుడో అంగీకరించి ఉండేవాడు.

... కేరళరాష్ట్ర నిర్మాణం జరగాలి

— కేరళ ప్రజలమైన మేమందరం ఐక్య కేరళ రాష్ట్రాన్ని కోరుతున్నాం. కాని రాజుల, మహారాజుల పెత్తనాన్ని మాత్రం అంగీకరించం. ప్రజాస్వామిక సూత్రంమీదనే ఆధారపడి కేరళరాష్ట్ర నిర్మాణం జరగాలి.

— ఈ రాజులు, మహారాజులు ప్రజా నిర్ణయానికి బద్ధులై ఉండాలి. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ రాజుల పరిపాలన ఫలితంగా ప్రజల జీవితం నానాటికి దుర్భర మైపోయినది. ఈ రాజ కుటుంబీకుల భవిష్యత్తును ప్రజలే నిర్ణయిస్తారు.

— మేము ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని బాధ్యతాయుత ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కాని పెట్టుబడిదారుల, జమీందారుల ఆధిపత్యాన్ని మేము కోరడంలేదు. వయోజన ఓటింగుతో ఓట్ల దామాషాప్రకారం ఎన్నుకోబడిన ఒక్క రాజ్యాంగసభే భావి కేరళరాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

★ ప్రతిష్ఠకోసం పాకులాడి వేలకొలది వ…

ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజా క్షేమానికి వి…

కాంగ్రెసు మం…

★ ——— సి. వి. …

ఆంధ్రరాష్ట్ర ప్రెస్ యూనియ…

"తిండి, గుడ్డ కావాలంటే కాంగ్రెసుకు ఓటివ్వండి." అని నినాదాలిచ్చారు. నీసల దగ్గర కాంగ్రెసువాదులు ఎల్లను రోజుల్లో, ఇక్కడనుండి ప్రజలు కాంగ్రెసుకు ఓటిచ్చారు. కాంగ్రెసు మంత్రివర్గము ఏర్పడింది. సభాని ప్రకారం సంస్థలాగాను తే పదవి గోకిపోయిన మొదటిరోజుల్లో "ప్రజల సేవలమునే, మేము ప్రజలందరికీ పార్టీ కతీతులు లేకుండా సదుపాయాలు చేస్తా"మన్నారు. శాసనసభయొక్క మొదటి సమావేశములోనే మంత్రుల జీతాలు రు 500/- లు నుంచి రు 1600/-లకు హెచ్చించారు. జీవిత పరిమాణము పెరిగింది కాబట్టి, మంత్రులకు ఇతర ఆదాయాలు లేవు కాబట్టి, యింటిగౌరవ లేకుండా పనిసాగించాలంటే జీతాలు ఎక్కువ చేయాలని వాదించారు. న్యాయమే. మన మంత్రులకు జీతాలు హెచ్చిస్తే, మనమే సంతోషిస్తాము. కాని మన దేశంలో మంత్రుల కంటె దుర్భర పరిస్థితుల్లో జీవితం గడుపుతున్న కష్టజీవులున్నారు. దినమంతా కష్టపడినా తిండిలేదు. కుటుంబభారముతో క్రుంగిపోతున్నారు.

స్కావెంజర్ల దుస్థితి

అందరికంటె నికృష్ట జీవితాన్ని గడుపుతున్న [illegible] పాలిటీ. పంచాయతీ బోర్డులలో పనిచేసే స్కావెంజర్లు, స్వీపర్లు, క్లీనర్లు, దుర్గంధము రోతా దినమలినము మట్టి, తుక్కు, చెడిపోయిన పదార్థములను కుటుంబాలతోసహా పట్టణాల ఆరోగ్యాన్ని కాపాడే వేలకొలదిగావున్న యీశ్రమజీవులు జీతాలు పెంచి తమ జీవిత పరిస్థితిని బాగుచేయమని అడిగారు. నిర్లక్ష్యముగా నిరాకరించి సమ్మెకు కారకులయ్యారు మన మంత్రులు. బాగులేకుండా తమకు మూడు రెట్లు జీతాలు పెంచుకొన్నారు కాని మునిసిపలు కార్మికుల జీతాలు పెంచమంటే "తొందర పడుతున్నా"రన్నారు. సమ్మె నోటీసు మామూలుగా 15 రోజులు కాకుండా నెల రోజు లిచ్చినా లెక్కచేయక సమ్మెకు కారకులయ్యారు. సమ్మెకు ముందు జరిపిన సంప్రదింపులన్నీ విఫలమయ్యాయి. ప్రభుత్వము అవలంబించిన మొండి పట్టుదల మూలంగా 18 దినాలనుంచి ముఖ్యంగా ఆంధ్రలో ప్రజలు, కార్మికులు సమ్మెమూలముగా బాధలు పడుతున్నారు. విశాఖపట్నం మొదలు మదరాసువరకు ముఖ్యప్రాంతాలన్నిటిలోనూ సమ్మె సాగుతూంది. స్థానిక అధికారులు తాత్కాలిక కోర్కెలు అంగీకరించినచోట మాత్రము సమ్మె అపుదల చేయబడింది.

కోర్కెలు న్యాయమైనవి

మునిసిపలు పనివారలకోర్కెలు విపరీతమా? వీరికిచ్చే జీతాలు 10, 15 సంవత్సరాలనుంచి మార్పులేకుండా ఉన్నాయి. ఎన్నో సార్లు జీతము ఎక్కువ చేస్తామని వాగ్దానము యివ్వడము మూలంగా యిచ్చిన సమ్మెనోటీసుల్ని తిరిగి ఉపసంహరించుకోవడము జరిగింది. బెజవాడ మున్సిపాలిటీ నోటీసును బట్టిచూస్తే గవర్నమెంటు జి. ఓ ప్రకారము వీరి జీతాలు రూ. 4 నుంచి రూ 12 వరకు మాత్రమే యివ్వాలన్నారు. అంతకంటె ఎక్కువ చేయడానికి అధికారములేదన్నారు. 20 సంవత్సరాలు పనిచేసిన వారికి కూడ రూ. 12 కు మించలేదు. కార్మికులు కోరిన వేతనము రోజుకి రూ. 1-0-0 మాత్రమే. వృద్ధులైతే రూల్సుఖచ్చితంగా అమలుపర్చి, పనినుంచి తీసివేస్తారు. వృద్ధాప్యములో జీవించడానికి సరియైన గ్రాట్యూటీ యివ్వటలేదు. జీవితమంతా మున్సిపాలిటీకి ధారపోసిన మీదట, ముసలితనంలో ఎవరిపై ఆధారపడతారు? మన స్థానిక, పురపాలకసంస్థల ఉద్దేశాన్ని బట్టి, తమకు దానిపూర్తియైతే యీ కార్మికులు జీవించ వలసిన అవసరము లేదన్న మాట. యుద్ధం వచ్చినప్పటినుంచి సరకుల ధరలు విపరీతంగా పెరుగుతుంటే ప్రభుత్వము లోపలే కరువు భత్యము నిర్ణయిస్తూ 1940 నుంచి నెలకు 1-0-0 మొదలుకొని రెండు సంవత్సరాలనుంచి మాత్రము 16-0-0 యిస్తోంది. రెండు సంవత్సరాల్లోనూ జీవిత పరిమాణము పెరిగినప్పటికి కరువుభత్యము పెంచలేదు. జీవితపరిమాణానికి అనుగుణ్యంగా కరువు భత్యం పెంపుదలగురించి కేంద్రప్రభుత్వము చేసినసూచనలే త్రోసివేయబడ్డాయి. కార్మికులు మాత్రము అదనంగా రు 6 లు కరువుభత్యము మాత్రము కోరారు. సెలవులు, ప్రావిడెంటు ఫండు మొదలగు గవర్నమెంటు పనివారలకు అమలులోఉన్న యితర సాధారణ కోర్కెలు కార్మికులు కోరితే. [illegible] మూకఘాతుకం [illegible]చారు.

కార్మికులు జబ్బులకు బలి!

యుద్ధం మూలంగా జీవితపరిస్థితినుబట్టి చాలపట్టణాల్లో అంటు వ్యాధులు హెచ్చవుతున్నాయి. కలరాలు మహమ్మారిలు కూడ అక్కడక్కడ పొడసూపుతున్నాయి. పనిలో సరియగు రక్షణలేకపోవడం మూలంగా విసర్జించిన మలినపదార్థాలతో [illegible] చాల కార్మికుల కుటుంబాలు యీజబ్బులకు ఆహుతి అవుతున్నారు. అంటువ్యాధులతో బాధపడని కార్మికులు బహుఅరుదు. క్షయ, ఉబ్బసము, కుష్టు, చర్మరోగాలు ఈకార్మికులను ఎల్లప్పుడూ పీడిస్తాయి. చావు సంఖ్య ఎక్కువగా ఉండడము మూలంగా వీరి కుటుంబాలు పెరుగుటలేదు. అందుచేతనే వారి దుర్భర జీవితాన్ని చూస్తున్న ప్రజలు "ఈ కార్మికుల కెంత జీతమిచ్చినా ఋణము తీరదు" అంటారు. కాని మన స్థానిక పురపాలక సంస్థలు, కాంగ్రెసు పెద్దలు వీరిని గురించి మరచిపోయారు. లేకపోతే సమ్మె పరిస్థితులు రానిస్తారా?

లోకలుబోర్డుల అరాచకం

మన ఆంధ్రలో మున్సిపాలిటీల, పంచాయితీ బోర్డుల పరిస్థితులు వేరే చెప్పనక్కరలేదు. చాలచోట్ల ఈబోర్డులు బాధ్యతలేని నామినేటెడ్ సభ్యులతో నిండివున్నాయి. ప్రజల సొత్తు సక్రమంగా వినియోగింప బడటంలేదు. లంచగొండుల, స్వార్థపరుల చేతుల్లో పడి పట్టణారోగ్యము నానాటికి పాడవుతూంది. అరాచక పరిపాలన సాగుతూంది. ఎడ్వైజర్ల సాంప్రదాయం పురపాలకసంస్థల్లో యింకా సాగుతూనేవుంది. ఇటువంటి స్వార్థపరులు కార్మికుల పరిస్థితుల్ని బాగుచేస్తారా? రావు సాహెబులతోనూ, దొంగ వ్యాపారులతోను, జస్టిసుపార్టీ గులాములతోనూ కూడిన ఈ సంస్థలు పేద కార్మికులపై జరిపే అక్రమ చర్యలను మన కాంగ్రెసు మంత్రులు సహితము బలపరుస్తున్నారంటే కాంగ్రెసు మంత్రు లెంత గుడ్డితనంగా ప్రవర్తిస్తున్నారో తేటతెల్లమవుతుంది

బెజవాడ జనాభా తీసుకుంటే యుద్ధానికి పూర్వముకంటే నేడు రెట్టింపు పెరిగింది. 1,40,000 ప్రజలకు 600 మంది మ్యునిసిపల్ పనివారలు మాత్రము పని చేయాలి. కార్మికుల సంఖ్య మాత్రము పెరగలేదు. మొత్తము 74 మైళ్ళ రోడ్లు వగైరా తుడవాలి. యుద్ధానికి పూర్వము 6 లక్షల ఆదాయమైతే నేడు 13½ లక్షల ఆదాయం ప్రజల నుండి తీసుకుంటున్నారు.

ఈడబ్బు ఏంచేస్తున్నారు? ప్రజలకు వుపయోగిస్తున్నారాఅంటే లేదు. పట్టణారోగ్యము బొత్తిగా చెడిపోయింది. యుద్ధానికి పూర్వము కంటె ఎక్కువ మురికి కాల్వలతో, దోమలతో, జబ్బులతో. సరియైన రోడ్లులేక, లైటింగ్ సరిగాలేక, పాకీపనులు సక్రమంగా నడవక, ఆస్పత్రులలో మందులు చాలక, ప్రజలు ఎన్నోపాట్లు పడుతున్నారు. మున్సిపల్ కంట్రాక్టర్లు మాత్రము మేడలు కట్టిస్తున్నారు. ఎక్కువభాగం పన్నులు పేదల దగ్గరనుంచి వసూలుచేస్తున్నా సదుపాయాలు మాత్రం పేదలకులేవు. ధనికులకు. పేదలకు ఒకేరకపు పన్నులు, యుద్ధం ధర్మమా అంటూ మున్సిపాలిటీలలో కౌన్సిలర్లుగా నామినేటు చేయించుకొని ధనికులు తమ వర్గముయొక్క హక్కులు కాపాడుకొంటున్నారు. ఇదీ ప్రతిచోటావున్నపరిస్థితి

ప్రజలడబ్బు దుర్వినియోగము

డబ్బు ఎలా ఖర్చుపెడుతున్నారో మచ్చుకు బెజవాడ విషయం తీసుకుచూద్దాం. 1943-44 సంవత్సరంలో బడ్జెటు ఖర్చుక్రింద కమీషనరు వగైరా జీతాలకు రూ 42,000 అంచనావేసి, అసలు రు 45,000 లక్ష ఖర్చు చేసారు. అదే సంవత్సరములో పట్టణ ఆరోగ్యానికి రూ 18,000 అంచనావేసి, రూ 5,600 మాత్రమే ఖర్చుపెట్టారు. 49 వేలమంది ప్రజల ఆరోగ్యము ఎలా పాడైయినా నిర్లక్ష్యంచేసి ఉన్నతోద్యోగుల సదుపాయాలుమాత్రం పూర్తిగా కాపాడారు. సర్వసాధారణంగా మున్సిపాలిటీల సిద్ధాంతము ప్రజల సొత్తుతో. కంట్రాక్టర్ల, ఉద్యోగుల, కౌన్సిలర్ల సదుపాయాలు కాపాడుకోడమే. మున్సిపలు కార్మికునికి రూ 16 కరువుభత్యం యిస్తే హెల్తు ఆఫీసరుకు రూ 160 కరువుభత్యము. నెలకు కొన్నివందలు [illegible] కొనే హెల్తు ఆఫీసరుకు పాపము కరువుబాధ ఎక్కువగా వుంటుంది కాబట్టి మున్సిపాలిటీ ప్రజలసొత్తును దానంచేస్తోంది. కాని మున్సిపలు కార్మికులు మాత్రము కరువుభత్యము రు. 8/- ఎక్కువచేయమంటే, డబ్బులేదని సాకులు. అధికారులేమో ప్రజలపై పన్ను వేస్తామని బెదరింపులు. ఈవ్యాసంలో స్థానికసంస్థలు ప్రజలసొత్తు యేవిధంగా దుర్వినియోగము చేస[illegible] వివరాలు సాధ్య[illegible] కులు [illegible] గాబట్టి[illegible] అరాచకపరిపాలన [illegible] పట్టణ ప్రజల [illegible] అభివృద్ధిచేసే పోరాటాన్ని [illegible] న్నారన్న సంగతి పట్టణ ప్రజలు తెలుసుకోవాల్సి వుంది.

పరిష్కారానికి విరోధులు

కాని బాధ్యతలేని ప్రభుత్వాధికారులు పట్టణవ[illegible] పన్నాగమేమిటి? సమ్మెకు తాము కారకులై యింకా తీవ్రపరిస్తే ప్రజలే నష్టపోతారు. కార్మికులను ప్రజలను విడదీసి దుష్ప్రచారము. అసత్య ప్రచారము సాగించవలెనన్న[illegible] నేషనలు వార్ ఫ్రంటు ప్రచారకులతోనూ సంకుచిత కాంగ్రెసు వాదులతోనూ అట్టి ప్రచారం సాగిస్తున్నారు. నామినేటెడ్ సభ్యులతో. బ్రిటిష్ పాలకుల తొత్తులతో కూడిన ఈసంస్థలకు కార్మికుల కోర్కెలు విపరీతంగా కనబడతాయి. పరిష్కార మార్గము కాదు. వీరికి కావలసింది. ఈ సమ్మెలో తమ

మున్సిపల్ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాజమండ్రి యువజన కాంగ్రెస్ చేసిన దారుణాలు



యువజన కాంగ్రెస్‌వారి "ప్రజాసేవకు" గురియైన మున్సిపల్ [illegible]లు.





యువజన కాంగ్రెస్‌వారిచే విధ్వంసం చేయబడిన ఇత్తడి కార్మికసంఘ కార్యాలయం

…న్సిపల్ కార్మికుల పొట్ట కొట్టకండి ★

…యోగించాలిగాని బెదరిస్తే సమ్మెలు పోవు

…లకు విజ్ఞప్తి

…రావు ——— ★

…న్సిల్ అధ్యక్షులు

…వృద్ధిచేసే … సంగతి … వుంది. …లు … పన్నిన … కారకులై … నష్టపోతారు. … దుష్ప్రచా… …లెనన్న … లతోనూ … అట్టి … టులతో … కోర్కెలు … మార్గము … మెలో తమ

…కొంత అభివృద్ధిచేసుకోవాలని ప్రయత్నము. ఈ సమ్మెమూలంగా ప్రజలసొత్తు దొంగకూలీలకు యితరులకు విరివిగా ఖర్చుపెట్టే అవకాశము పొందడానికే వారి ఎత్తులు. కార్మికులకు దినానికి 1-0-0 యిచ్చుటకు నిరాకరిస్తున్నారుకాని. పోటీ దొంగకూలీలకు దినానికి రు 2-0-0 నుంచి 3-0-0 వరకు ఖర్చుచేస్తున్నారు. వీరికి కల్లు, సారాయికి ఖర్చుపెట్టడమే కాకుండా వీరి పోషణకు వెతనాలు సాగించేవారికి బత్తెములకు ప్రజలసొత్తు వృధాచేస్తున్నారు. న్యాయమైన కోర్కెలు తీర్చడానికి ఎన్నుకుంటా[illegible] అందరికి అంగీకారమైన ప్రజల నే నెంతో సంతోషిస్తాను. యీనడ[illegible] [illegible] ప్రజా ఆరోగ్యానికి తీవ్రనష్టము కలుగజేస్తున్నారు.

ఇంకా నీచకృత్యాలకు దిగారు. పోలీసుల సహాయముతో కార్మికులను యిండ్లనుంచి తరుముటకు ప్రయత్నాలు సాగించారు. రేషనింగు బియ్యము యివ్వమని బెదరించారు. కార్మికులను అన్నివిధాల భీభత్స పెట్టుటకు ప్రయత్నాలుచేశారు. కానీ ఈ [illegible] పోరాటంలో కార్మికులు స్త్రీలు, పిల్లలు, అద్భుతమైనధైర్యసాహసాలతో విరోధులు చేసే మోసాలను ధైర్యంతో ఎదుర్కొన్నారు.

ఇంతటితోఆగకుండా పోలీసులు లాఠీలు విరివిగా ఉపయోగించారు. మొదట పోటీగా తెచ్చిన అమాయకపు దూరప్రాంతపు యానాదులు సెటిల్మెంటులో ఉంచిన సి. టి. యాష్టవారలు, విశాఖలో బైటపైదీలు తాము ఎందుకు ఉపయోగిస్తున్నారో తెలిసిన పిదట పనిచేయమంటే పోలీసులు వీరిని కొట్టుట, బెదరించుట మొదలుపెట్టారు. పికెటింగు జరిపేచోట్ల పోలీసులు స్త్రీలను, పురుషులను లాఠీలతో బాదుతున్నారు. స్త్రీలు సహితము పోలీసులకు వెరువక తగిన పాఠము చెప్పుటకు ముందుకు వస్తున్నారు. కాంగ్రెసు మంత్రివర్గము నిస్సిగ్గుగా కార్మికులను లొంగదీయుటకు నిశ్చయము యిందంతే ఎంత అవినీతికి దిగజారుతూవుందో దేశానికి వెల్లడిఅవుతుంది. ప్రకాశంపంతులు కార్మిక సంఘాలను గుర్తిచెదరి[illegible] చేస్తున్నారు. డేనియల్ థామస్ బెజవాడ పోలీసులను దౌర్జన్యము సలపమని సలహా యిచ్చారు. అప్పుడే కాంగ్రెసు మంత్రివర్గము కార్మికుల కెటువంటి సౌకర్యాలు కలుగచేస్తుందోనని బెంగలతోబయటపడుతూ వుంది. నీచప్రచారంపై ఆధారపడిచే యీ కోరకే యితర ప్రజాసామాన్యాన్నంతా కూడ దెబ్బతీస్తుందన్న సంగతి గుర్తించాలి. ఎవరిప్రాపకానికై కాంగ్రెసు మంత్రివర్గము పాకులాడుతుందో కార్మికులను బెదరించ దము. [illegible] వ్యతిరేకతను చెప్ప[illegible] దారితీస్తుందో, అది [illegible] కాంగ్రెసు [illegible] స్తున్నారో చూద్దాము.

కాంగ్రెసు వాదులు దొంగ కూలీలా!

ఆంధ్రలో అన్నిచోట్ల సమ్మెను భగ్నము చేయడానికి "ప్రజా సేవ" పేరులో దొంగ కూలీలవలె కాంగ్రెసు వాదులు చేస్తున్నారు, ప్రజలను మోసగించడానికి, వారు సమ్మెకువ్యతిరేకముగా ప్రవర్తించడము మూలంగా పట్టణ ఆరోగ్యాలకు [illegible]. సమ్మెదారులను రెచ్చగొట్టి, పోలీసుల సహాయముతో నిర్బంధ విధానము యింకా సాగించాలనే వీరి ఎత్తు. నేడు కాంగ్రెసువాదులకు నిర్మాణ కార్యక్రమం పేదల పొట్టకొట్టడంక్రింద మారింది. వారికి నిజమైన సేవచేయాలని కోరికుంటే యిన్నాళ్ళుగా పట్టణాల్లో మురికి కాల్వలు, తుక్కు, మురికి కుంటలు పరిశుభ్రం చేయాలనేదృష్టి ఎందుకు లేకపోయింది? ఆహ్వానిత కార్మికులు తమ హక్కులకై సమ్మెచేస్తుంటే వారి హక్కులను బలిపెట్టి, తమ కాంగ్రెసు నాయకులపై భక్తిచెప్పి, [illegible] సహాయపడే దానికి బదులుగా సమ్మెదారులను రెచ్చగొట్ట దానికి దొంగకూలీలవలె సమ్మెను భగ్నపర్చుతూ పోలీసులు, అధికారులు, మంత్రుల మెప్పును పొందాలని ప్రయత్నించడం చాల నీచమైనపని. ప్రజానీకమంతా యిటువంటి మోసపు కృత్యాలను పూర్తిగా నిరసిస్తుంది. సమ్మెదారులు దొంగకూలీలకైనా నచ్చచెప్పి ఒకరిపొట్ట నొకరు కొట్టరాదని చెప్పగలుగుతున్నారు కాని. యీ కాంగ్రెసు దేశభక్తులకు, సమ్మె విచ్ఛిన్నకారులకు మాత్రము చెప్పుట సాధ్యముకాదు.

ప్రభుత్వ నిస్తబ్ధత

మునిసిపలు కార్మికులను ఎదుర్కొనుటకు కాంగ్రెసు ప్రభుత్వము ఎన్నికుట్రలనుపన్నుతోంది, [illegible] కన్సిలియేషన్ [illegible] కుండా, సమ్మె పరిష్కారానికి తాత్కాలిక షరతులను అంగీకరించకుండా, నెలరోజులలో ఒకబోర్డు తయారుచేయమంది. బాగుచేసి కార్మికుల కోర్కెలు వాయిదావేయవలెనని తప్ప వేరువుద్దేశము కనబడుటలేదు. ప్రతిష్ఠ కొరకు ప్రాకులాడుతూ సమ్మెపరిష్కారానికి యూనియను ప్రతినిధులతో సక్రమమగు సంభాషణలు జరపక, దొంకతిరుగుమార్గాలు అవలంబిస్తోంది. కన్సిలియేషనుబోర్డు వచ్చి ఏమి చేసింది? అయ్యగారేం చేస్తున్నారయ్యా అంటే చేసిన తప్పులు దిద్దుకొంటున్నారన్నట్లుగా వుంది. కన్సిలియేషనుబోర్డు వృధా అని ప్రభుత్వము కండ్లు తెరచి యిప్పుడు కాబినెట్ కమిటీ యే షరతులను గురించి విచారించాలని పూనుకొంటోంది. కన్సిలియేషనుబోర్డును బెజవాడకువచ్చి లాఠీ చార్జీలు జరిపి 88 గురు కార్మికులను అరెస్టు చేసినా మాట్లాడలేదు. ఇదీ కన్సిలియేషను కార్యక్రమము.

అగస్టు 21, 22 తేదీలలో కాబినెట్ సబ్ కమిటీ మున్సిపల్ పనివారల జీతాలగురించి విచారణ జరుపుతుందని ఒక పక్క చెబుతూనే మరొకపక్క మదరాసులో కార్మికులపై పోలీసులు లాఠీల ప్రయోగించి 150 ని గాయపరచి ఒక కార్మిక స్త్రీని లాఠీతో చావగొట్టారు. ప్రకాశంపంతులు శాసనసభలో "సమ్మెలను అణచివేస్తాను" అని గర్జించిన దానికి ప్రథమ కబళంగా కార్మిక స్త్రీ బలి అయింది.

కన్సిలియేషను బోర్డు విచారణకు నెల రోజులు వృధా కాలయాపన అన్న విషయము దిగమ్రింగి ప్రభుత్వము కాబినెట్ సభ సమావేశానికి మొదలుపెట్టింది. ప్రజలకు ఇబ్బంది కాకుండా తాత్కాలిక సౌకర్యములను కలుగచేసి, అవార్డు త్వరితం చేస్తామని వాగ్దానంచేస్తే సమ్మె ఆపుచేయ వచ్చునని యూనియను ఇచ్చిన సలహాకు సమాధానం లేదు. దానినిబట్టి సమ్మె పొడిగించాలని ప్రభుత్వమే ఉద్దేశిస్తున్నట్లు వెల్లడిఅవుతుంది. అయినా ఇప్పటి వార్తనుబట్టి కాబినెట్ సబ్ కమిటీ మీటింగులో తాత్కాలికంగా వేతనం హెచ్చించుటకు అంగీకరించినట్లు వార్త తెలుపుతూ, సమ్మె అపుదల చేస్తేగాని ఈ తాత్కాలిక హెచ్చింపు వెల్లడి చేయమని మంత్రులు ప్రతిష్ఠకు ప్రాకులాడుతున్నారు. పేద ప్రజలతోనా మంత్రులపోటీ.

ప్రకాశంపంతులు [illegible] పదవిలోకి పోయింతెందుకు? ప్రజల సేవకా లేక [illegible] కార్మిక శక్తిని అణగద్రొక్కడానికా? లేక ఎడ్వైజర్ల సాంప్రదాయాన్ని నిలబెట్టడానికా? సమ్మెలు కాంగ్రెసు ప్రభుత్వాన్ని ప్రతిఘటించ చేయాలనే వుద్దేశంతో సాగిస్తున్నారంటున్నారు. ఇది వెర్రిభ్రమ. ప్రజల క్షేమము కోరితే సమ్మెలులేకుండా కార్మికులకు జీవిత సౌకర్యాలు కల్గించాలి. సమ్మెలు తీవ్రము కాకుండా హక్కులను తక్షణమే గుర్తించి అమలుపర్చాలి. సమ్మెలు ప్రకాశంపంతులు కొరకుగాని కాంగ్రెసు మంత్రివర్గము కొరకుగాని వచ్చినవికావు. ఆర్థిక సంక్షోభం మూలంగా సమ్మె వాతావరణం ఏర్పడుతోందని కాంగ్రెసు అధ్యక్షుడు నెహ్రూ పండితుడే ఒప్పుకున్నాడు.

ఒకమూల లక్షలకొలది లాభాలు సంపాదిస్తూ అధిక లాభాలతో మురుగుతూ పెట్టుబడి దారులు కార్మికుల కొనుగోలు శక్తిని పోగొట్టడంమూలంగా సమ్మె వాతావరణం ఏర్పడుతోంది, అందుచేత ప్రజామంత్రివర్గము [illegible] ప్రధాన కర్తవ్యము [illegible] దాడే మార్గాలు నిర్ణయించడమైవుంది. కాని మన రాష్ట్ర మంత్రివర్గములా చేయటంలేదు. మొదటి శాసనసభ సమావేశములో తమ జీతాలు హెచ్చించుకొన్నారు. ప్రజలకు రేషనింగు బియ్యము రెండు ఔన్సులు తగ్గించారు. జరుగుచున్న శాసనసభ సమావేశములో పేదలను కొట్టి ధనికులకు లాభము కలుగజేసే బడ్జెటును ప్రతిపాదిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పేద ప్రజల శ్రేయస్సు ఎట్లా కాపాడతారు?

ప్రజలకు మేలుచేస్తేనే కాంగ్రెసు ప్రతిష్ఠ

ఇప్పటికైనా కాంగ్రెసు మంత్రులు తమ పాత భావాలను వదలి కష్టజీవుల హక్కులను కాపాడాలి. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక ఏమైంది? మూడునెలల్లోనే మంత్రులు ఎన్నికలప్రణాళిక మరచిపోయారా? కార్పొరేషను, మునిసిపల్ పనివారల సమ్మె కాంగ్రెసు మంత్రివర్గానికి అగ్ని పరీక్ష అయింది. నిర్బంధ విధానము, బెదరింపులు మాని కార్మికుల న్యాయమగు కోర్కెలన్నీ అంగీకరించి ఎట్టిషరతులు లేకుండా అందరినీ పనుల్లోకి తీసుకోవాలి. సమ్మెదినాలకు జీతాలివ్వాలి. కార్మిక నాయకులపై కేసులన్నీ రద్దుచేయాలి. శిక్షల రద్దుచేసి కార్మికులను విడిపించాలి. నిర్బంధాలకు కారకులైన పోలీసులపైనా, అధికారులపైనా తీవ్రచర్య తీసుకోవాలి. కార్మిక సంఘాలను గుర్తించాలి.

'క్విట్ ఇండియా'

సుంకర సత్యనారాయణ

ఓడ ఎక్కినీ లండన్ పట్నం
నేడే పో పోరా,
పాటిలేదు నీ వాగ్దానాలకు
మూట గట్టవేరా ఓడ॥

సాగనేల నిప్పుచ్చి వేరమీ
చావు బ్రతుకు పోరాటంలో,
రక్తమోడ్చి స్వాతంత్ర్యం తేవలె
రాదుర రాజీ బేరంతో ఓడ॥

కాలువ గట్టైను నెత్తురు 'జలియన్
వాలా బాగ్' న ఒకనాడు,
మరచిపెట్లు కాశ్మీరున జేసిన
మారణహోమం ఈ నాడు ? ఓడ॥


కొల్లగొట్టి మా ఇల్లు పూర్తిగా
గుల్లజేసి పారేశావు,
కార్మిక కర్షక హృదయ పీఠముల
కరకు కత్తులను గుచ్చావు ఓడ॥

గుటకలు మింగుచు మా రక్తంబును
గటగట గటగట తాగావు,
దాగిన నెత్తురు కక్కే రోజులు
దాపురించె [illegible]

నాయకులంతా తలలువంచి, ఏ
సాయము జేయక జారినను,
వీరులు ఈ ప్రజలాగరు, పొంగరు
పోరాటంబున మావెవరు ఓడ॥

ప్రజాద్రోహులీ మహారాజులకు
పోయేకాలం వచ్చింది
నీ యీ సేవవు కావలి పక్కాలి
నీతో తీసుకు పో పోరా

ఓడఎక్కి నీ లండను పట్నం
నేడే, నేడే, పో పోరా॥



గ్రంథావలోకనం

అరుణ రేఖలు

గేయ సంపుటం; రచయిత తెన్నేటి సూరిగారు, మహోదయ ప్రచురణలు.

పుస్తకాలకు: దాశేశ్యామ్ ఏ జ న్సీ స్
గవర్నరుపేట - బెజవాడ

అని వ్రాయాలి. వెల 10 అణాలు.

తెన్నేటి సూరిగారు అభ్యుదయ కవి మొదటి గేయంలో తమ ఆశయాన్ని వారిలా చెప్పుతున్నారు.

"తరుణారుణ ప్రభా తరళరేఖను నేను,
తొలిసంజ ఉషస్సులో వెలుగులందించాను.
అంధకారముదీరి అవతరించాను
శిఖరేఖనై దిశల తేజరిల్లాను..."
"మృతజీవులెల్లాని బ్రతుకు జేశాను
చైతన్యమూర్తినై జీవమిచ్చాను
విప్లవోద్వేలతరళ వీరగీతికను
విశ్వకార్మికుల ప్రాణోచ్ఛ్వాసమేను..."
"మానవ స్వాతంత్ర్య 'మాగ్నకార్టా'పైన
రక్తాక్షరములతో వ్రాలుచేసేశాను...."

రచయిత ఆశయం గొప్పది. ఈ 'అరుణ రేఖలు' చదివితే సూరిగారు కృతకృత్యు లయ్యారనిపిస్తుంది. వారిని హృదయ పూర్వకంగా అభినందించాలని అనిపించు తుంది.

[illegible] హృదయాన్ని ద్రవింప జేస్తుంది. 'కన్నీటి కాలువ' అనే గేయంలో వాపోతుం టారో చూడండి:

"దిక్కులేని జాతి తెలుగుల్ల జాతి,
దిక్కులేని పశువు తెలుగుల్ల పశువు,
కన్నీటి కాల్వలో కాలుపెట్టినది ..."

'మాతృగీతి' అనే పాటలో సూరిగారు తెలుగుతల్లికి ఎలా స్వాగతమిచ్చారో వినండి:

"తల్లిరానేవచ్చె, తడవాయె రాకంపు:
చల్లగా మన తెలుగుతల్లి రానేవచ్చె-
ప్రపంచమిర్లి జయగీతి పాడండి పృథివీతి
ముక్కోటి తెలుగుల్లు మొరయండి
జయగీతి..."

కులమత భేదాలు మాని ఐకమత్యంతో వుండి తల్లికి సంతోషం కూర్చుదామని ఎలా చాటుతున్నారో చూడండి:

"కులములని మతములని కూటికా!
గుడ్డకా!
చిలిని తగవుల రేపు పలుకులేలా:
ముర్ఖ మాటలు మీరు మానండిరా,
అమ్మవింటే కోప పడుతుందిరా...
అంటరాదని యొకరు, అధికుడని
మరి యొకరు
గొంతుల్లు కోసుకుంటారా!—
తల్లికండరు కడ్డి లొంకుచేసురా!
తల్లివింటే కోప పడుతుందిరా:
"యుగయుగాలుగ వీరయోధులనె కన్నచిర
తల్లిదయనొక యింత తలచండిరా:
పారతంత్ర్యపు బ్రతుకు బ్రతుకనేలా!
స్వాతంత్ర్య యోధులై సాగండిరా!!!

'తెలు గుర్రం' అనే పాటలో కార్మికలను రచయిత యిలా ఉద్బోధించారు:

"కోటిచేతులు చాచి, కోటిగొంతులు మొరసి
కంచుగుంటలు పగుల, గర్జించగా లేచి,
ముక్కోటి దేవతల మూపుల్లు కంపిల్ల
కూలిమాటనగండిరా! అన్నాలు చాలవని
చెప్పండిరా!"

'క్విట్ ఇండియా' అనే పాటలో తెల్ల వాళ్ళను యిలా హెచ్చరింపుచున్నారు:

"తెల్లదొరా! [illegible]
మాయదారి మల్లెదొరా [illegible]
ఇల్లువిడి [illegible] యోగమ్
కొల్లగొట్టువేళ దాటెనోయి!
ఓ మాయదారి మల్లెదొంగా!
ఇంటివారు మేలుకొన్నారోయి!"

'పరవప్లి' అనే గేయంలో రాయబారు లుగా వచ్చిన మంత్రిత్రయాన్ని చూపుతూ భారత ప్రజలను యిలా మేల్కొలుపు తున్నారు:

"మేలుగాళ్ళం: రూ వందోయీ! కలని
మాటున్న పులులపై దూకండి....
హావలమాటుల పులులు పొంచి తాడాడేను
కన్నేసి పనిగట్టి మసలాలి!
తిన్నగా గురిచూసి కొట్టాలి!"

అంటున్నారు. 'అస్త్ర సన్యాసం' అనే పాటలో మన నాయకమ్మన్యులను యిలా హెచ్చరించుతున్నారు:

"అస్త్ర సన్యాసముల అప్పుడే నటవోయి:
మున్ను గడచినలాగు, తెచ్చిలోకున్నావు..
సామ్రాజ్యవాదంబు వచ్చిరోపకెవేసు,
ధనివాద పిశాది తలలు తెగనైలేదు
కత్తులకుగో! క్రొత్త సాములేస్తున్నాడు—
చిచ్చుల్ల పిడుగులా వచ్చి పడ్తున్నాడు—
కన్నుమూయకు తమ్ముడా:
మున్ముందె.
కత్తిమూయర తమ్ముడా...."

ఇలాంటివే అనేక పాటలు ఉత్సాహాన్ని పురిగొల్పేవి వున్నాయి. రచయిత ప్రస్తుతం మన ప్రజల దీనావస్థను చూస్తున్నారు. వారిలో రేగుతున్న విప్లవాగ్నులను గమనించుచున్నారు. చైతన్యం పొందిన ప్రజా శక్తులు సాధించనున్న స్వర్ణమయ భవిష్యత్తులో వారికి సంపూర్ణ విశ్వాసముంది. అనంగతి 'మహోదయం' అనే పెద్ద గేయములో సూరిగారు తేటతెల్లం చేసికొన్నారు. ఇప్పటికే చాల పొడుగయింది కాబట్టి ఇంకా ఉదాహరణలు యివ్వలేక పోతున్నాను. ఒక మాటలో చెప్పాలంటే—సూరిగారి 'అరుణ రేఖలు' ఆంధ్రులందరూ చదివి ఆనందించ దగిన, పాడి ఉత్సాహంపొందదగిన,పాటలు. అభ్యుదయం కోరేవారందరూ ఆదరించదగిన పుస్తకం.

ఆకాశదీపం

ప్రకాశకులు.
విశ్వసాహిత్య [illegible]మండలి,
బెజవాడ.

[illegible]కేలు. వెల ముప్పావులా.

దీనిలో 'ఆకాశ దీపం', 'అమ్మా!', 'ఉన్మాదిని', 'మాపాయి', 'విశ్వాస' అను ఐదు కథలున్నాయి. ఇవి సుప్రసిద్ధ హిందీ రచయితలైన జయశంకరప్రసాద్, పాండేయ బేచన శర్మ, చండీ ప్రసాద్, పరిపూర్ణానంద వర్మ, వగైరాగార్లు వ్రాసినవి. వేమూరి అంజనేయశర్మగారు అనువదించారు.

'అమ్మా!' అను కథలో విప్లవోద్యమంలో పాల్గొని ఉరికంబ మెక్కిన యువకుని తల్లి వహించిన చిత్రించబడింది. ఆ కుటుంబానికి అప్తుడైన జమీందారుని మనోభావాలు, విప్లవకారుని కుటుంబంతో తనకు సంబంధం వుందని తెలిస్తే, ఏమి కొంపమునుగుతుందో అనే భయం వాస్తవికంగా చిత్రించబడ్డాయి.

'ఉన్మాదిని' ఒక బ్రాహ్మణుడైన వ్యభిచారి అయిన భర్తవల్ల భార్యపడే అవస్థలను తెలిపే కథ; రోగిష్ఠి బిడ్డను రక్షించడానికి ఆమె తావ శ్రయాన్ని చక్కగా నిరూపించుతుంది. ఒక షోకిల్లా ఆమెను లొంగదీయడానికి ప్రయత్నాలు చేస్తాడు. ఆమె అవస్థ చూశాక హృదయం కరిగి పశ్చాత్తాప పడతాడు. కాని బిడ్డ మరణించుతుంది; తల్లి ఉన్మాదినియై నదీ గర్భంలో కలిసిపోతుంది.

'మాపాయి' అను కథలో హిందూ షాహుకారు, సంతర్పణచేసి మాపాయి దక్షిణ ఇస్తాడు. ముస్తఫా అనే ముస్లిం జీవకుర్రాడు ఆ సంతర్పణకు వెళ్ళినందున దేవాలయం మైల పడిందని హిందూ ప్రజలను ఆ వీధపైకి రెచ్చగొడుతారు. ఆ గుంపు అతని ప్రాణాలు తీస్తారు. ముస్తఫా తల్లి ఆ హిందూ షాహుకారు తన మానం, ధనం హరించిన ద్రోహి అని గ్రహించుతుంది. ఆమె రెచ్చిన జనాన్ని "నాయనలారా! బిచ్చగాళ్ళకు మతాలులేవు. మనందరికి ఒకటేమతం. అదే జీవతనం, దాధే మన జన్మభూమి" అని హెచ్చరించు తుంది.

పైమూడూ చక్కని కథలు. అనువాదం చక్కగా నడిచింది. అనువాదకులు "ప్రవచము స్వార్థాంధం" లాంటి ప్రయోగాలు రాకుండా చూడడం అవసరం. "జిజ్ఞాస లాంటికథలు అనువదించడం వృధాశ్రమ" అనుకుంటాను.

— "చంద్రం"

బాలబాలికలకు

మనదేశం

ప్రియమైన అబ్బాయిలూ, అమ్మాయిలూ!

చాలామంది గుంపులు గుంపులుగా బయలేరి జెండాలు పుచ్చుకుని 'స్వతంత్ర భారత్‌కి జై' అని అంటారు. నువ్వు చాలా సార్లు అవిలాపు వినేవుంటావు. 'జై'అన్నప్పు డెల్లానీకు ఏదో చెప్పలేని ఆనందమూ, ఉత్సాహమూ కలుగుతుంది కదూ? ఎందుకని?

అయితే - విను. మనదిచాలా పెద్దదేశం. ఇంత దేశంకూడా ఎవరికిందనో పడివుంది. వాళ్ళకింద మనం పడివుండడంవల్ల ఎన్నో కష్టాలు వస్తున్నాయి. చూడు. మన పల్లె టూళ్ళ రోడ్లన్నీ మోకాలిలోతు బురదలో పిండివుంటాయి. లేపోతే రాళ్ళు రప్పల్తో ఎత్తుపల్లాలుగావుంటాయి ఇళ్ళన్నీ పాగ చూరి నల్లగా ఏడుస్తాయి. గోడలు సున్నం లేక మాసికలు పడివుంటై.

చదువుకుందామంటే స్కూళ్ళు వుండవు. కట్టుకోడానికి బట్టలులేవు. మన నాన్నలు అన్నలు మనం మంచంమీదనుంచి లేవక ముందే పొలం వెళ్లిపోతారు. తిరిగి రాత్రికి మనం నిదరపోయాకవస్తారు పండగనాడు కూడా మనతో ముచ్చటగా మాటాడాలన్న తీరికవుండదు ఇవన్నీ నీకు తెలుసుగా! ఇంతకష్టపడి పండిస్తే సంక్రాంతిపండగనాడు కూడా మనఇంటో కావలసినంత ధాన్యం వుండదు. ఇలా చెప్పుకుపోతే చేటభారత మవుతుంది .... ఇన్ని కష్టాలు ఎందువల్ల?

మనంవున్న ఈ పెద్దదేశం మనకిందలేదు. అలాగాకుండా ఈ దేశం మనంకిందనే వుంటే ఎలా వుంటుందనుకుంటావు?

పైనరాసిన కష్టాలు ఏమీవుండవు అమ్మా, నాన్నా మనకోసం తీరిగ్గా పాటుబడతారు. చక్కనిపాఠశాలలు, పుస్తకాలు వుంటాయి. హాషారుగా ఆడుకోడానికి ఎన్నో ఆటస్థలా లుంటాయి. మనవూళ్ళు ఇలాకాకుండా ఎంతో అందంగా శుభ్రంగా వుంటాయి. ఇప్పటిలాగా మున్సబులు, కరణాలు. పోలీసులు మనల్ని పీకించరు. వాళ్ళని చూచి మన పెద్దవాళ్ళు ఇప్పటిలాగా దాక్కోరు .... ఇలా ఎన్నో సుఖాలు కలుగుతాయి.... తెలిసిందా?

మనం ప్రతివాళ్ళమూ ఇవన్నీ కోరుతాం. ఇవన్నీ కావాలంటే మనదేశాన్ని మనమే ఏలు కోవాలి. మనల్ని ఏలుతున్నవారు మనదేశం నుంచి వెళ్ళిపోవాలంటే నీవూ మేమూ కలిసి ప్రయత్నిస్తే వీలవుతుంది. తప్పకుండా మనమే గెలుస్తాం॥

ఇప్పుడు నీకే తెలుస్తుందను కుంటాను. 'జై' అనగానే నీకుఎందుకు ఉత్సాహంకలుగు తుందో....అందుకే మనపిల్లలంతా దేశాన్ని ప్రేమించాలి.

దేశమును ప్రేమించుమన్నా!
మంచియన్నది పెంచుమన్నా!

ఈ పాటను నువ్వు విన్నావుకదా? మీరంతా ఆదివారంనాడు ఈ పాట నేర్చుకోండి:

ఈ ఉత్తరం నీస్నేహితులకి చదివి వివరించు. నాఅభివందనాలు మన మిత్రులకి తెలియచెయ్యి. నువ్వు బాలసంఘంలో చేరావా? వెంటనే ఉత్తరంవ్రాయి.

ఆశీర్వచనాలతో,

విజ్ఞానం - వికాసం

ఛాన్సు - క్రమపద్ధతి

'సత్య'

ఒక తల్లి తన నగలమ్మి చదివిస్తూంది కొడుకుని. కొడుకు ఆనర్సు పరీక్షలు తర గతిలో ఉన్నాడు. కొద్దినెలల్లో చదువు పూర్తి చేసి, ఉద్యోగంలో చేరి, డబ్బు సంపాదించి పెడతాడని ఆశపడుతూంది. కాని ఒకరోజు రాత్రి తల దిమ్ము అంటూ వేగంగా పడు కున్నాడు. మర్నాడు ప్రొద్దుటికి మంచం మీద శవం; ఆ తల్లి ఆశలన్నీ అడుగంటాయి.

మగపెళ్ళివారు వస్తున్నారని వంటలు తయారుచేసుకునిసిద్ధంగాఉన్నారు ఆడపెళ్ళివాళ్లు పెళ్ళికొడుకును బండిదిగగానే చూద్దామని పెళ్ళికూతురు వీధి ప్రక్కగదిలో ఆత్రుతతో వేచివుంది. కాని పెళ్ళికొడుకుదారిలోఒకచిన్న [illegible]ను వద్ద నరదాకు దిగి, కదలుతున్న [illegible] ఎక్కబోయి, మధ్యగా పడిపోయి మరణించేడని దారుణమైన వార్త.

ఇటువంటి సంఘటనలను చూస్తే, ఛాన్సు అన్నది విషయాలను నిర్ణయిస్తుందని, ఏ సం ఘటనను ముందుగా ఊహించి చెప్పలేమని అనిపిస్తుంది. ఒక్కొక్క మానవుని జీవితం [illegible] మానవు లందరి సమూహమైన మానవ సంఘం, దానిగతికూడా ఛాన్సువలననే నిర్ణయింపబడుతుందనుకోవడం పరిశీలనైశం. అంతే గాని సంఘం కొన్నిసూత్రాలప్రకారంమార్పు పొందుతూందని, ఆ సూత్రాల ప్రకారం సంఘం ఏ విధంగా మార్పు పొందగలదు అనే విషయాన్ని సూచించవచ్చునని అంటే వీరు ఒప్పుకోరు. వ్యక్తిగత జీవితాల్లో దొరకని క్రమపద్ధతి సంఘంలో మట్టుకు ఎలాగ ఉండగలదంటారు.

ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో ఇటువంటి దృష్టాంతముంది. యురేనియము రేడియము మొదలైన పదార్థాల తాలూకు పరమాణువులు కొన్ని ప్రతి క్షణం బ్రద్దలవుతూ ఉంటాయి. ఒక పదార్థాన్ని తీసికొన్నామనుకోండి. అందులో ఎన్నోకోట్ల పరమాణువులు ఉంటాయి. వాటిలో కొన్ని ప్రతి క్షణం బ్రద్దలవుతూ వుంటాయి. యే క్షణంలో కాని యే యే పరమాణువులు బ్రద్దలవుతాయి, ఏ పరమాణువులు విచ్చిన్నాన్ని తప్పించుకోగలవు అంటే ఏమీ చెప్పలేము. ఒకపరమాణువు బ్రద్దలయిందంటే బ్రద్దలవడానికి ఏమీ కారణం లేదు. ఛాన్సు వలన అది అలాగా బ్రద్దలయింది. యింకో క్షణంలో ఛాన్సువలన ఇంకో పరమాణువు బ్రద్దలవుతుంది. ఫలానా క్షణంలో ఫలానా పరమాణువు బ్రద్దలవుతుందని ముందుగా చెప్పలేము. అంతా ఛాన్సువలన జరుగుతూంది.

ఆధునిక విజ్ఞానం వలన విశ్వానికి మూలములయిన పరమాణువుల ప్రవర్తన ఛాన్సు వలన నిర్ణయింపబడుతూందని తెలుస్తూంది. ఇది పైరకంగా వాదన చేసేవారికి ఉత్సాహం కలిగించింది. కారణాలు, ఫలితాలు, కార్యకారణ సూత్రం, ముందుగా నిర్ణయించడం అంతా మిధ్య అన్నారు. విశ్వంలోని కదలిక అంతా ఛాన్సు వలననే నిర్ణయింప బడుతుంది. అంతేగాని దీనిలో నిర్ణయత్వం (determinism) లేదన్నారు.

కాని ఒక సంగతి మరచిపోకూడదు. రేడియోయాక్టివు పదార్థంలోఉన్న పరమాణువులలో ఏపరమాణువు ఏక్షణంలో బ్రద్దలవుతుందో చెప్పలేకపోయినా. ఆ విషయం ఛాన్సువలన నిర్ణయింపబడినా, ఆపదార్థంలోని ఇన్నిపరమాణువులు ఫలానాక్షణంలో బ్రద్దలవుతాయని ముందుగానిర్ణయించి చెప్పవచ్చును. ఆవిషయాన్ని ప్రయోగమూలంగా ఋజువుపరచవచ్చును. మొత్తంమీద ఆపరమాణువులగుంపు కొన్ని నిర్దిష్ట సూత్రాల ప్రకారం ప్రవర్తిస్తుంది. వ్యక్తిగతంగా నిర్ణయత్వంలేకపోయినా, అవ్యక్తుల సమూహం ప్రవర్తనకి ఒకరకమైన నిర్ణయత్వంవస్తూంది కనుక వ్యక్తిగతమైన ఒక పరమాణువు ప్రవర్తనకి సూత్రాలు లేకపోయినా, వాటి సమూహ ప్రవర్తనకి సూత్రాలుఉన్నాయి.

ఈ విషయంలో లాగే, వ్యక్తిగతంగా మానవుని జీవితంలో నిర్ణయత్వం లేక పోయినా, మానవుల సమూహమైన సంఘంలో ఒక విధమైన నిర్ణయత్వముంది. సంఘగతి కొన్ని సూత్రాలపైన ఆధారపడి వుంటుంది. ఆసూత్రాలను తెలిసికొన్నప్పుడు సంఘగతిని ముందుగా ఊహించి చెప్పడానికి వీలవుతుంది.

ఎమ్, ఎస్, ఎమ్ రైలుకింద 1947 వ సంవత్సరంలో ఏవ్యక్తులుపడి మరణిస్తారో చెప్పలేకపోయినా, వరసగా ఐదేళ్ళు ఆ కారణంవలన మరణించిన వారి సంఖ్యలను చూస్తే, 1947 లో కూడా సుమారుగా ఎంత మంది మరణిస్తారో చెప్పవచ్చును. సమూహాల ప్రవర్తనలోఉండే సూత్రాల మూలంగానే ఇన్సూరెన్సుకంపెనీలు మొదలయినవి లాభాలను తీస్తున్నాయి.

వ్యక్తిగతంగాఉన్న ఛాన్సు ఎలాగయితే గుంపుయొక్క సూత్రాలను రద్దుపరచడం లేదో, అలాగే వ్యక్తిగతంగాఉన్న 'ఫ్రీవిల్' కూడా గుంపుసూత్రాలను వ్యతిరిక్తం చేయలేదు. సంఘంలో ప్రతిమానవుడు తనకిష్టం వచ్చినట్టు నడుస్తాడు గదా, సంఘంగతిలో నిర్ణయత్వ మేలాగుండగలదు అని ప్రశ్నించవచ్చును. వేరువేరు మనుష్యులు వేరు వేరు ఇష్టాలతో పోతున్నప్పుడు, అవి పరస్పర వ్యతిరేకములై, ఒకదానినొకటి సంహరించుకొంటాయి. అంతేగాక మనుష్యుల ఇష్టాలు, కోర్కెలు అప్పటి పరిస్థితులమీద కొంత వరకు ఆధారపడిఉంటాయి. అప్పటి పరిస్థితులకు అనుగుణ్యమైనవి కాకపోయినప్పుడు ఆచరణ యోగ్యము కాకపోవచ్చును. అందువలన మొత్తంమీదసంఘగతి వ్యక్తిగతమైన ఇష్టాలమీదకాక, నిర్దిష్ట సూత్రాలమీద ఆధారపడగలదు

ఛాన్సువలన. లేక కొద్దిరాజుల ఇష్టాల వలన చరిత్ర అంతా నిర్ణయింపబడిన దనుకోవడం అసమంజసం. క్లియోపాత్రా (ఈజిప్టురాణి) ముక్కు ఇంకొద్దిగా పొడుగుంటే, చరిత్ర అంతా మారిపోయిఉండును అంటారు ఇటువంటివారు. కాని చరిత్రలో ఒక క్రమపద్ధతిని చూపెట్టి, చరిత్రనడకలో సూత్రాలను కనుగొన్నాడు కారల్‌మార్క్సు.

నాటిక

మున్సిపల్ సమ్మె

—వాసిరెడ్డి భాస్కరరావు—

స్థలం — బెజవాడ.
సమయం—సాయంత్రం 5 గంటలకు

(ఒక డాక్టరు, ఒక వర్కరు, మాట్లాడుకుంటూ ప్రవేశం)

డా:- అసలు మనఆంధ్రులే పట్టి ఆరంభశూరులోయ్.

వ:- అదేమిటి అలా అంటున్నారు?

డా:- ముప్పైసంవత్సరాలనుంచి ఆంధ్ర రాష్ట్రంకోసం పనిచేస్తూ ఉంటే ఇప్పటికీ అతీగతీలేదు. అప్పుడే 'విశాలాంధ్ర'కోసం ఆందోళన సాగిస్తాం అంటే ఎలా ఏడుస్తుంది?

వ:- అసలు 'విశాలాంధ్ర' మన జన్మ హక్కు అంటారా? కాదంటారా?

డా:- (చేతిలో ఉన్న వంకెకర్ర తిప్పుకుంటూ) జన్మహక్కే అనుకో అయితే మాత్రం..........

వ:- మన జన్మహక్కును మనం అడగడంకూడా తప్పా?

డా:- తప్పు ఒప్పుమాట అలా ఉంచు. మెల్లమెల్లగా ఒక్కొక్క మెట్టే ఎక్కాలిగాని అన్నీ ఒక్కసారే కావాలంటే వస్తాయా?

వ:- అదినివేళ స్వరాజ్యం రాకముందే కాంగ్రెసు సంపూర్ణ స్వరాజ్యంకోరింది. అది కూడా తప్పేనంటారా?

డా:- దానికీ దీనికీ సంబంధంఏమిటోయ్, కాంగ్రెసు మీమాదిరిగా జమీందారీ విధానం పోవాలనీ, తెలంగాణాను ఆంధ్రదేశంలో కలపాలనీ, పాకీవాళ్ళ జీతం పెంచాలనీ అన్నీ కలగాపులగం చేయడంలేదే?

వ:- ఇందులో కలగా పులగం ఏముంది? ఎవడి కడుపులో మండితే వాడే జీతం పెంచా లంటాడు.

డా:- పెంచమని అడిగితే బాగానేఉండు. కాని మాటకుముందు ఈ సమ్మె లేమిటంట?

వ:- అడిగీ అడిగీ విసుగెత్తింది. ఎన్ని సార్లు మొరబెట్టుకున్నా ఆలకించే దిక్కులేక పోతే చివరకు సమ్మెకు దిగారు.

డా - అప్పుడే తొందరపడితే ఎలాగోయ్. మొన్ననేగా కాంగ్రెసు ప్రభుత్వం వచ్చింది. కొంచెం ఓపిక పట్టాలి.

వ:- నెలకు 500 చాలవని కాంగ్రెసు మంత్రులు 1500 తీసుకోవడం బాగానేఉంది. కాని నెలకు 16 చాలవు 31 ఇవ్వమని సమ్మె చేస్తే తొందరా.

డా:- (చేతిలో ఉన్న అగ్గిపెట్టెను తీసి చిట్టు సిగరెట్టు ముట్టించి ఆకాశంవైపు చూచి పొగ వదలుతూ) మీ కేం హాయిగా సమ్మె చేయిస్తారు. బెజవాడ అంతా మురుగెత్తిపోతూ ఉంది. ఎన్నడూ అలవాటులేని మా బోటి రకం ఏ కాలవకి ఏడుస్తాం। అదీ ఒక నరక లోకంలాగా ఉంది. పోనీ. అలాగే కాసేపు తలవంచుకుందాం అనుకున్నా పైన పోలీసు కేసులు ఎలా చావడం?

వ:- రెండురోజులకే మీరు ఇలా అంటే ఎప్పుడూ ఆ నరకంలోనే పడిఉండే పాకీ వాళ్ళ గతి ఏమిటండి?

డా:- ఏదోవాళ్ళకు అలా అలవాటు అయిపోయింది. ఆ కాంగ్రెసువాళ్ళు పుణ్యమా అంటూ అప్పుడప్పుడు ఆ రోడ్లు తుడుస్తున్నారు కాని లేకపోతే....

వ:- ఏం? ఆరోడ్లు తుడిచి బారెడు పొట్ట గొట్టడానికి జనులు [illegible]

డా:- ఏం చెస్తా[illegible] పట్టుమంటే ఒక్కసారి అవుతుందా? కబుర్లు చెప్పినంత సులభంగాదు, పనులుచేయడం. నరే వస్తాను. మాటల్లోబడి నీవుకూడా నాతో పాటు క్లబ్బుదగ్గరకు వచ్చావే? ఎక్కడకు వెళతావు ఏమిటి?

వ:- ఇక్కడికే. అదితికి. ఇవ్వాళ కష్టెపుల్లలు వచ్చాయట. తెచ్చుకుందాం అని.

డా:- (హడావుడిగా) ఏంటి? కష్టెపుల్లలు వచ్చాయా? ఏ అదితికి?

వ:- ఇదే. యిక్కడున్న పాయిబుల అదితికి.

డా:- అరే! యింతవరకు చెప్పకుండా వున్నావేంటి? పద వెళదాం.

వ:- క్లబ్బుకు వెళ్ళరూ?

డా:- క్లబ్బుమాట దేవుడెరుగు? ముందు కష్టెలకోసంపోదాం పద.

వ:- తొందరేంవచ్చెలేండి: రేపు ఉదయం తెచ్చుకోవచ్చు.

డా:- మాబాగా చెప్పావ్. ఇప్పటికే 15 రోజులనుంచి మునురుబట్టి కష్టెపుల్లలులేక నానాఅవస్థలు పడుతూఉంటే ఇంకా రేపటికి వాయిదావేయడమా? ఇంతలోనే అదితికి వచ్చిన ఆకాసిని పుల్లలూ అయిపోయాయి అంటే దానుడి తిప్పలు పెరుమాళ్ళకెరుక. ఇకరేపు పొయ్యిలో పిల్లిలేవదు.

వ:- ఏమండీ డాక్టరుగారూ, పొయికిందికి పుల్లలులేనందుకే మీరంత తొందరపడుతూ ఉంటే పొయికిందికి పుల్లలూ, పూటకు గిద్దెడు గింజలులేని పాకీవాళ్ళు ఇంకా ఎంతతొందర పడాలండీ.

డా:- చాలు లేవోయ్, కబుర్లకేంవచ్చె. రేపు మాట్లాడుకుందాం. అందాకా వెళ్ళినతర్వాత తీరా ఆకాసినిపుల్లలూ దొరక్కపోతే రేపటి మంచి హోటల్ తిండేగతి. రా త్వరగా పోదాం.... రా (అంటూ చేయిపుచ్చుకొని వర్కరుని లాక్కుపోతాడు)

కనీ వినీ ఎరుగని కొత్త నాగరికత

సోవియట్ కార్మికుని వైజ్ఞానికాభివృద్ధి

జార్ చక్రవర్తి కాలంనాటి రష్యాలో కార్మికుడు విశ్రాంతి, విద్యలేక యీ నాటి మనం దేశంలోని కార్మికునివలె ఎంతో నికృష్టజీవితాన్ని గడిపినవాడు. రేయింబవళ్లు రెక్కలు ముక్కలుచేసుకొని పనిచేసినా పొట్టనిండని స్థితిలో యింకా విశ్రాంతి ఎక్కడిది? విద్య ఎక్కడిది? ఆ నిరంకుశ చక్రవర్తిక్రింద అనేక యమయాతన అనుభవించారు. ఈ కష్టాలనుండి గట్టెక్కే మార్గం సంఘటిత కార్మికోద్యమమేనని గుర్తించారు. బలమైన కమ్యూనిస్టుపార్టీని నిర్మించుకొన్నారు. అపజయాలకు నిరుత్సాహపడని అనేక ఆటంకాల నెదిర్చారు. అంతిమ విజయం సాధించారు. 1917 లో మొదటి సారిగా కష్టజీవుల ప్రభుత్వాన్ని స్థాపించి, ప్రపంచ కార్మికులకే ఆశాజ్యోతినిచూపారు. మొదట్లోనే దెబ్బకొట్టాలని యుద్ధం చేసిన పెట్టుబడిదార్ల సాయంతో చెలరేగిన దేశీయ పెత్తందార్లకు బుద్ధిచెప్పి సుస్థిరమైన ప్రజా ప్రభుత్వానికి పునాదులు వేశారు.

విప్లవం తర్వాత

సోవియట్ రాజ్యాంగాన్ని స్థాపించుకొన్నాక, తమ కార్మికోద్యమాన్ని మరింత బలపరచుకొని సరంలో ముఖ్యాంశాన్ని ... ట్రేడ్ ... ఎప్పటికీ వారి ఆర్థిక జీవితాన్ని తీర్చి దిద్దటమేగాకుండా వైజ్ఞానికాభివృద్ధికికూడ ఎంతో శ్రద్ధవహించాయి కార్మికోద్యమాలు. ఉదాహరణకు యూరల్సు కర్మాగారాల్లోని ఫ్యాక్టరీ కమిటీలు వాటిమొత్తం బడ్జటులో సగం వైజ్ఞానిక కార్యకలాపాలకు, విద్యాభివృద్ధికి ప్రత్యేకిస్తున్నాయి.

పరిశ్రమల్లో పని అయిన తర్వాత విశ్రాంతిగా కాలంగడపటానికి, విజ్ఞానాన్ని పెంపొందించుకోటానికి ప్రతి ట్రేడ్ యూనియన్ ఒక క్లబ్బు నేర్పర్చింది. లైబ్రరీ, సినిమాహాలు మొదలైనవికూడ నిర్మించింది ఇంతేగాదు. వారిపిల్లలకు ప్రత్యేకరక్షణ యేర్పర్చారు. కార్మికుల అభిరుచినిబట్టి ఆయా విద్యల్లో ప్రత్యేకశిక్షణ యిస్తున్నారు.

రైళ్లల్లో ఓడల్లో క్లబ్బులు

ప్రతి ట్రేడ్ యూనియన్కు ఒకక్లబ్బు వుంది. అవాటి ... దేవేంద్ర భవనాలని చెప్పొచ్చు. మన దేశంలోనో విశ్రాంతి తీసుకొందామనుకొనే క్లబ్బుల ఎవ్వరికీ అందుబాటులోనేలేవు. ఉన్నక్లబ్బుల్లో చీట్లపేక, కేరమ్సులాంటి ఆటలుతప్ప శారీరకాభివృద్ధికి గాని, వైజ్ఞానికాభివృద్ధికిగాని తోడ్పడే అవకాశాలే లేవని చెప్పవచ్చు. కాని సోవియట్ క్లబ్బు అలాకాదు. సాధారణంగా ప్రతిక్లబ్బులోను ఉపన్యాసాలహాలు, విశ్రాంతిగదులు, లైబ్రరీ, కళాప్రదర్శనాలగదులు, ఆఫీసులు ప్రత్యేకంగా వుంటాయి. ఇలాంటివి 1932 నుండి 1942 వరకు ప్రత్యేకంగా కార్మికుల కోసం రెండువేలకు పైగా నిర్మించారు.

లెనిన్గ్రాడులోని 'కిరోవ్' విజ్ఞానభవనం వీటన్నిట్లోకి పెద్దది. దీని నిర్మాణానికి 2 కోట్ల 70 లక్షల రూబుల్సు అయిందంటే ఎంత పెద్దదో ఒకసారి ఊహించండి 18వేల జనంపట్టే 12 ఉపన్యాసాలహాలు, 70 వేల గ్రంథాలుగల ఒక లైబ్రరీ. ఒక పెద్ద సినిమాహాలు, టీపార్టీలకు వీలైన పెద్ద గది (బాల్రూమ్), పెద్దపెద్దవిశ్రాంతిగదులు, కళాప్రదర్శనాలకు ప్రత్యేకంగాకొన్నిగదులు రేడియోస్టేషను, స్టూడియోలకు వీలుగా ఆ భవనం నిర్మించబడింది. ఎంత సౌఖ్యవంతమైన జీవితం గడపవచ్చునో ఆలోచించండి.

ఇంతేగాదు, ప్రతి రైళ్లలోను, ఓడల లోనూగూడ తప్పనిసరిగా క్లబ్బు వుంది. సినిమాహాలుకూడా వుంటాయి. ఇంతెందుకు. ఎక్కడ కార్మికు లుంటే అక్కడల్లా తప్పనిసరిగా క్లబ్బు వుండాల్సిందే.

ఊకదంపు కబుర్లుండవు

ఆ క్లబ్బుల్లో ఏవో ఉబుసుపోక వాదాలతో కాలం గడపరు. అనేకమంది అనుభవజ్ఞుల ఉపన్యాసాలతోను, సైనికుల అనుభవాలతోను తమ కర్తవ్యాన్ని తెలిసికొని ఉత్తేజితులై కార్యశూరులవుతారు. సైనికులు సెలవుమీద ఇళ్ళకువచ్చినపుడు సత్కరించి వారితో ఇష్టాగోష్ఠి జరుపుతారు. 1944 లో సోవియట్ ట్రేడ్ యూనియన్సు ఇలాంటివి 8 లక్షల 20 వేల ఉపన్యాసాలు యేర్పాటు చేశాయి.

పిల్లల క్లబ్బులు

పిల్లల విషయంమాత్రం అశ్రద్ధ చేయబడిందా? లేదు. కార్మికుల పిల్లలకుకూడ ప్రత్యేక క్లబ్బుల నేర్పర్చారు. బడివదలిన తర్వాత పిల్లలు వాటిలోకివెళ్లి కొయ్య విమానాలు తయారుచేయటం, కొయ్య ఇళ్లను నిర్మించి ఆడుకోటం చేసే. ఆవిరిలు ... అల్లికలు. లేసు అల్లుతూ వినోదంగా కాలం గడుపుతారు అందమైన అల్లికలను ప్రదర్శనాల గదుల్లో ప్రదర్శిస్తారు. ప్రొద్దుపోతే వాళ్లు యీ పనుల్లోనే మునిగి తేలుతూ వుంటారు. పాటలు, నాటకాలు నేర్చుకొనే పిల్లలు వేరుగా నేర్చుకొంటూనే వుంటారు. ఎవరిపని వారు చేస్తూ హాయిగా కాలం గడుపుతారు.

వేసవిలో ప్రత్యేక క్యాంపులు పెట్టి పిల్లలకు ఆటలు, పాటలు శిక్షణయిస్తూనే వుంటారు. ఆదివారం ప్రత్యేకంగా పిల్లలకు సినిమాలు చూపిస్తారు. ఇంతేగాక ప్రత్యేకంగా సాంకేతికవిద్యనేర్పే క్లాసులు (టెక్నికల్ క్లాసులు). సంగీత క్లాసులుపెట్టి వారి వారి అభిరుచినిబట్టి శిక్షణయిస్తున్నారు.

స్కూలుకు వెళ్ళని చిన్నపిల్లలకు ప్రత్యేకంగా గదులు వుంటాయి. అవి ఆటవస్తువులతో నిండి వుంటాయి. ఆగదుల్లోనే అన్ని వసతులూ ఉంటాయి. తల్లి పనిలోకి వెళ్లినపుడు చక్కగా ఆడుకొంటారు. పని నుండి రాగానే తల్లి తన ముద్దుబిడ్డతో ఆడుకొంటూ తీసికొని వెళ్తుంది.

పిల్లల వేసవి క్యాంపులకు 35 కోట్ల రూబుల్సు (55 కోట్ల రూపాయలకు పైగా) ఖర్చు పెడుతోంది. ఇవిగాక సాయంకాల కార్యక్రమానికి (స్కూల్ వదిలిన తర్వాత) 8 కోట్ల రూబుల్సు ప్రత్యేకించారంటే పిల్లలపై ట్రేడ్యూనియన్సు ఎంత శ్రద్ధ వహించాయో బోధపడుతుంది.

నాజీల విధ్వంసన

సోవియట్ భూభాగంమీద జర్మన్ ఫాసిస్టులు దండెత్తినపుడు 2749 క్లబ్బులను నాశనం చేశారు. విజ్ఞాన భవనాలను నాశనం చేయటంలో ప్రత్యేకశ్రద్ధ వహించారీ విజ్ఞాన విరోధులు. అయినా చెక్కుచెదరకుండా ధైర్యంగా నిలబడి ఎదిరించారు కార్మికులు. ఫాసిస్టు రాక్షసిని నాశనంచేసిన తర్వాత, యుద్ధానంతరం క్లబ్బుల పునర్నిర్మాణం అతివేగంగా సాగిపోతోంది. ఉదాహరణకు యూరల్స్లో 4 పెద్ద విజ్ఞాన భవనాలు, 20 క్లబ్బుల, 43 విద్యా కేంద్రాలు మరల చురుకుగా ప్రారంభమయాయి.

క్లబ్బులలోను, కార్మిక నివాసాల్లోను, కొన్నిముఖ్య బజారుల్లోను, రేడియోలందరికి అందుబాటులో వుంచటానికి అనేకం లౌడ్ స్పీకర్లు అమరుస్తారు. ఉదాహరణకు వోల్గా ఉపనదియైన 'కామా' నదిఒడ్డ ఒక ఆర్టిల్లరీ ఫ్యాక్టరీ వుంది. ఆ ఫ్యాక్టరీ కమిటీ క్రింద ఒక రేడియో స్టేషనువుంది. దానికి 9830 లౌడ్స్పీకర్లు అమర్చబడ్డాయి. దీనివల్ల ఎంతోమందికి ఉపయోగంగావుంది. ఇలాంటి క్లబ్బుల్లో కార్మికుడు హాయిగా తనజీవితాన్ని నడుపుతున్నాడు.

లైబ్రరీలు విజ్ఞానరాసులు

లైబ్రరీలు చూస్తామా అంటే అవాక్ విజ్ఞానరాసులే. ప్రతి లైబ్రరీ వేలకొలది గ్రంథాలతో నిండివుంటుంది. వీటిలో పుష్కిన్, గోర్కీలాంటి ప్రఖ్యాత రష్యన్కవుల రచనలేగాక, షేక్స్పియర్, రోమైన్రోలా లాంటి ప్రసిద్ధ విదేశకవుల గ్రంథాలుకూడ వుంటాయి ఇవేగాదు. కళకు సంబంధించినవి, టెక్నికల్ గ్రంథాలు, నాటకాలు, నవలలు-అన్నిరకాల గ్రంథాలతో తులతూగుతూ వుంటాయి ఆ లైబ్రరీలు పుస్తకాలు ఇచ్చి పుచ్చుకోవటమే గాక ఎప్పటికప్పుడు వచ్చిన కొత్తకొత్త గ్రంథాలు పరిచయం చేస్తారు లైబ్రేరియన్. ఇంతేగాదు. పాటిల్లోని ముఖ్యభాగాలు ఎత్తి చూపుతారు. అవసరాన్నిబట్టి అనేకమంది కార్మికసంఘ పత్రికల్లో రాస్తుంటారు. కొంతమంది ప్రత్యేకంగా చదివి వినిపిస్తూ వుంటారు.

చదువరుల సమావేశాలు

అప్పుడప్పుడు చదువరుల సమావేశాలు జరిపి పుస్తకాలపై అందరి అభిప్రాయాన్ని తీసుకుంటారు. పత్రికలపై విమర్శలుగూడ యీ సమావేశాల్లో జరుపుతూ వుంటారు. ఈ లైబ్రరీల తరఫున కొత్త పుస్తకాలను, పత్రికలను, సంచికలను (మేగజైన్సు). సమీక్ష చేస్తూ కరపత్రాలు (బులిటెన్సు) ప్రకటిస్తూ వుంటారు. దీనివల్ల కార్మికులకు ఎంతో సహాయకారిగావుంటుంది. ఇంతేగాదు. అప్పుడప్పుడు కవులను, విజ్ఞానవేత్తలనుఆహ్వానించి ఉపన్యాసాలు పెడతారు. ఈ కవితాగోష్ఠిలో అనేకమంది కార్మికులు పాల్గొంటున్నారంటే వారి విజ్ఞాన మెంతో ఆలోచించండి. గోర్కీలోని మూల్టోవ్ ఆటోమొబైల్ ఫ్యాక్టరీలో 1944 లో జరిగిన చర్చల్లో మొదటి ఆరు నెలల్లోనే 93 వేల మంది పాల్గొన్నారు.

పుస్తకాలు ఎక్కువ చదివించటంకోసం పోటీలు జరుగుతుంది. ఎక్కువ ప్రచారం చేసి చదివించిన వారికి "ఛాలెంజ్ ఆఫ్ ది రెడ్ బ్యానర్" లాంటి గొప్ప గొప్ప బిరుదుల నిచ్చి ప్రోత్సహించి సోవియట్ లైబ్రరీల నెక్కువ ప్రచారంలోకి తీసికొని వస్తున్నారు. విదేశ కవుల గ్రంథాలను కూడ ఎంతో శ్రద్ధతో చదువుతున్నారు సోవియట్ కార్మికులు. విజ్ఞాన గనులను తవ్వి మెరుగు పెడుతున్నారు.

నాట్యకళ : సినిమాలు

సోవియట్ నాటకరంగాలు, సినిమాలు, వ్యక్తుల స్వలాభాలకుగాని, వ్యాపార వృత్తులకుగాని నడపబడటంలేదు. ప్రజలవిజ్ఞానాభివృద్ధికి, ప్రజా జీవితాన్ని చిత్రించి ఉత్తేజపర్చటానికే సోవియట్ నాటకదళాలు, సినిమాలు పనిచేస్తున్నాయి. కార్మిక సంఘాల తరపున అనేక నాటకాలు తయారుచేసి, యుద్ధరంగాల్లో పనిచేస్తున్న సైనికులకు, గాయపడిన సైనికులకు ప్రదర్శించి, ఉత్తేజపర్చారు. ఇంతేగాదు. ప్రజల్లో స్వాతంత్ర్య సంగ్రామంలో తమ పాత్రనెలా నిర్వహించాలో ఉద్బోధించే నాటకాలను ప్రదర్శించే

—1940 లో ప్రత్యేకం కార్మిక సంస్థల తరఫున 6100 క్లబ్బులు.

—5 కోట్ల 30 లక్షల పుస్తకాలతో 28 వేల లైబ్రరీలు.

—2 వేల రేడియో (రిసీవింగు) స్టేషన్లు.

—12 వేల సినిమాహాలులు.

—30 లక్షల సభ్యులతో 1 లక్ష 9 వేల నాటక దళాలు.

—50 రైల్వే క్లబ్బులు ఉన్నవి.

—ట్రేడ్ యూనియన్ బడ్జటులో వీటికి మొత్తం 96 కోట్ల రూబుల్సు (షుమారు 150 కోట్ల రూపాయలు) ప్రత్యేకించారు.

—యుద్ధపురోజుల్లో ప్రత్యేకంగా సైనికులకు 13 వేల కార్మికసంస్థల దళాలు మొత్తం 20 లక్షల 50 వేల ప్రదర్శనాలిచ్చాయి.

వారు. దీనిని బట్టి సోవియట్ కార్మికుడు వైజ్ఞానికరంగంలో యేమీ వెనకబడలేదని రుజువవుతోంది. నాట్యకళపై అభిమానమున్న కార్మికులకు విశ్రాంతి సమయాల్లో ప్రత్యేకశిక్షణయిచ్చి వైజ్ఞానిక దళాలను తయారుచేస్తున్నాయి ట్రేడ్యూనియన్సు.

నటకులకు శిక్షణ

ఏదో ముసుగు పెట్టుకొని తమ పాత్రను ... మాత్రానే ప్రజలు మన్నెట పర్చలేరని గుర్తించి నటకులకు ఖాతి శిక్షణ యిస్తారు. ఉదాహరణకు షేక్స్పియర్ మహాకవి వ్రాసిన నాటకాలను ప్రదర్శించాలనుకోండి. పాత్రలు చదవటం, రిహార్సల్సు పెట్టుకోటమే గాకుండా ఆయన జీవితాన్ని 16 వ శతాబ్దంనాటి పరిస్థితులను తెల్పే గ్రంథాలను బాగా అధ్యయనం చేస్తారు. అందువల్లనే ఎంతోరసవంతంగా ప్రదర్శించి ఉత్తేజపర్చ గల్గుతారు. మామూలు కార్మికుడుకూడ నాటకరంగంలో ఇంత శిక్షణ పొందుతున్నాడంటే కార్మికోద్యమం వైజ్ఞానిక కార్యక్రమంపై ఎంతశ్రద్ధ వహించిందీ బోధపడుతుంది.

ఈ సందర్భంలో సోవియట్ కార్మికుల పట్టుదల, త్యాగం, చూపే ఒకటిరెండు ఉదాహరణలు తెలిసికోడం అవసరం. 1943 లో మాస్కోలోని ఒక ఫ్యాక్టరీతరఫున ఉన్న నాటక సమాజం మొకటి టిక్కెట్టుపెట్టి "రష్యన్ పీపుల్" (రష్యా ప్రజలు) "ది వెడ్డింగ్ ఇన్ మారినోవ్కా" (మారినోవ్కాలో వివాహం) అనే నాటకాలను ప్రదర్శించగా లక్ష రూబుల్సు కలెక్షన్ వచ్చింది. దానితో 'సోవియట్ ఆర్టిస్ట్' అనే పేరుతో విమానాలు తయారుచేసే ఫ్యాక్టరీని నిర్మించి కామ్రేడ్ స్టాలిన్ మన్ననల నొందారు. స్టాలిన్ విప్లవాభివందనా లందజేస్తూ 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' అనే బిరుదునిచ్చి గౌరవించారు ఆ నాటక సమాజాన్ని.

ఈ వైజ్ఞానిక కార్యక్రమాలకు సోవియట్ ట్రేడ్ యూనియన్సు 1940 లో 96 కోట్ల రూబుల్సు ఖర్చుపెట్టింది. తీవ్రంగా యుద్ధం సాగిన రోజుల్లోగూడ 1944 లో 80 కోట్ల రూబుల్సు ఖర్చుపెట్టింది. యుద్ధానంతర పంచవర్ష ప్రణాళికలో 1950 నాటికి 46700 సినిమాహాలులు నిర్మించాలని నిశ్చయించారు.

కార్మికులలో ఇన్ని రూపాలతో విజ్ఞాన వికాసాలను పెంపొందింప జేయడంవల్లనే 'అజేయ' మనుకొన్న హిట్లరు మూకను మొక్కవోని అసమాన ధైర్యసాహసాలతో చితకపొడిచి, ప్రపంచానికే ఆదర్శప్రాయులయ్యారు. యుద్ధానంతర పునర్నిర్మాణాన్ని ఎంతో ఉత్సాహంగాను, చురుకుగాను సాగిస్తున్నారు.

అనుసరణ : అట్లూరి పూర్ణచంద్రరావు.

పేదరైతులపై శిస్తులను రద్దుచేయాలి

వ్యవసాయ ఆదాయాలపై పన్ను విధించాలి

ముక్కామల నాగభూషణం

(ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాధ్యక్షులు)



ఇంగ్లీషు సామ్రాజ్యవాదులీ దేశానికి రాకపూర్వం భూమిపై శిస్తులుగాని, సారాన్నిబట్టి శిస్తువిధించే పద్ధతిలేదు. పండే పంటలలో ప్రభుత్వం కొంత భాగాన్ని తీసుకునే పద్ధతి అమలులోవుండేది. మొట్టమొదట మనువు, గౌతముడు మున్నగు స్మృతికర్తలు, రైతులు తమ పంటలలో నుండి 1/6 వంతు భాగాన్ని రాజులకు పన్నుగా యిచ్చే పద్ధతిని ప్రవేశపెట్టారు. తరువాత చాళుక్యులూ, యితర క్షత్రియ రాజులూ, పంటలో 1/4 వంతు పన్నుగా తీసుకునేవారు. మొగల్ చక్రవర్తుల కాలంలో ముఖ్యంగా అక్బరు పాలనలో రాజా తోడరుమల్లు ఆ పన్నును ఎక్కువచేసి పండిన పంటలో 1/3 వంతు పన్నుగా వసూలు చేయటం అమలుజరిపారు. ఈ విధంగా రైతులకు పండిన పంటనుండి రాజులు ఎంత మొత్తాన్ని శిస్తుగా వసూలుచేసినప్పటికీ ఈనాడు బీద రైతులు శిస్తుభారంవల్ల బాధపడినట్లు అనాటి రైతాంగం బాధపడలేదు. ఎందువల్లనంటే. పండిన పంటలో కొంత భాగాన్ని పన్నుగా ఇవ్వటం తప్ప, పండినా పండకపోయినా, ధనరూపంలో శిస్తులు చెల్లించవలసిన పద్ధతి అనాడు లేదు. అంతేగాకుండా గ్రామ పొలిమేరల మధ్య నున్న భూమి అంతా గ్రామస్థుల సమిష్టి ఉపయోగం క్రింద ఉండేది. అందువల్ల ధనిక, బీద రైతుల విభజన, పన్ను చెల్లించ గల వారు చెల్లించలేనివారు అనే తారతమ్యం ఆనాడు లేదు గ్రామ పొలిమేరల మధ్యగల భూములను గ్రామస్థులంతా సమానమైన హక్కు భుక్తములతో సాగుచేసుకునేవారు. గ్రామస్థులనుండి గ్రామపంచాయితీలే పన్నులను ధాన్యరూపంలో వసూలుచేసి, తమ గ్రామం తరపున రాజులకు మొత్తంగా చెల్లించడం జరిగేది.

ఇంగ్లీషు పాలకులు ప్రవేశపెట్టిన మార్పులు

పండిన పంటతో నిమిత్తం లేకుండా సామ్రాజ్యవాదులు మొదట్లో 'గ్రామకవులు' పద్ధతిని ప్రవేశ పెట్టారు. పంట ఎంత పండింది? అసలు పండిందా? పండలేదా? అని చూడకుండా. మొదట్లో నిర్ణయించుకున్న 'గ్రామకౌలు' మొత్తాన్ని ఇస్తారా? చస్తారా? అని రైతులను చావగొట్టి వసూలు చేశారు. క్రమంగా ఈపద్ధతినికూడా మాని వేసి మనరాష్ట్రంలో 1/3 వంతు ప్రదేశాలపై జమీందారీ విధానాన్ని, తక్కినప్రాంతాలలో 'ఇజారా' పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఏసంవత్సరానికాసంవత్సరం పంటలలో భాగాన్ని వసూలుచేసే పనిలేకుండా, కొన్ని సంవత్సరాలకు కలిపి వసూళ్ళను వేలం వేయడం, యిజారాదార్లు పాడడంజరిగేది. ఈ యిజారాదార్లు నీతినియమాలులేకుండా పండిన పంటనంతా దోచుకునేవారు. భరించలేక రైతులు తమ భూములను పాడుపెట్టారు ఆదెబ్బతో మద్రాసు గవర్నరు సర్ థామస్ మన్రో, 'ఇజారా' పద్ధతి క్రిందవున్న భూములను 'రైత్వారీ' పద్ధతిక్రిందికి మార్చాడు.

ఈ విధంగా 'ఇజారా' దార్లు తొలగించబడినప్పటికీ రైతుల బాధలు అలాగేవుండిపోయినవి. రైత్వారీ పద్ధతి మొదట్లో దారుణంగా వుండేది. భూములకు సర్వే లేదు. శిస్తు నిర్ణయాన్ని సూచించు స్పష్టమైన పద్ధతులుగాని సరియైన లెక్కలుగాని అనాడు లేవు. రైతుకి పండిన పంటలో ఖర్చులు మినహా యుండవుంటానే 100 కి 60 వంతులు శిస్తుక్రింద ప్రభుత్వం తీసుకొనేది. ఇక ఉద్యోగులు ఇంతకంటే దారుణంగా తమ ప్రాంతాల రైతులను దోచుకొనేవారు. ఈ దోపిడీతో వ్యవసాయక దుస్థితి పెరిగిపోయింది. కరువుకాటకాలు చెలరేగాయి. లక్షలకొలది ప్రజలు కరువువాత బడ్డారు. ప్రజలలో ఆందోళనా, ఆవేశమూ తీవ్రరూపందాల్చాయి.

ఈ ఆందోళనల ఫలితంగా 1864 సం॥ లో ప్రభుత్వం 'సెటిల్' అనే అధికారిని నియమించి సెటిల్ మెంటు మాన్యూల్ను ఏర్పరచింది. ఆమాన్యువల్ ననుసరించి 1866సం॥ ప్రథమ సెటిల్మెంటు జరిగింది. భూములను 15 తరముల క్రింద విభజించి, కృత్రిమంగా పన్నులను ఎక్కువ జేశారు. క్రమంగా 1900 సం॥ క్లార్కు సెటిల్మెంటు(రెండవ సెటిల్మెంటు) 1928 సం॥ లో ... మూడవ సెటిల్ మెంటు జరిగాయి. ఈ అన్ని సెటిల్మెంటులలోనూ కృత్రిమ పద్ధతులద్వారా పన్నులను పెంచుకుపోవటమే జరిగింది. రైతులు శిస్తులు కట్టలేక వడ్డీ వ్యాపారస్తుని వద్దకు పోవడం; మోయరాని వడ్డీలు, శిస్తులు చెల్లించలేక భూముల నమ్ముకొని వ్యవసాయ కూలీలుగా, కౌలుదార్లుగా మారిపోవడం సంభవించింది. ఇలాంటి దోపిడీ శిస్తువిధానానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు లోగడ జరిగాయి. కాని ఫలితం మాత్రం శూన్యం.

ఈనాటి శిస్తు విధానంవల్ల కలిగిన దుష్ఫలితాలు

ఈనాడు పెద్దపెద్ద భూఖండాలపై గుత్తాధికారం కలిగివున్న భూస్వామి ఏ రేటున శిస్తు చెల్లిస్తున్నాడో ఆదేరేటున కుంటాసెంటు సాగుచేసే రైతుకూడా చెల్లిస్తున్నాడు. ఈ విధానం పన్ను విధించే మూలసూత్రాలకే వ్యతిరేకం. రెండువేల రూపాయలకు లోబడిన ఆదాయాలపై వ్యాపారి దమ్మిడీ పన్ను కూడా ప్రభుత్వానికి చెల్లించనక్కరలేదు. కాని రైతు తన కుటుంబ పోషణకు, వ్యవసాయ ఖర్చులతోనూ నిమిత్తం లేకుండా ప్రతి సెంటు భూమిపైనా శిస్తు చెల్లించాలి. రెండువేల రూపాయలకు పైబడిన ఆదాయాలపై వ్యాపారి ఆదాయపు పన్ను (Incometax) చెల్లిస్తాడు కాని ధనిక భూస్వామి ఎన్నివేలరూపాయల ఆదాయాన్ని పొందగలుగుతున్నా మామూలు శిస్తు తప్ప ఆదాయపు పన్నేమీ చెల్లించనక్కరలేదు. ఇలాంటి శిస్తు విధానంవల్ల రైతులు ఋణాలపాలై బీదలై నిరుపేదలై వ్యవసాయ కూలీలుగాను కౌలుదార్లుగాను మారిపోవడం నానాటికీ పెరిగిపోతోంది. పంటలుపోయినప్పుడు, ఆర్థిక సంక్షోభాలు దాపురించినప్పుడు, శిస్తులు కట్టలేక రైతులు కూలీలుగా మారడం మరీ వేగముగా జరుగుతోంది. ఇందువల్ల వ్యవసాయక దుస్థితి యెక్కువగావడం, పంటలు తగ్గిపోవడం, కరువుకాటకాలు దాపురించడం జరుగుతోంది. కాబట్టి ఈనాటి వ్యవసాయక దుస్థితిని తొలగించడానికి తీసుకోవలసిన చర్యలు భూమిశిస్తు విధానాన్ని మార్చడం ఒకటై వుంది.

రైతుసంఘాల ఆందోళన ప్రకాశంగారి విధానం

ఈనాటి భూమిశిస్తువిధానాన్ని పూర్తిగా రద్దుచేయాలనీ, తమ కుటుంబపోషణకు తగినంత పంటలుమాత్రం పండే బీద రైతులను మినహాయించి, తక్కినవారిపై వ్యవసాయ ఆదాయాలననుసరించి వృద్ధి క్రమానుసారముగా పన్ను వేయాలనీ రైతుసంఘాలు పది సంవత్సరాలకాలంనుండీ తీవ్రంగా ఆందోళన చేయుచున్నాయి. కాంగ్రెసువారుకూడా ఎన్నికల సమయంలో పేదరైతులను శిస్తుభారము నుండి అప్పులబాధనుండి తప్పిస్తామని పదే పదే చెప్పారు. కాని, మొన్నటి అసెంబ్లీ సమావేశపు బడ్జెటు చర్చలలో ప్రధాని ప్రకాశంగారు "ఈనాటి శిస్తువిధానాన్ని పూర్తిగా మార్చడం సాధ్యంకాదనీ, 1910 సంవత్సరమునాటి శిస్తులను ఖాయము చేస్తామ"నీ చెప్పారు. ఇందులకై ... తాను రెవెన్యూ మంత్రిగావుండగా ఒక బిల్లును తయారుచేశాననీ, ఆ బిల్లును త్వరలోనే అమలు పరుస్తామని కూడా చెప్పారు. ఈబిల్లులోవున్న వివరాలేమిటి? 1910 సం॥ నాటి శిస్తులను అమలుజరిపితే రైతాంగానికి కలిగే లాభమేమిటి? ఈనాటి శిస్తులనుండి పల్లపుభూములమీద రు 1కి 0-3-0 ల చొప్పున, మెరకభూములమీద రు 1కి 0-2-0 ల చొప్పున శిస్తును తగ్గించడమేనా? 'క్లార్కు' అనే సెటిల్మెంటు ఆఫీసరు 1900 సం॥ లో అమలుజరిపిన సెటిల్మెంటును ఖాయం చేయడమేనా? 'క్లార్కు' సెటిల్మెంట్పై ఆనాడు బయలుదేరిన బ్రహ్మాండమైన ప్రజాందోళనను. ఆ ప్రజాందోళనకు జంకి చివరకు నిరంకుశ సామ్రాజ్యవాద ప్రభుత్వంకూడ 1919 సం॥ లో ప్రకటించిన సెటిల్మెంట్ మాన్యూల్ సవరణలను కూడ నిర్లక్ష్యం చేయడమేనా? ఈ వివరాలేమీ ప్రకాశంగారు చెప్పలేదు. ప్రకాశంగారు చెప్పిన దానినిబట్టి పల్లపు భూములపై రు 1కి 3 అణాలు, మెరకభూములపై రు 1కి 2 అణాలు శిస్తు తగ్గుతుందని మాత్రం అర్థమవుతూంది. పేదరైతులపై శిస్తుభారం తొలగించడమనే ప్రశ్న లేనేలేదు.

పేదరైతులపై పన్నులను రద్దుచేస్తే ప్రభుత్వం నడిచేదెలాగని ప్రధానమంత్రి, రెవిన్యూమంత్రి కూడ గోలపెట్టారు. ఒక రూపాయిలోపు శిస్తు చెల్లించేవారిని శిస్తులు కట్టకుండా తగ్గిస్తే ప్రభుత్వానికి 8 లక్షలు ఆదాయం తగ్గుతుందనీ పదిరూపాయలలోపు చెల్లించేవారిని మినహాయిస్తే, 1 కోటి 53 లక్షలు తగ్గుతుందనీ కళంతుగారన్నారు. బీదలను పీడించి, ధనికులను బుజ్జగించే విధానం సామ్రాజ్యవాదుల విధానం. ప్రజా మంత్రివర్గం అనుసరించవలసిన విధానం అదికాదు. బీదలను పన్నునుండి మినహాయించి ధనికులపై ఎక్కువ పన్నులను విధించాలి. అలాచేస్తే ప్రభుత్వయంత్రము నడపడానికి అవసరమైనంత ధనమూ తేలికగా లభ్యమవుతుంది. ధనికులపై ఎక్కువ పన్ను విధించకుండా, "బీదలపై పన్ను రద్దుచేస్తే ప్రభుత్వము నడిచేదెలా"గని గోలపెడితే ప్రయోజన మేమిటి? బీద రైతులపై భారమెలా తొలగుతుంది? వ్యవసాయక దుస్థితి తొలగించడం, అధికపంటలను పండించే శక్తి రైతులకు సమకూర్చి కరువు కాటకాల నరికట్టడం ఎలా సాధ్యమవుతుంది?

వ్యావసాయక దుస్థితిని తొలగించడానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి. బీద రైతులపై-అనగా తమ కుటుంబ పోషణకు సరిపడినంత పంటలుమాత్రం పండే భూములుగల రైతులపై ఏవిధమైన పన్నూ లేకుండా రద్దుచేయాలి. అపైన వృద్ధి క్రమానుసారమైన వ్యవసాయ ఆదాయాలపై పన్నును ప్రవేశపెట్టాలి. సంవత్సరానికి 8 వేల రూపాయలకు పైబడిన ఆదాయం వచ్చేవారి ఆదాయంనుండి నూటికి 60 వంతులు పన్ను వసూలుచేయాలి. ఆపైన ఆదాయం వచ్చేవారిపై పన్నులను యింకా ఎక్కువ వసూలుచేయాలి. ఇలాంటి విధానం అవలంబిస్తే ఈరోజున వచ్చే ల్యాండు రెవిన్యూకంటే అధికంగానే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ... యంత్రాంగం ఇప్పటికంటె ... ప్రజా స్వామిక విధానాలపై నడుస్తుంది. కాబట్టి పేదరైతులపై శిస్తులను రద్దుచేయాలనీ, వ్యావసాయక ఆదాయాలపై పన్ను విధించాలనీ రైతాంగమంతా ప్రభుత్వంపై తీవ్ర ఆందోళన చేయాలి.

నైజాం దురంతాలపై రాష్ట్ర కాంగ్రెస్ ఖండన

బెజవాడ, ఆగస్టు 22

నైజాం సంస్థానంలో జరుగుతున్న పోలీసు దురంతాలను ఖండిస్తూ 20 వ తేదీన బెజవాడలో సమావేశమైన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం ఒక తీర్మానం చేసింది.

నైజాంలో తరచుగా జరుగుతున్న అమానుష కృత్యాలనూ, దురంతాలనూ, పోలీసులూ, గూండాలూ జరుపుతున్న అత్యాచారాలనూ ఆ తీర్మానంలో తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఓరంగల్ జిల్లాలో స్త్రీలను అవమానపర్చటం, అమాయక రైతులపై దారుణ చర్యలు జరపటం చాల ఘోరంగా ఉందనీ, సరిహద్దునవున్న సోదర ఆంధ్రప్రజలపై జరుగున్న ఘోరకృత్యాలను ఆంధ్రులూ, ఆంధ్ర కాంగ్రెసు వాదులూ చూస్తూ వూరుకోజాలరని నైజాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఏలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్బాడీ

27 వ తేదీన పోతునూరులో

ఏలూరు తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్బాడీ సమావేశం పోతునూరులో 27 వ తేదీన ఉదయం 11 గంటల నుండి ప్రారంభమౌతుంది. తాలూకాలోని పార్టీ సభ్యులెల్లరూ తప్పక విచ్చేయాలి.

కార్యదర్శి,
ఏలూరు తాలూకా కమిటీ

ప్రపంచ శాంతిని భంగపరిచేదెవరు ?

ప్రజాతంత్ర యూరప్‌పైన, సోవియటుపైన కుతంత్రాలుపన్నే బ్రిటిష్ - అమెరికాలే

ప్రావిన్సు దుష్టశక్తుల ఓడిపోయాయి, ప్రపంచ యుద్ధం ముగిసింది. కాని ప్రపంచ గంత సుస్థిర ప్రపంచ శాంతిని భగ్నం సరిచే విషయాలు ప్రపంచ నాటకీయంగా కనబడుతున్నాయి. ఇందుకు కారకులెవరు అని ప్రశ్నిస్తే, బ్రిటిష్ - అమెరికన్ సామ్రాజ్యవాదులు - వారి పత్రికలూ, చెప్పేదేమిటి? అన్నిటికీ సోవియటే కారణం అంటారు. "మాయందు సోవియటుకు విశ్వాసం లేదు. మాటి మాటికీ శాంతి మహాసభలో సోవియటు వీటో పెడుతోంది ఇరాన్‌లో శాస్త్రులను కెప్పగొడుతోంది; టర్కీని ఆక్రమింప జూస్తోంది; అణ్వ స్త్రం (రాకెట్ (సొల్లర్ బ్రిటనుపై ఉపయోగించినవి) లను తయారు చేస్తోంది; చివరకు కాశ్మీర్‌లోకి గూడా వస్తూ ఎటుల్లి ప్రవేశిస్తున్నారు " అంటారు.

ఈ కాకమ్మకబుర్లు-ఈ అబద్ధాలపుట్టను - వదలి అసలు ప్రపంచశాంతికి భంగకరమైన విషయాలేమిటో చూడాలి.

జర్మనీలో

నాజీశక్తులను నిర్మూలించలేదు

[illegible]

హింది చెప్పగొడుతున్నాయి. ఉదాహరణకు యుగోస్లేవియాను తీసుకోండి.

యుగోస్లావియా సమస్య

మరొక ఇరాన్‌గా తయారు చేయాలని అమెరికా యత్నం

యుగోస్లావియా ప్రభుత్వం అనేకసార్లు అభ్యంతరం తెలియజేసినా నిర్లక్ష్యం చేసి, అమెరికావిమానాలు యుగోస్లావియాదేశంపై ఎగిరాయి. యుగోస్లావియా వాటిని కూల్చివేసింది. ఇకాన మినహా తీసుకొని, యుగోస్లావియాపై ఒత్తిడి తేవానికి అమెరికా అన్వాయించేస్తోంది. "న్యూయార్కు డైలీ న్యూస్" అనే పత్రిక యుగోస్లేవియాపై అటంబాంబులు వేయాలనికూడా సూచించింది. [illegible]

(వీటో) పనికిరావంటూ బ్రిటన్ అమెరికాలు ప్రచారం చేస్తున్నాయి. ఆంగ్లో-అమెరికన్ కూటమికి 'వీటో' ప్రతిబంధకంగా ఉంది. అందుచే దానిని ప్రతిఘటిస్తున్నాయి బ్రిటన్ అమెరికాలు.

అమెరికా సామ్రాజ్య విస్తరణ

ఇప్పటికీ పసిఫిక్ దీవుల్లోనేగాని ఇంకా 53 దేశాలలో అమెరికా తన సేనలను ఉంచుతోంది. సైనిక కేంద్రాలను నిర్మిస్తోంది. అటంబాంబును గుత్తగా చేసుకొని తక్కిన ప్రపంచాన్ని బెదరింప జూస్తోంది. లాటిన్ అమెరికాను తన పలుకుబడి క్రిందకు లాక్కొంటోంది. అమెరికా తన ఆహారాన్ని, యుద్ధసామగ్రిని రాజకీయ ఆయుధంగా పెట్టుకొంది. [illegible]

దానికి బ్రిటిష్ సామ్రాజ్య వాదులే కారణం.

ఈజిప్టు రాయబారాల వైఫల్యం

ఈజిప్టులో ఆంగ్లో - ఈజిప్షియన్ ఒడంబడికపై రాయబారాలు విఫలమయ్యాయి. ఈజిప్టునుండి త్వరగా తమ సేనలను తొలగించడం బ్రిటన్‌కు ఇష్టంలేదు. సూయెజ్‌ను ఈజిప్టుతో కలుప నిరాకరించింది. బ్రిటన్ చేసే యుద్ధాలలో తమకు తోడుగా ఈజిప్టు ఉండి పాల్గొనాలనికోరింది. అందుచే సంప్రదింపులు విఫలమయ్యాయి.

ఇరాక్‌లో బ్రిటన్ ఉచ్చు మరింతబిగింపబడుతోంది. ప్రజాతంత్రశక్తులపై నిర్బంధాలు మితిమీరుతున్నాయి. ఇరాన్‌లో ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని వెనకి ఎనానికి కార్మికోద్యమాన్ని అణచడానికి ఇరాను సేనలు వంపబడ్డాయి. ఇరాన్ సరిహద్దులలో సైనిక సన్నాహాలు జరుగుతున్నాయి ఇరాన్‌లోని ప్రజాశత్రువులైన జమీందార్లను తిరుగుబాటుకు బ్రిటన్ ప్రోత్సహిస్తోంది.

పాలస్తీనాను అరబ్బు - యూదు రాష్ట్రాలుగా విభజించి, తమక్రింద కొంత ప్రదేశాన్ని పెట్టుకొని అరబ్బుప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలను ఎదుర్కొవడానికి, సోవియటుపై దెబ్బతీయడానికి సైనిక కేంద్రంగాపాలస్తీనాను [illegible]

పోలెండుపై బెదిరింపు

అజోర్స్ దీవి కావాలట

బ్రిటన్ ధోరణి

అమెరికా బలప్రదర్శనం

భద్రతా సంఘానికి యుగోస్లావియా ఫిర్యాదు

దుష్ప్రచారం

[illegible]

(మిగతా 15 వ పేజీలో)

శాంతిసమావేశంలో

సామ్రాజ్యవాదకుట్రలు: సోవియటుప్రతిఘటన

ఇంతవరకు శాంతి సమావేశంలో లెక్కించతగ్గ విషయం, వోటింగు పద్ధతిపై రూల్సు కమిటీలో జరిగిన సిద్ధాంతయుద్ధం, సామ్రాజ్యవాద దేశాలు శాంతి సమావేశాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవా లనుకొంటున్నాయో, సోవియటు ఆ కుతంత్రాల నెలా ఎదుర్కొంటుందో ఈ సమస్యపై జరిగిన చర్చల్లో వెల్లడయింది.

ఈ సందర్భంలో ఒక విషయాన్ని గమనించాలి. ఈ సమావేశం ఇటలీ, హంగరీ, బల్గేరియా, రుమేనియా, ఫిన్లండు దేశాలతో శాంతి ఒడంబడికలను నిర్ణయించడానికే జరుగుతూంది. కాబట్టి ఆ దేశాలతో దగ్గర సంబంధాలున్న మిత్రరాజ్య మేదైనా రూల్సు కమిటీకి అధ్యక్షత వహించడం సహజం. ఆ దృష్టితో రూల్సుకమిటీ ప్రథమ సమావేశంలో మాలటావ్ యుగోస్లేవియా ప్రతినిధిని అధ్యక్షునిగా సూచించాడు. కాని సభలు బేసబలులతో బ్రిటన్,అమెరికా ప్రతినిధులకు విమిత్తంలేదు. తమ కీలుబొమ్మ నెవరినయినా అధ్యక్షపీఠం ఎక్కించడమే వారికి కావలసింది. పై అయిదు దేశాలకూ కొన్ని [illegible]

సమావేశంలో ఏలాంటి తీర్మానాలు జరిగినే జరగవని తోస్యంచెప్పాడు. అయితేంట మూడువంతులు (11-8) మెజారిటీసూత్రాన్ని అమలు జరపాలనీ సూచించాడు.

ఈ సూచనను గ్రీసు, హాలెండు ప్రతినిధులు గట్టిగా బలపరిచారు. ప్రజాతంత్ర సూత్రాలపట్ల గ్రీసు ప్రభుత్వాని కెంతఅభిమానమో నేటిగ్రీసు అంతరంగిక పరిస్థితులే చాటుతున్నాయి.

యిక పోలెండు ప్రభుత్వానికి చిన్న దేశాలపట్లగల అభిమాన, ఇండొనేసియా చరిత్ర వేనోళ్ళ చాటుతూంది. ప్రజాకంటకమయిన యిలాంటి రాజ్యం ఆస్ట్రేలియా సూచనను బలపరిచారంటే, దాని నిజతత్వాన్ని వేరే వివరించనక్కర లేదు.

ఈ సూచనను మాలొటావ్ తూర్పారబట్టాడు. "మూడింట రెండువంతులు (14-7) సూత్రంవుంటే, అసలు ఏలాంటి తీర్మానాలు జరుగవని ఇవాట్ చెప్పాడంటే అందులో లోగుట్టు ఏదో వుందన్నమాట," అని అన్నాడు. మూడింట రెండువంతులు సూత్రం వున్నప్పటికీ శాన్‌ఫ్రాన్సిస్కో [illegible]

"ఇక వీరిలో వీరికున్న ఐక్యతవిషయం, సోవియటును వ్యతిరేకించడం వరకు ఆ ఐక్యత తమకు సంబంధించిన విషయాలు వచ్చేసరికి వీరి ఐక్యతయొక్క బండారం బయటపడుతుంది, చిన్న రాజ్యాలపట్ల వీరి నిజతత్వంకూడా అప్పుడు వెల్లడిఅవుతుంది.

శాంతిసమావేశంలో వోటింగు పద్ధతిపై తగాదా ఆరంభమయిన మొదటి రోజుల్లోనే, అక్కడి పరిస్థితుల నన్నిటినీ గమనించి ఈ పామ్మోర్ ముఖ్యంగా పలస దేశాలకు, ఒక హెచ్చరిక చేశాడు "

"చిన్నరాజ్యాల హక్కులంటూ డాక్టరు ఇవాట్ మొదలయినవారు చేస్తున్న గంభీరోపన్యాసాలనుచూచి పలసదేశ ప్రజలెవ్వరూ మోసగోకూడదు. ఈ ఉపన్యాసాలు చేస్తున్న వారెవరతో జాగ్రత్తగా గమనించాలి. ఆస్ట్రేలియా బ్రిటన్ అమెరికాలచేతిలో కీలుబొమ్మ. గ్రీసు ప్రతినిధి తనదేశంలో ప్రజలను నిర్బంధం చేస్తున్న ఫాసిస్టు ప్రభుత్వ ప్రధాని, హాలెండు, బెల్జియం ప్రభుత్వాలు, కోట్లకొలది పలస ప్రజల రక్తమాంసాలను పీల్చిపిప్పి చేస్తున్న సామ్రాజ్యవాద ప్రభుత్వాలు. చిన్న రాజ్యాల హక్కులరక్షణ అంటూ. అగ్రరాజ్యాలు నిర్ణయించిన మూడింట రెండు వంతుల మెజారిటీ వోటింగు పద్ధతిమీద దాడిచేస్తున్నది ఈ దేశాల ప్రతినిధులే. వీరి మాటల నెవరయినా నమ్మ వచ్చునా" అని పామ్మోర్ ఆగస్టు రెండవతేదీ 'ఫ్రీప్రెస్ జర్నల్' పత్రికలో హెచ్చరించాడు.

బ్రిటన్ అమెరికాల కుతంత్రం

వోటింగుతోచెలగాటం

హెచ్చరిక

స్టాలిన్ హెచ్చరిక

[illegible]

కామ్రేడ్ పిల్లలమర్రి ఖండన

(8 వ పేజీ తరువాయి)

పేదలైన కార్మికులను అణచి వెయ్యటానికి పూనుకున్న కాంగ్రెసు మంత్రివర్గం పై అరి ప్రజల్లో ఆశ్చర్యాన్ని అసహ్యాన్ని కలిగిస్తోంది.

★

పి. వెంకటేశ్వర్లు ఎమ్. ఎల్. ఏ. గారు పత్రికలకి ఈదిగువ ప్రకటనను పంపుతున్నారు.

"ఆగస్టు 22 వ తేదీన కార్పొరేషన్ పనివారి సమ్మెపై పోలీసుల దుర్వ్యవహారాన్ని, పోలీసు కమీషనరుయొక్క విపేదాజ్ఞనూ చర్చించేటందుకు అసెంబ్లీలో విరసన తీర్మానాన్ని ప్రతిపాదించాను. కాని, అది త్రోసివేయబడింది. నిన్నటి ఘటనలు అటువంటి చర్చ ఎంత అవసరమో నిరూపించాయి.

పోలీసులు ఎంత రెచ్చగొట్టినా కార్మికులు బహుశాంతంగా సానుభూతి సమ్మె సాగించారు. నిన్న నాలుగు ప్రదేశాలలో పోలీసులు లాఠీలనుపయోగించారు. విక్టోరియా స్టూడెంటు హాస్టలులో [illegible]

"సామ్రాజ్యవాద ప్రభుత్వపు నిర్బంధాలు [illegible]


వెంకట్రామన్ ప్రకటన

[illegible]

తాత్కాలిక ప్రభుత్వ విషకన్యకై పెనగులాట - సోదర ప్రజలమధ్య రక్తపాతానికి బాట....



కాంగ్రెసుమంత్రులు ఈ ప్రజాందోళనను లెక్క జేయరా?



గుంటూరు కార్మికనాయకులైన కల్లయ్య ప్రభృతులను విడుదల చేయాలని. తప్పుల సుబ్బారావును శిక్షించాలని కోరుతూ ఈ నెల 15 వ తేదీన గుంటూరులో 2 వేల మందితో జరిగిన ఊరేగింపు.

Edited, Printed & Published by Katragadda Rajagopalarao at the Prajasakti Press, Moghalarajapuram, Bezwada.
Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE